



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



## రూ.34వేల కోట్ల పెట్టుబడులు..



# 35వేల ఉద్యోగాలు

- ఏపీ కేబినెట్ చారిత్రక నిర్ణయాలు
- పెట్టుబడులతో ప్రగతి పథంలో ఏపీ
- కేబినెట్‌లో 80కి పైగా అంశాలకు గ్రీన్ సిగ్నల్
- పరిశ్రమలు, ఐటీ, పర్యాటకం, డేటా సెంటర్లకు విస్తృత ఆమోదం
- రాయల్ ఎన్‌ఫీల్డ్ నుంచి రక్షణ పరిశ్రమ దాకా.. వైవిధ్యభరిత పెట్టుబడులకు స్వాగతం
- ప్రభుత్వరంగ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 60నుంచి 62కి పెంపు
- అమరావతి, విశాఖలను ప్రపంచస్థాయి డేటా సెంటర్ హబ్‌లుగా తీర్చిదిద్దే లక్ష్యం
- సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులకు భూకేటాయింపు.. పర్యావరణ లక్ష్యాలకు పెద్దపీట

2



### ఏపీ ఉద్యోగులకు
## డబుల్ ధమాకా

పదవీ విరమణ వయసు 60 నుంచి 62కు..

- వివరాలు 3 లో..

## గేట్లు సిద్ధం.. తుంగ'భద్రం'

- 25న కొత్తగేట్లు ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు
- 2024లో వచ్చిన వరద ప్రవాహానికి కొట్టుకుపోయిన 19వ గేటు
- నిపుణుల కమిటీ సూచనతో 6 నెలల్లో రూ.51 కోట్లతో 33 కొత్తగేట్ల అమరిక

- వివరాలు 4 లో..



### ప్రకృతి వ్యవసాయంతో
## పశుగ్రాస భద్రత

- పచ్చిమేత కొరత నివారణకు చర్యలు
- వర్షాభావాన్ని అధిగమించేందుకు పశు సంవర్ధక శాఖ ప్రత్యేక ప్రణాళిక
- కరపత్రాలను విడుదల చేసిన మంత్రి అచ్చెన్నాయుడు

6

### రాయలసీమలో
## 'పసిడి' పంట



- స్వర్ణగిరిగా... ఇక జొన్నగిరి
- జియో మైసూర్, డెక్కన్ గోల్డ్.. రూ.405 కోట్ల పెట్టుబడి
- దశల వారీగా పెరగనున్న బంగారం వెలికితీత
- ఉత్పత్తి విలువలో రాష్ట్ర ఖజానాకు 4 శాతం రాయల్టీ
- గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టు ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు
- విస్తరణలో భాగంగా రెండో యూనిట్‌కూ శంకుస్థాపన

3

### కిరాణాషాపు నుంచి డేటా సెంటర్ వరకు
## సింగిల్ పోర్టల్ ద్వారా అనుమతులు

- ఇకపై ప్రతినెలా ప్రధాన ప్రాజెక్టుల భూమిపూజ, ప్రారంభోత్సవాలు ఉండాలి
- 20లక్షల ఉద్యోగాల కల్పనపై లోకేష్ నేతృత్వంలో మంత్రుల బృందం సమావేశం

4



## టూరిస్ట్ బస్సులకు పన్ను తగ్గింపు

- రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్ణయం
- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చొరవ ఫలితం.. టూరిస్ట్ బస్సులకు భారీ ఊరట
- సీఎం చంద్రబాబుకి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి మండిపల్లి

5



## కాపు ద్రోహి జగన్మోహన్ రెడ్డి

- ఏపీ చరిత్రలో కాపు రిజర్వేషన్ల ఘనత ఇద్దరు సీఎంలదే..
- ఒకరు దామోదరం సంజీవయ్య, మరొకరు చంద్రబాబు
- కాపు నేతలను రాజ్యసభకు పంపిన చరిత్ర టీడీపీది
- టీటీడీ ఛైర్మన్లగానూ కాపు పెద్దలను నియమించింది టీడీపీనే
- పులివెందుల ఫ్యాక్షన్ సంస్కృతి రాష్ట్రవ్యాప్తం చేయడమే జగన్ ధ్యేయం
- మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజం



8

## బీసీల విద్యకు 'కూటమి' దన్ను

- కొత్తగా 10 బీసీ గురుకులాల ఏర్పాటు
- ఒక్కో గురుకులంలో 37 పోస్టుల భర్తీకి నిర్ణయం
- ఇటీవలే 6 ఎంజేపీలు.. కళాశాలలుగా అప్ గ్రేడ్
- బడి బయట బీసీ బిడ్డలు ఉండకూడదనేదే సీఎం చంద్రబాబు లక్ష్యం
- నూతన గురుకులాల ఏర్పాటుపై మంత్రి సవిత హర్షం
- బీసీ విద్యకు ప్రాధాన్యమిస్తున్నందుకు సీఎం చంద్రబాబుకు మంత్రి ధన్యవాదాలు



7

చైతన్యరథం

# రూ.34వేల కోట్ల పెట్టుబడులు..

# 35వేల ఉద్యోగాలు

- ఏపీ కేబినెట్ చారిత్రక నిర్ణయాలు
- పెట్టుబడులతో ప్రగతి పథంలో ఏపీ
- కేబినెట్‌లో 80కి పైగా అంశాలకు గ్రీన్ సిగ్నల్
- పరిశ్రమలు, ఐటీ, పర్యాటకం, డేటా సెంటర్లకు విస్తృత ఆమోదం
- రాయల్ ఎన్‌ఫీల్డ్ నుంచి రక్షణ పరిశ్రమ దాకా.. వైవిధ్యభరిత పెట్టుబడులకు స్వాగతం
- ప్రభుత్వరంగ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 60 నుంచి 62కి పెంపు
- అమరావతి, విశాఖలను ప్రపంచస్థాయి డేటా సెంటర్ హబ్‌లుగా తీర్చిదిద్దే లక్ష్యం
- సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులకు భూకేటాయింపు.. పర్యావరణ లక్ష్యాలకు పెద్దపీట






అమరావతి: ఏపీ మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన భేటీలో 80కి పైగా అజెండా అంశాలకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వివిధ ప్రాంతాల్లో పెట్టుబడుల స్థాపనకు పెద్దపీట వేస్తూ మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. పరిశ్రమలు, ఐటీ, పర్యాటకం, రాజధాని అభివృద్ధి, డేటా సెంటర్లు, పునరుత్పాదక ఇంధన రంగానికి సంబంధించిన ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. పెట్టుబడుల ప్రోత్సాహక మండలిలో తీసుకున్న దాదాపు రూ.34వేల కోట్ల పెట్టుబడుల స్థాపన ద్వారా 35వేల ఉద్యోగాల కల్పన సంబంధించిన నిర్ణయాలకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఉండవల్లిలో రూ.426కోట్లతో మౌలిక సదుపాయాల కల్పన, ఏపీ జ్యుడిషియల్ అకాడమీ నిర్మాణానికి రూ.139కోట్ల వ్యయంతో పనులు చేపట్టడం తదితర నిర్ణయాలకు క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. అమరావతిలో ఫైవ్ స్టార్ హోటళ్లు, కన్వెన్షన్ సెంటర్లకు ప్రోత్సాహకాలు ఇచ్చే ప్రతిపాదనలకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విశాఖ, తిరుపతి, కర్నూలు, అన్నవరం ప్రాంతాల్లోనూ పర్యాటక ప్రాజెక్టులకు క్యాబినెట్ అంగీకారం తెలిపింది. ప్రభుత్వ రంగ సంస్థలు, కార్పొరేషన్లు, సొసైటీల ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 నుంచి 62 సంవత్సరాలకు పెంచుతూ తీసుకున్న నిర్ణయానికి మంత్రివర్గం అంగీకారం తెలిపింది. అనంతపురం, కడప జిల్లాల్లో సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులకు భూముల కేటాయింపులు,బయోగ్యాస్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రోత్సాహకాలు ఇచ్చే ప్రతిపాదనలకు క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. అమరావతి ల్యాండ్ పూలింగ్ స్కీమ్ మొదటి,రెండో దశ కోసం సీఆర్‌డీఏ డిప్యూటీ కలెక్టర్లు, తహసీల్దార్లకు సంబంధించి 95 తాత్కాలిక పోస్టుల మంజూరుకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన 1388వ (51వ) క్యాబినెట్ సమావేశంలో పలు అంశాలపై తీసుకున్న నిర్ణయాలను రాష్ట్ర సచివాలయం నాల్గవ భవనం ప్రచార విభాగంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వివరించారు.రాష్ట్ర భవిష్యత్ ఆర్థికాభివృద్ధి, యువతకు భారీస్థాయిలో ఉపాధి అవకాశాల కల్పన, ప్రపంచ స్థాయి పెట్టుబడుల ఆకర్షణ, పర్యావరణ పరిరక్షణ అనే ప్రధాన లక్ష్యాలను దృష్టిలో పెట్టుకుని జరిగిన క్యాబినెట్ సమావేశంలో ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుందని వివరించారు. "రాష్ట్రంలో పారిశ్రామికీకరణ, డిజిటల్ మౌలిక సదుపాయాల విస్తరణ, డేటా సెంటర్ల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, యువతకు భారీ ఉపాధి అవకాశాల కల్పన అనే లక్ష్యాలతో ప్రభుత్వం సమగ్ర కార్యాచరణను అమలు చేస్తోంది. పెట్టుబడులు -పరిశ్రమలు -ఉపాధి -సుస్థిర అభివృద్ధి అనే అంశాలలో ఏపీని దేశంలో అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్య"మని వివరించారు.

## యువతకు భారీస్థాయిలో ఉపాధి

"రాష్ట్రంలోని లక్షలాది యువతకు నాణ్యమైన ఉద్యోగాలు, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. పరిశ్రమల స్థాపన ద్వారా ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగుతాయి. కేవలం పెట్టుబడులను ఆహ్వానించడం మాత్రమే కాకుండా, స్థానిక యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పించి వారిని ఉద్యోగాలకు సిద్ధం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దానికి అనుగుణంగానే క్యాబినెట్ వివిధ అంశాలపై నిర్ణయాలు తీసుకుంది" అని పేర్కొన్నారు.

## ఇండస్ట్రియల్ క్లస్టర్ల అభివృద్ధి

"ప్రపంచస్థాయి తయారీ కేంద్రంగా ఏపీని తీర్చిదిద్దేందుకు క్లస్టర్ ఆధారిత పారిశ్రామిక విధానాన్ని ప్రభుత్వం అమలుచేయనుంది. ఆటోమొబైల్ పరిశ్రమలు, బ్యాటరీ తయారీ యూనిట్లు, టాయ్స్ తయారీ పరిశ్రమలు, ఎలక్ట్రానిక్స్ తయారీ కేంద్రాలు, అనుబంధ పరిశ్రమలు తదితరములు అన్నీ ఒకే ప్రాంతంలో ఏర్పాటు చేయడం ద్వారా పూర్తి పారిశ్రామిక ఎకోసిస్టమ్‌ను అభివృద్ధిచేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీంతో ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాలకు వెళ్లే పరిశ్రమలను రాష్ట్రంలోనే నిలబెట్టడంతోపాటు కొత్త పెట్టుబడులను ఆకర్షించే అవకాశం ఉంటుం"దని మంత్రి కొలుసు వివరించారు.

## సహజ వనరులను సద్వినియోగం

రాష్ట్రానికి ఉన్న సహజ వనరులు, భౌగోళిక అనుకూలత, పోర్టులు, రహదారి అనుసంధానంవంటి వాటిని ఉపయోగించుకుని పారిశ్రామిక అభివృద్ధిని వేగవంతం చేయాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. అదేవిధంగా చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు కూడా సమానప్రాధాన్యం ఇస్తూ ప్రాంతీయ అభివృద్ధికి ప్రోత్సాహం అందించనుందని వివరించారు.

## డేటా సెంటర్ల స్థాపనకు ప్రాధాన్యం

రాష్ట్రంలో ప్రపంచస్థాయి డేటా సెంటర్లను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక విధానాన్ని అమలు చేస్తోంది. ఇప్పటికే కొన్ని సంస్థలు కార్యకలాపాలు ప్రారంభించాయి. మరికొన్ని సంస్థలు నిర్మాణ పనులను పూర్తి చేసి త్వరలో కార్యకలాపాలు ప్రారంభించనున్నాయి. మరికొన్ని కంపెనీలు భూముల కేటాయింపు, అనుమతుల దశలో ఉన్నాయి. ఈ డేటా సెంటర్ల ద్వారా వేలాది ప్రత్యక్ష ఉద్యోగాలు, లక్షలాది పరోక్ష ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని పేర్కొన్నారు. ప్రస్తుతం తెలంగాణ, కర్ణాటక, తమిళనాడువంటి రాష్ట్రాలు డేటా సెంటర్ల పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయి. అదే తరహాలో ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యంగా అమరావతి, విశాఖపట్నం నగరాలను ప్రపంచస్థాయి డేటా సెంటర్ హబ్‌లుగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు.

## స్టార్టప్‌లు -యువ పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం

ప్రతి యువకుడు ఉద్యోగం కోరేవాడిగా కాకుండా ఉద్యోగాలు కల్పించే ఎంటర్‌ప్రెన్యూర్‌గా ఎదగాలని ముఖ్యమంత్రి ఆకాంక్షిస్తున్నారు. ఇందుకు స్టార్టప్ ఎకోసిస్టమ్ బలోపేతం, నైపుణ్యాభివృద్ధి, ఆవిష్కరణలకు ప్రోత్సాహం, పెట్టుబడుల సులభతరం, పరిశ్రమలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనవంటి చర్యలను ప్రభుత్వం వేగవంతం చేస్తోందని మంత్రి కొలుసు వివరించారు.

## పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యం

డేటా సెంటర్ల ఏర్పాటుతో కాలుష్యం పెరుగుతుందనే అనుమానాలు ఏమాత్రం వద్దు. డేటా సెంటర్లలో ప్రధానంగా కంప్యూటింగ్ పరికరాలే ఉంటాయి. ప్రమాదకర రసాయనాల వినియోగం ఉండదు. పరిశ్రమల తరహా కాలుష్యం ఉత్పత్తి కాదు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఎన్విరాన్‌మెంట్ నిబంధనలు అమలు చేస్తారు. అవసరమైన అన్ని పర్యావరణ అనుమతులు పొందిన తర్వాతే ప్రాజెక్టులకు అనుమతులు ఇస్తారన్నారు.

## కూలింగ్ వ్యవస్థలపై స్పష్టత

డేటా సెంటర్లలో ఉపయోగించే కూలింగ్ వ్యవస్థలపై కూడా ఎటువంటి అనుమానాలు వద్దు. ఆధునిక, శక్తి పొదుపు కూలింగ్ టెక్నాలజీలను ఉపయోగిస్తారు. నీటి వినియోగాన్ని తగ్గించే విధానాలను అమలు చేస్తారు. ఎటువంటి రసాయన కాలుష్యం ఏర్పడకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటారు. వ్యర్థ జలాల నిర్వహణకు ప్రత్యేక వ్యవస్థలు ఏర్పాటు చేస్తారన్నారు.

## నేడు జరిగిన కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలు...

ఎస్‌ఐపీబీ సిఫార్సుల మేరకు రూ.2,250 కోట్ల పెట్టుబడి, 530మందికి ఉపాధి కల్పించే లక్ష్యంతో నియోడైమియం-ఐరన్-బోరాన్ అయస్కాంతాల తయారీ సంస్థ 'మెసర్స్ ప్రొటెరియల్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్'కు, రూ.1,250 కోట్ల పెట్టుబడితో 400 మందికి ఉపాధి కల్పించే లక్ష్యంతో అధిక సామర్థ్యంగల అరుదైన ఎర్త్ పర్మనెంట్ అయస్కాంతాల స్వదేశీ ఉత్పత్తి కేంద్రాన్ని స్థాపించనున్న 'నాన్ మాగ్నెటెక్' సంస్థకు ప్రత్యేక రాయితీలు మంజూరు చేయడంతో పాటు, రెండు కంపెనీలకు కంఫర్ట్ లెటర్స్ జారీ చేసే ప్రతిపాదనకు కేబినెట్ ఓకే చెప్పింది. అలాగే, ప్రకాశం జిల్లాలో రూ.1,230.2 కోట్ల భారీ పెట్టుబడితో, 155 మందికి ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు కల్పించేలా 'ఏపీ జేఎస్‌డబ్ల్యూ స్టీల్ ప్రైవేట్ లిమిటెడ్' ప్రతిపాదించిన స్టీల్ బెనిఫిసియేషన్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రత్యేక రాయితీలను మంజూరు చేయడానికి మంత్రి మండలి ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో అర్హత కలిగిన పారిశ్రామిక ప్రాజెక్టులను ప్రోత్సహించేందుకు 'వయోనా ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్', 'బెర్జర్ పెయింట్స్ ఇండియా లిమిటెడ్', 'డివైజ్ ఫార్మా టెక్ ప్రైవేట్ లిమిటెడ్', 'ప్రసాద్ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్' మరియు 'మెసర్స్ రెనాటస్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్' సంస్థలకు "ఎర్లీ బర్డ్ ఇన్సెంటివ్స్ స్కీమ్" కింద రాయితీలు పొడిగించే ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. తిరుపతి జిల్లా నాయుడుపేటలో 'మెసర్స్ ప్రీమియర్ ఎనర్జీస్ లిమిటెడ్' తన ప్లాంట్‌ను 5 గిగావాట్స్ నుండి 10 గిగావాట్స్‌కి విస్తరించి, రూ.5,947.20 కోట్ల సవరించిన పెట్టుబడితో 1,040 మందికి ఉపాధి కల్పించే ఇన్గోట్ మరియు సిలికాన్ వేఫర్ మాడ్యూల్ తయారీ ప్రాజెక్టుకు, అలాగే అదే ప్రాంతంలో రూ.4,200.07 కోట్ల పెట్టుబడి, 2,000 మంది ఉపాధి లక్ష్యంతో 8 గిగావాట్స్ సోలార్ పీవీ టాప్‌కాన్ సెల్ తయారీ కేంద్రాన్ని స్థాపించే ప్రాజెక్టుకు సవరించిన ప్రత్యేక రాయితీలను మంజూరు చేయడానికి మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

తిరుపతి జిల్లా నాయుడుపేటలో కార్మికులు మరియు సిబ్బంది కోసం అందుబాటు ధరలో అద్దె గృహాల ప్రాజెక్టును స్థాపించాలన్న 'మెసర్స్ ప్రీమియర్ ఎనర్జీస్ గ్లోబల్ ఎన్విరాన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్' ప్రతిపాదనకు ఆమోదం తెలపడమైనది. సదరు ప్రాజెక్టుకు సంబంధించి అప్రోచ్ రోడ్డు, విద్యుత్ సరఫరా మరియు భూసేకరణ వ్యయాల కొరకు ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ బడ్జెట్ నుండి రూ.1.95 కోట్ల ఆర్థిక సహాయాన్ని అందించడానికి మంత్రి మండలి ఆమోదం తెలిపింది. మెసర్స్ వోల్టుసన్ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్' సంస్థకు గతంలో ఆమోదించిన ధరకే అదనంగా ఆనుకుని ఉన్న 4.82ఎకరాల భూమిని కేటాయించే ప్రతిపాదనకు ఆమోదం తెలపడమైనది. సంస్థ యొక్క సవరించిన స్థిర మూలధన పెట్టుబడి రూ.1,280 కోట్లకు పెరగడం మరియు ప్రాజెక్ట్ అమలు గడువును కుదించిన నేపథ్యంలో, దానికి అనుగుణంగా రాయితీలను సర్దుబాటు చేయడానికి మంత్రి మండలి ఆమోదం తెలిపింది. తిరుపతి జిల్లాలో రూ. 2,508 కోట్ల పెట్టుబడి మరియు 3,000 మందికి ఉపాధి కల్పించే లక్ష్యంతో గ్రీన్‌ఫీల్డ్ మోటార్ సైకిల్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్న 'మెసర్స్ రాయల్ ఎన్‌ఫీల్డ్' (ఐషర్ మోటార్స్ లిమిటెడ్) సంస్థకు ప్రత్యేక రాయితీలు మంజూరు చేస్తూ గతంలో జారీ చేసిన జీవోకు అవసరమైన సవరణలు చేయడానికి మంత్రి మండలి ఆమోదం తెలిపింది. కర్నూలు జిల్లా ఓర్వకల్లు పారిశ్రామిక ప్రాంతంలో 'మెసర్స్ జీరో 21 రెన్యూవబుల్ ఎనర్జీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్' సంస్థకు ఎలక్ట్రిక్ 3-వీలర్ల (ఆటోలు) మరియు రెట్రో ఫిట్‌మెంట్ కిట్ల తయారీ కేంద్రం స్థాపనకు అక్కడ సాధారణ రాయితీ కేటాయింపుల తరహాలోనే ఎకరాకు రూ.30 లక్షల చొప్పున 48.14 ఎకరాల భూమి కేటాయించడానికి మంత్రిమండలి ఆమోదించింది. ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా దత్తలూరులో క్షిపణులు, లోయిటరింగ్ మ్యూనిషన్ ఉత్పత్తి కేంద్రం కోసం'మెసర్స్ అనంత్ టెక్నాలజీస్'కు 300 ఎకరాలు, అనంతపురం జిల్లా తిమ్మసముద్రం ఐపీలో సాలిడ్ ప్రొపెలెంట్ ప్రాసెసింగ్ ఫెసిలిటీ కోసం 'మెసర్స్ స్పేస్‌ఫీల్డ్స్'కు 120.76 ఎకరాలు, కృష్ణా జిల్లా జగ్గయ్యపేట మండలం జయంతిపురంలో రక్షణ పేలుడు పదార్థాల తయారీ కేంద్రం కోసం 'మెసర్స్ ఐకామ్ టెలి లిమిటెడ్'కు 300 ఎకరాల భూమి కేటాయింపునకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలోనే సరికొత్త సాంకేతిక ఆవిష్కరణల కేంద్రంగా మార్చేందుకు పైన 11 ప్రముఖ సంస్థల ఐటీ మరియు ఎలక్ట్రానిక్స్ ప్రాజెక్టుల స్థాపనను వేగవంతం చేసే సమగ్ర ప్రతిపాదనలకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

# రాయలసీమలో 'పసిడి' పంట

- స్వర్ణగిరిగా... ఇక జొన్నగిరి
- జియో మైసూర్, డెక్కన్ గోల్డ్.. రూ.405 కోట్ల పెట్టుబడి
- దశల వారీగా పెరగనున్న బంగారం వెలికితీత
- ఉత్పత్తి విలువలో రాష్ట్ర ఖజానాకు 4 శాతం రాయల్టీ
- గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టు ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు
- విస్తరణలో భాగంగా రెండో యూనిట్‌కూ శంకుస్థాపన



అమరావతి (చైతన్య రథం): బంగారు నిక్షేపాల గని అంటే కర్నాటక రాష్ట్రంలోని కేజీఎఫ్ గుర్తొచ్చేది. కానీ ఇప్పుడు ఆ స్థానంలో జొన్నగిరి పేరు మార్మోగనుంది. కరవు కేకలు వినిపించిన ఒకప్పటి కర్నూలు జిల్లా ఇక బంగారం ఉత్పత్తికి ప్రధాన వేదికగా నుంది.దేశంలోనే ప్రయివేట్ రంగంలో అతిపెద్ద గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టు కర్నూలుజిల్లా జొన్నగిరి లో ఏర్పాటైంది.జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్‌కు ప్రభుత్వం 1,500 ఎకరాల భూమిని కేటాయించింది. ప్రస్తుతం మొదటి దశలో 600ఎకరాల్లో తవ్వ కాలు జరగనున్నాయి. దీనికి తగినట్టుగా ప్రాసె సింగ్ ప్లాంట్లు ఏర్పాటయ్యాయి. రెండో దశలో మిగిలిన ప్రాంతంలోనూ ప్లాంట్ విస్తరించను న్నారు. ప్రస్తుతం ఏర్పాటైన ప్లాంట్ ద్వారా తొలి ఏడాదికి 400కిలోల పసిడిని ఉత్పత్తి చేయను న్నారు. వచ్చే ఏడాదినుంచి 900కిలోల బంగా రం ఉత్పత్తి చేస్తారు. ఈ రకంగా ఏ ఏడాదికి ఆ ఏడాది ఉత్పత్తి పెరుగుతూ...ఏడాదికి 2 టన్నుల వరకూ బంగారం ఉత్పత్తి చేయనున్నారు. ఈ మేరకు ప్లాంట్ సామర్థ్యాన్ని ప్రాసెసింగ్ కెపాసిటీ ని విస్తరించనున్నారు. ఈ ప్లాంట్ ద్వారా 700 మందికి ఉపాధి లభిస్తుంది. ఇక ఉత్పత్తి చేసిన బంగారం ధరలో 4శాతం రాష్ట్రానికి రాయల్టీగా వస్తుంది. మొదట తీసే 400కేజీలకు రూ.57 కోట్లు, 900కేజీలకు రూ.144కోట్ల వరకూ రాయల్టీ రూపంలో ప్రభుత్వానికి ఆదాయం రానుంది.

### ప్రారంభోత్సవం... శంకుస్థాపన

కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జొన్నగిరి లో సీఎం చంద్రబాబు నాయుడు బుధవారం గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టును ప్రారంభించనున్నారు. అనంతరం ప్లాంట్ విస్తరణలో భాగంగా రెండో యూనిట్‌కూ శంకుస్థాపన చేయనున్నారు.జియో మైసూర్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, డెక్కన్ గోల్డ్ మైన్స్ లిమిటెడ్ సంస్థలు రూ.405 కోట్ల పెట్టుబడితో బంగారు నిక్షేపాలు వెలికితీసే కర్మాగారాన్ని నెలకొల్పాయి. ఇందుకు అవసర మైన నీటి కోసం హంద్రీనీవా సుజల స్రవంతి ద్వారా 18కి.మీ. పైపులైన్‌తో 0.021 టీఎంసీని వినియోగించనున్నారు. ఈ మేరకు బుధవారం సీఎం చంద్రబాబు చేతుల మీదుగా బంగారం ఉత్పత్తి పనులు ప్రారంభంకానున్నా యి. దీనికి సంబంధించి ఇప్పటికే గనిలో ట్రయల్ రన్స్ కూడా పూర్తయ్యాయి.

### ముఖ్యమంత్రి పర్యటన వివరాలు

కర్నూలు జిల్లాలో బుధవారం సీఎం చంద్రబాబు పర్యటించనున్నారు. జొన్నగిరిలో బంగారం శుద్ధి కర్మాగారం ప్రారంభోత్సవం సహా వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. పర్య టన నిమిత్తం సీఎం చంద్రబాబు అమరావతి నుంచి ఉదయం 10 గంటలకు బయలుదేరి 11.30 గంటలకు జొన్నగిరి చేరుకుంటారు. 11.45 గంటలకు ప్లాంట్ మొదటి యూనిట్‌ను ప్రారంభించి...అనంతరం జీఈఓ మైసూర్ ప్లాంట్ రెండో యూనిట్‌కు శంకుస్థాపన చేయ నున్నారు. ఆతర్వాత మధ్యాహ్నం 12.20 గంట లకు జొన్నగిరిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొంటారు. 3 గంటలకు పత్తికొండ నియోజకవర్గ టీడీపీ నేతలు, కార్యకర్తలతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమవుతారు.

# ఏపీ ఉద్యోగులకు డబుల్ ధమాకా

***పదవీ విరమణ వయసు 60నుంచి 62కు..***
***సీపీఎస్ అసోసియేషన్ హర్షం***
***సీఎం చంద్రబాబుకు ఉద్యోగ సంఘాల ధన్యవాదాలు***

అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్‌లో 30 వేల మంది ప్రభుత్వోద్యోగులకు రాష్ట్ర కేబినెట్ శుభవార్త చెప్పింది. మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రభుత్వరంగ సంస్థల్లో పనిచేసే ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంచుతూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వరంగ సంస్థలు, గురుకుల విద్యాసంస్థలు, సొసైటీ ఉద్యోగుల పదవీ విరమణ వయసును 60 నుంచి 62 ఏళ్ల పెంపునకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అలాగే, మెమో–57 ప్రకారం 2004 సంవత్సరానికి ముందు నోటిఫికేషన్ ద్వారా నియమితులైన సుమారు 11 వేలమంది ఉద్యోగులకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ నుంచి పాత పెన్షన్ విధానం అమలు చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యకు ప్రభుత్వం పరిష్కారం చూపడంతో ఉద్యోగుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

### సీపీఎస్ అసోసియేషన్ హర్షం

రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఏపీ సచివాలయ సీపీఎస్ అసోసియేషన్ స్వాగతించింది. ఓఎం నెం.57 అమలుపై సీపీఎస్ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది. కేబినెట్ నిర్ణయంతో రాష్ట్రంలోని 11 వేలమంది సీపీఎస్ ఉద్యోగులకు లబ్ధి చేకూరనుంది. వెటరన్, ఫ్యామిలీ సీపీఎస్ కంట్రిబ్యూషన్‌పై స్పష్టతనిచ్చిన సర్కార్.. 2017నుంచి పెండింగ్‌లో ఉన్న సమస్యకు పరిష్కారం చూపించింది. ఉద్యోగుల గ్రాట్యుటీ మేరకు ఫ్యామిలీ పెన్షన్ మంజూరుకు నిర్ణయం తీసుకుంది. దీంతో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌కు సీపీఎస్ అసోసియేషన్ కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని సీపీఎస్ అసోసియేషన్ పేర్కొంది.

### ఉద్యోగుల కల నెరవేరింది: విద్యాసాగర్

ఏపీ కేబినెట్ సమావేశంలో ఉద్యోగులకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నారని ఏపీఎన్‌జీవో అధ్యక్షుడు విద్యాసాగర్ అన్నారు. సీపీఎస్ నుంచి ఓపీఎస్‌లోకి మెమో 57 ప్రకారం 11 వేలమంది ఉద్యోగులకు మేలు జరిగిందన్నారు. ప్రభుత్వరంగ ఉద్యోగుల పదవీ విరమణ వయసును 60 నుంచి 62కు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. కేబినెట్ నిర్ణయంతో ఈరోజు ఉద్యోగుల కల నెరవేరిందన్నారు. అందుకే సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్‌కు ఉద్యోగులు ధన్యవాదాలు తెలియజేస్తున్నారని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పీఆర్‌సీ అంశాన్ని సీఎం చంద్రబాబు పరిశీలించాలని విద్యాసాగర్ కోరారు.

### సీఎం చంద్రబాబుకు ఉద్యోగ సంఘాల ధన్యవాదాలు

కేబినెట్ సమావేశంలో ఉద్యోగులకు మేలు చేసేలా తీసుకున్న నిర్ణయాలపై ఉద్యోగ సంఘాలు నేతలు ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలు, సొసైటీల్లో ఉద్యోగ విరమణ వయస్సు 60 నుంచి 62కు పెంపు, 2004 సెప్టెంబర్ కు ముందు నోటిఫికేషన్లతో నియామకమైన ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. ఈ మేరకు వివిధ ఉద్యోగ సంఘాలకు చెందిన ప్రతినిధులు సీఎం చంద్రబాబును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేలా తీసుకున్న వివిధ నిర్ణయాలతో తాము ఊరట పొందుతున్నామని ఉద్యోగ సంఘ నేతలు సీఎంకు వివరించారు. సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న వివిధ సమస్యల పరిష్కారంతో ఉద్యోగులకు, ఉద్యోగుల కుటుంబాలకు ఎంతో లబ్ధి కలుగుతోందని వెల్లడించారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ఎప్పటికీ మరువలేమన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రజల కోసం ఉద్యోగులు పని చేయాలని సీఎం ఉద్యోగ సంఘాల నేతలకు సూచించారు. ఉద్యోగ సంఘాలన్నీ కలిసి కట్టుగా రాష్ట్రాభివృద్ధికి కృషి చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఏపీఎన్జీఓ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు విద్యాసాగర్, ప్రసాద్, ఏపీ సచివాలయ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రామకృష్ణ, నాపా ప్రసాద్ సహా సీపీఎస్, పీటీఎస్‌యూ ఉద్యోగుల అసోసియేషన్, గురుకుల, సొసైటీలు, డీఎస్సీ–2003 ఉపాధ్యాయుల సంఘానికి చెందిన నేతలు ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి ధన్యవాదాలు తెలియచేశారు.



# విశాఖ ఫార్మా సిటీ అగ్ని ప్రమాదం

**ఘటనపై సీఎం చంద్రబాబు విచారం**
**జిల్లా అధికారులతో మాట్లాడిన ముఖ్యమంత్రి**
**బాధితులను ఆదుకోవాలని ఆదేశాలు**



అమరావతి (చైతన్య రథం): అనకాపల్లి జిల్లా పరవాడలోని ఫార్మా సిటీలోని దక్షిణ్ ఎనర్జీలో జరిగిన అగ్ని ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. ఘటనలో ఇద్దరు కార్మికుల మృతిపై సీఎం సంతాపం తెలియచేశారు. జిల్లా అధికారులతో మాట్లాడి ప్రమాదం జరిగిన తీరుపై సీఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే ఫార్మా సిటీ అగ్నిమాపక కేంద్రం నుంచి రెండు, పరవాడ నుంచి మరొక అగ్ని మాపక శకటాలు చేరుకుని మంటలు అదుపులోకి తెచ్చారని అధికారులు సీఎంకు వివరించారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని సూచించారు.

### మంత్రి లోకేష్ విచారం

అనకాపల్లి జిల్లా పరవాడ ఫార్మాసిటీలో జరిగిన అగ్నిప్రమాదంలో ఇద్దరు కార్మికులు మృతిచెందడం పట్ల విద్య, ఐటీ మంత్రి లోకేష్ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకున్నామని అంటూ.. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నామన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని మంత్రి లోకేష్ భరోసానిచ్చారు.


## ఇచ్చిన హామీలు నెరవేర్చే దిశగా...
# ట్వీట్‌లో మంత్రి లోకేష్ స్పష్టీకరణ

అమరావతి (చైతన్య రథం): యువగళం పాదయాత్రలో ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా చూసి, ఆనాడు నేను ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఈమేరకు ఎక్స్ వేదికపై ట్వీట్ చేస్తూ.. "తమ కులవృత్తిని కొనసాగించేందుకు క్వారీలు కేటాయించాలని పాదయాత్ర సమయంలో వడ్డెర సోదరులు నన్ను కలిసి విన్నవించారు. ఆనాడు నేను ఇచ్చిన హామీ మేరకు క్వారీల్లో 33 శాతం వాటాను వడ్డెరలకు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం.126 జారీ చేసింది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా చంద్రబాబు నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది" అని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

# కుల రాజకీయాలను తిప్పికొట్టాలి

**మంత్రులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం**

అమరావతి (చైతన్య రథం): నేరగాళ్లను వెనకేసుకొస్తూ వైకాపా రాజకీయం చేస్తోందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. కులాల మధ్య చిచ్చుపెట్టే ఆ కుట్రలను దీటుగా తిప్పికొట్టాలని మంత్రులకు సూచించారు. క్యాబినెట్ భేటీ ముగిసిన అనంతరం తాజా పరిణామాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. కర్నూలులో జరిగిన ఘటనను సీఎం ప్రస్తావించారు. ఊరంతా బహిష్కరించిన వారిని వైకాపా వెనకేసుకొచ్చిందని గుర్తుచేశారు. డిప్యూటీ సీఎం పవనకల్యాణ్‌ను వివాదాల్లోకి లాగితే మంత్రులంతా



స్పందించాలని సీఎం సూచించారు. "మంత్రులు అన్ని శాఖలపైనా అవగాహన పెంచుకోవాలి. తన శాఖ పరిధి కాదని కూర్చోకుండా ప్రతి అంశంపై స్పందించాలి. డీఎస్సీ, వివిధ అంశాలపై వైకాపా చేసే దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి. జొన్నగిరి గ్రామాన్ని స్వర్ణ గ్రామంగా నామకరణం చేద్దాం. జులై 3న కడప స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన జరుగుతుంది" అని చంద్రబాబు అన్నారు. కృష్ణలంకకు చెందిన గాదె సాయికృష్ణ వ్యవహారంలో ప్రభుత్వ చిత్తశుద్ధిని అతడి కుటుంబసభ్యులు నమ్మారని మంత్రులన్నారు. ఈ అంశంలో వైకాపా రాజకీయాలు చేస్తోందని విమర్శించారు.

## కిరాణాషాపు నుంచి డేటా సెంటర్ వరకు

# సింగిల్ పోర్టల్ ద్వారా అనుమతులు

- ఇకపై ప్రతినెలా ప్రధాన ప్రాజెక్టుల భూమిపూజ, ప్రారంభోత్సవాలు ఉండాలి
- 20లక్షల ఉద్యోగాల కల్పనపై లోకేష్ నేతృత్వంలో మంత్రుల బృందం సమావేశం



అమరావతి (చైతన్య రథం): "రాష్ట్రంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం. కిరాణా కొట్టు నుంచి డేటా సెంటర్ వరకు సింగిల్ పోర్టల్ ద్వారా అనుమతులు మంజూరుచేసే విధానాన్ని రూపొందించాలి"అని రాష్ట్ర విద్య,ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ అధికారులకు ఆదేశించారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనకు మంత్రి లోకేష్ నేతృత్వంలో ఏర్పాటైన మంత్రుల బృందం సమావేశం ఉండవల్లి నివాసంలో నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, కందుల దుర్గేష్, టీజీ భరత్ (ఆన్‌లైన్ ద్వారా) హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకువచ్చిన 750 భారీ పరిశ్రమలు వివిధ దశల్లో ఉన్నాయి. ఇవి పూర్తిస్థాయిలో పట్టాలెక్కితే పెద్దఎత్తున రాష్ట్రంలోని యువతకు ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయి. సాధ్యమైనంత త్వరగా ఆయా పరిశ్రమలు గ్రౌండింగ్ అయ్యేలా పరిశ్రమల శాఖ, ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు అధికారులు ఎప్పటికప్పుడు ట్రాక్ చేస్తూ ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.పనులను వేగవంతంచేసి ప్రతి నెలా ప్రాజెక్టుల భూమిపూజ, ప్రారంభోత్సవాలు ఉండేలా అధికారులు చొరవచూపాలని కోరారు.

### పరిశ్రమల ఆకర్షణకు పెద్దఎత్తున రోడ్ షోలకు ప్రణాళికలు

నవంబర్‌లో నిర్వహించే పార్టనర్‌షిప్ సమ్మిట్ నాటికి సాధ్యమైనంత గరిష్టంగా పరిశ్రమలు గ్రౌండింగ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. గత సమ్మిట్‌కి మించి ఈసారి పెద్దసంఖ్యలో రాష్ట్రానికి పరిశ్రమలను ఆకర్షించేలా విదేశాలతోపాటు దేశవ్యాప్తంగా పెద్దఎత్తున రోడ్ షోల నిర్వహణకు ప్రణాళికలు రూపొందించాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. గత నెలరోజుల వ్యవధిలో 210 భారీ పరిశ్రమలు తర్వాత దశకు చేరుకున్నాయని అధికారులు చెప్పారు. ఐటీ అండ్ ఎలక్ట్రానిక్స్‌కు సంబంధించిన 26 ప్రాజెక్టుల పనులు చురుగ్గా కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రాజెక్టుల పురోగతికి సంబంధించి ప్రతి 15రోజులకోసారి కలెక్టర్లు, జిల్లా స్థాయి అధికారులతో రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు సమీక్షించాలని మంత్రి లోకేష్ కోరారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఆయా పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన పవర్, వాటర్, మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించాలని సూచించారు. రాష్ట్రంలో భారీగా విద్యుత్ డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో వివిధ స్టేజిల్లో ఉన్న రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భారీ పరిశ్రమలతో పాటు రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటవుతున్న ఎంఎస్ఎంఈలను కూడా ఆన్ బోర్డు చేయాలని అన్నారు. త్వరలో భోగాపురం ఎయిర్ పోర్టు అందుబాటులోకి రానున్న నేపథ్యంలో విశాఖపట్నంలో సాధ్యమైనంత ఎక్కువగా హోటల్ గదులు అందుబాటులోకి తెచ్చేలా చర్యలు చేపట్టాలని పర్యాటకశాఖ అధికారులకు సూచించారు.

### స్లరీ పైప్‌లైన్‌పై అధ్యయనం చేయండి

స్పీడ్, స్టెబిలిటీ, సర్వీస్ మన ప్రభుత్వ ప్రత్యేకతలు. సులభతరమైన సర్వీస్ డెలివరీ అందించాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. రాష్ట్రంలో గార్మెంట్ పరిశ్రమలను ఆకర్షించడానికి చేపట్టాల్సిన చర్యలు, అందించాల్సిన ప్రోత్సాహకాలపై సమావేశంలో చర్చించారు. ఎంప్లాయ్‌మెంట్ లింక్డ్ ఇన్సెంటివ్స్ అందించే అంశాన్ని పరిశీలించాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న టెక్స్‌టైల్ పరిశ్రమలు క్యాప్టివ్ పవర్ ఉత్పత్తి చేసుకునేందుకు ఏడాదిపాటు బ్యాంకింగ్ ఫెసిలిటీ ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తామన్నారు.

అనకాపల్లి -విశాఖ -విజయనగరం జిల్లాలు స్టీల్ హబ్‌గా ఆవిష్కృతమవుతున్న నేపథ్యంలో కొత్తగా రాష్ట్రానికి వచ్చేందుకు మరికొన్ని ఉక్కు పరిశ్రమలు ఆసక్తిచూపు తున్నాయి, ఇందులో ప్రధానమైన ముడిసరుకు సరఫరా కోసం స్లరీ పైప్ లైన్ కావాలని ఆయా సంస్థ లు కోరుతున్నాయి. దీనిపై అధికారులు అధ్యయనం చేయాల్సిందిగా మంత్రి లోకేష్ సూచించారు. సమావేశంలో రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు, పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్, ఐటీ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్, పంచాయితీరాజ్, రూరల్ డెవలప్‌మెంట్ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, టూరిజం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు సీఈవో షన్మోహన్, స్కిల్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ గణేష్ కుమార్, ఏపీఐఐసీ ఎండీ ఏఎస్ దినేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## "సర్" ప్రక్రియలో పాల్గొన్న మంత్రి లోకేష్



అమరావతి (చైతన్య రథం): కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఉండవల్లిలోని తమ నివాసానికి వచ్చిన బూత్ లెవల్ ఆఫీసర్ అడిగిన సమాచారం, డాక్యుమెంట్లను మంత్రి లోకేష్ సమర్పించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతిఒక్కరూ ఈ ప్రక్రియలో పాల్గొనాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సర్ ప్రక్రియలో పాల్గొనే ప్రజలు ఏదైనా డౌట్లు ఉంటే ఆయా వార్డుల్లో నియమితులైన బీఎల్‌ఓలను సంప్రదించాలని, ఇందుకోసం సహకరించేందుకు తెలుగుదేశం పార్టీ తరపున బూత్ లెవల్ ఏజంట్లు కూడా అందుబాటులో ఉంటారని చెప్పారు.



## గేట్లు సిద్ధం.. తుంగ'భద్రం'

### 25న కొత్తగేట్లు ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు

- 2024లో వచ్చిన వరద ప్రవాహానికి కొట్టుకుపోయిన 19వ గేటు
- నిపుణుల కమిటీ సూచనతో 6 నెలల్లో రూ.51 కోట్లతో 33 కొత్తగేట్ల అమరిక



అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్, కర్నాటక రాష్ట్రాలకు వరప్రదాయిని అయిన తుంగభద్ర ప్రాజెక్టు ఇప్పుడు కొత్తగేట్ల అమరికతో సరికొత్త రూపును సంతరించుకుంది. రూ.51 కోట్ల వ్యయంతో మొత్తం 33 గేట్ల ఏర్పాటు పనులు పూర్తికాగా, వీటిని ఈనెల 25న కర్నాటక ముఖ్యమంత్రి శివకుమార్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కేంద్రమంత్రి సీఆర్ పాటిల్‌తో కలిసి ఏపీ సీఎం చంద్రబాబు ప్రారంభించనున్నారు. 73 ఏళ్ల క్రితం నిర్మించిన తుంగభద్ర ప్రాజెక్టు రెండు రాష్ట్రాల్లో లక్షల ఎకరాల ఆయకట్టుకు జీవనాడిగా నిలుస్తోంది. అయితే 2024 ఆగస్టులో వచ్చిన వరద ప్రవాహానికి 19వ గేటు కొట్టుకుపోయింది. అప్పటికప్పుడు నీటి వృధాను అడ్డుకునేందుకు ఏపీ ప్రభుత్వ చొరవతో, సీఎం చంద్రబాబు సూచనతో సీనియర్ ఇంజనీర్ కన్నయ్య నాయుడు నేతృత్వం వహించి స్టాప్‌లాక్ గేటును అమర్చారు. స్పిల్ వే గేట్లు అన్నీ మార్చాలని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక ఇవ్వడంతో 6 నెలల్లో కొత్తగేట్లను పూర్తి చేసి ఏపీ-కర్నాటక రాష్ట్రాలు పునరుజ్జీవం పోశాయి.

### ఏపీలో 1.46 లక్షల ఎకరాలకు నీరు

తుంగభద్ర ప్రాజెక్టు ద్వారా లక్షలాది ఎకరాలకు సాగునీరు, వందల గ్రామాలకు తాగునీరుతో ఏపీ, కర్నాటక, తెలంగాణ రాష్ట్రాలకు కీలకంగా ఉంది. ఒక్క ఏపీలోనే తుంగభద్ర ప్రాజెక్టు కింద 1.46 లక్షల హెక్టార్లకు సాగునీరు అందుతోంది. కుడి కాలువ ద్వారా కర్నూలు, కడప, అనంతపురం జిల్లాలకు సాగు నీరందుతోంది. ఈ నేపథ్యంలో ప్రాజెక్టు భద్రతను ఏపీ-కర్నాటక రాష్ట్రాలు ప్రతిష్టాత్మకంగా తీసుకుని గేట్ల ఏర్పాటును త్వరితగతిన పూర్తి చేశాయి. 25న గేట్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని హోస్‌పేటలో జరిగే బహిరంగ సభలో సీఎం చంద్రబాబు పాల్గొంటారు.

చైతన్యరథం

# గాజువాక ప్రధాన సమస్యలకు మోక్షం కల్పించండి

- అసెంబ్లీ పిటిషన్స్ కమిటీకి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు విజ్ఞప్తి
- నియోజకవర్గంలో 14 కీలక సమస్యలు సుదీర్ఘంగా పెండింగ్‌లో ఉన్నాయని వినతి
- రెవెన్యూ, ఏపీఐఐసీ, పట్టణాభివృద్ధి శాఖలకు సంబంధించిన సమస్యల సత్వర పరిష్కారానికి కమిటీ హామీ



విశాఖపట్నం (చైతన్యరథం): గాజువాక నియోజకవర్గంలో సుదీర్ఘకాలంగా ఉన్న సమస్యలను స్థానిక శాసనసభ్యుడు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు.. శాసనసభ పిటిషన్స్ కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. విశాఖలోని కలెక్టర్ కార్యాలయంలో డిప్యూటీ స్పీకర్, శాసనసభ పిటిషన్స్ కమిటీ ఛైర్మన్ కనుమూరు రఘురామకృష్ణరాజు అధ్యక్షతన సోమవారం పిటిషన్స్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గాజువాక నియోజకవర్గంలో సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పలు ప్రజా సమస్యలను పల్లా శ్రీనివాసరావు సమగ్రంగా ప్రస్తావించారు. భూ సేకరణ బాధితుల పరిహారం, నిర్వాసితుల పునరావాసం, 22-ఏ సమస్యలు, పరిశ్రమల వల్ల ప్రభావితమైన కుటుంబాల హక్కులు, భూ క్రమబద్ధీకరణ, మత్స్యకారుల జీవనోపాధి, ఉక్కు నిర్వాసితుల సమస్యలు, గ్రామసభ తీర్మానాల అమలు, తదితర అంశాలను కమిటీ దృష్టికి తీసుకెళ్లారు. గాజువాక ప్రజలు ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న సమస్యలను శాఖల వారీగా వివరించిన పల్లా, ప్రతి అంశానికి నిర్దిష్ట గడువులతో పరిష్కార చర్యలు చేపట్టాలని కోరారు.

### దశాబ్దాలుగా నివసిస్తున్న కుటుంబాలకు భరోసా కల్పించాలి

చినగంట్యాడలోని కుంచమాంబ కాలనీ, కూర్మన్నపాలెంలోని రాసలమ్మ కాలనీ, మిందిలోని గుడివాడ అప్పన్న కాలనీ, వడ్లపూడిలోని సిద్ధార్థనగర్ ప్రాంతాల్లో వందలాది కుటుంబాలు దశాబ్దాలుగా నివసిస్తున్నప్పటికీ నీటి వనరుల భూముల పేరుతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని కమిటీ దృష్టికి పల్లా తీసుకెళ్లారు. ఇప్పటికే ఉన్న ఇళ్లకు జీవో-30 తరహాలో క్రమబద్ధీకరణ కల్పించి, రిజిస్ట్రేషన్లు, భవన అనుమతులు, పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై ప్రధాన కార్యదర్శికి ప్రత్యేక సిఫార్సులు పంపాలని, అవసరమైతే కేబినెట్ ఆమోదంతో ప్రత్యేక విధానం తీసుకురావాలని సూచించారు. దీనిపై పిటిషన్స్ కమిటీ సానుకూలంగా స్పందించి 90 రోజుల్లో కార్యాచరణ చేపట్టాలని అధికారులను ఆదేశించింది.

### ఫార్మాసిటీ నిర్వాసితులందరికీ పునరావాసం కల్పించాలి

ఎదురువానిపాలెం, కొత్తపాలెం, లెమర్తి అగ్రహారం ప్రాంతాలకు చెందిన అర్హులైన కుటుంబాలకు ఇప్పటికీ ఇళ్ల స్థలాలు కేటాయించలేదని పల్లా తెలిపారు. అర్హులైన ప్రతి నిర్వాసిత కుటుంబానికి పునరావాస హక్కు కల్పించాలని కోరారు. రెండు నెలల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసి మిగిలిన లబ్ధిదారులకు స్థలాలు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కమిటీ సూచించింది.

### 22-ఏలో చిక్కుకుని విలవిలలాడుతున్న కాలనీలు

వడ్లపూడి, చినగంట్యాడ, కూర్మన్నపాలెం, మింది, పెద్దగంట్యాడ, జగ్గరాజుపేట ప్రాంతాల్లోని నివాస కాలనీలు 22-ఏ జాబితాలో ఉండటంతో ప్రజలు కొనుగోలు, విక్రయాలు, రుణాల విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పల్లా వివరించారు. వడ్లపూడిలోని శ్రీ నిలయం అపార్ట్‌మెంట్ సహా పలు కాలనీల సమస్యలను ప్రస్తావిస్తూ అర్హమైన నివాస ప్రాంతాలను 22-ఏ నుంచి తొలగించాలని కోరారు. గ్రామాల వారీగా పరిశీలించి నివేదిక సమర్పించాలని అధికారులను కమిటీ ఆదేశించింది.

### నకిలీ ఆర్-కార్డులతో అసలైన నిర్వాసితులకు నష్టం

ఉక్కు నిర్వాసితుల ఆర్-కార్డుల డిజిటలైజేషన్ సమయంలో నకిలీ కార్డులు చొరబడినట్లు వచ్చిన ఫిర్యాదులను పల్లా కమిటీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్య పరిష్కారానికి రెవెన్యూ శాఖ ప్రధాన కార్యదర్శి, సంబంధిత ఉన్నతాధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేశారు. దీనిపై స్పందించిన పిటిషన్స్ కమిటీ, అనుమానాస్పదంగా ఉన్న 486 డౌట్‌ఫుల్ ఆర్-కార్డుల వ్యవహారాన్ని సమగ్రంగా పరిశీలించి, అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చింది.

### టీడీఆర్‌లు, పరిహారం కోసం ఏళ్లుగా నిరీక్షణ

కణితి రోడ్డు, పాత గాజువాక ప్రాంతాలతో పాటు గాజువాకలో రోడ్ల విస్తరణ, డ్రైనేజీలు, ట్రాఫిక్ ఐలాండ్లు, ఇతర ప్రజాప్రయోజన పనుల కోసం జీవీఎంసీ సేకరించిన భూములు, ఇళ్లకు సంబంధించి ఇప్పటికీ టీడీఆర్‌లు, పరిహారం అందని కుటుంబాలు ఉన్నాయని పల్లా వివరించారు. బాధితుల వివరాలను గ్రామాల వారీగా సేకరించి గడువులోగా పరిష్కారం చూపాలని కోరగా, ప్రత్యేక పరిశీలన చేపట్టాలని కమిటీ సూచించింది.

### 35 ఏళ్లుగా న్యాయం కోసం ఎదురుచూస్తున్న అక్కిరెడ్డిపాలెం రైతులు

అక్కిరెడ్డిపాలెం గ్రామంలోని సర్వే నెంబర్లు 12పీ, 14పీ, 15పీ, 16పీ, 17పీలలో 1989లో వుడా (ప్రస్తుత వీఎంఆర్‌డీఏ) భూసేకరణ చేసిన భూములకు ఇప్పటికీ పూర్తి పరిహారం, ఇళ్ల స్థలాలు అందలేదని పల్లా వివరించారు. అవార్డు నెం.10/89 కింద భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలని కోరారు. ప్రత్యేక ఆడిట్ నిర్వహించి ఆరు నెలల్లో సమస్య పరిష్కరించాలని కమిటీ సూచించింది.

### ఉపాధి లక్ష్యాన్ని కోల్పోయిన అప్పరెల్ పార్క్

యాదవ జగ్గరాజుపేట పరిధిలోని అప్పరెల్ పార్క్‌లో 48 యూనిట్లలో కేవలం 14 మాత్రమే గార్మెంట్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని, మిగిలిన యూనిట్లు మూతపడటం లేదా ఇతర కార్యకలాపాలకు మళ్లడం వల్ల వేలాది ఉద్యోగ అవకాశాలు కోల్పోయారని పల్లా తెలిపారు. వినియోగంలో లేని యూనిట్లను రద్దు చేసి కొత్త గార్మెంట్ పరిశ్రమలకు కేటాయించాలని కోరారు. 90 రోజుల్లో సమగ్ర నివేదిక సమర్పించాలని కమిటీ ఆదేశించింది.

### ఫార్మాసిటీ నిర్వాసితులకు ఇళ్లున్నా హక్కులు లేవు

అగనంపూడి రెవెన్యూ గ్రామంలోని సర్వే నెంబర్లు 219, 222 నుంచి 228, 230, 231లో ఫార్మాసిటీ నిర్వాసితులకు కేటాయించిన ప్లాట్లు 22-ఏలో ఉండటంతో రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయని పల్లా తెలిపారు. 38 ప్లాట్లు కామన్ ఫెసిలిటీ స్థలాల్లో కేటాయించిన అంశాన్ని కూడా ప్రస్తావించారు. దీనిపై సమగ్ర సమీక్ష నిర్వహించి పరిష్కారం చూపాలని కమిటీ అధికారులకు సూచించింది.

### శ్రీ వరలక్ష్మి హౌసింగ్ కాలనీకి యాజమాన్య హక్కులు కల్పించాలి

వడ్లపూడి, యాదవ జగ్గరాజుపేట గ్రామాల్లోని శ్రీ వరలక్ష్మి హౌసింగ్ కాలనీ పరిధిలో దశాబ్దాలుగా నివసిస్తున్న కుటుంబాలకు యాజమాన్య హక్కులు లేకపోవడం అన్యాయమని పల్లా పేర్కొన్నారు. ఏపీఐఐసీ ప్రత్యేక క్రమబద్ధీకరణ పథకం తీసుకువచ్చి న్యాయమైన ధరతో పట్టాలు ఇవ్వాలని కోరారు.

### ప్రజాప్రయోజనాలకు ఉపయోగపడని ఏపీ రిఫ్రాక్టరీస్ భూములు

సనీవాడ, తలారివానిపాలెం, దువ్వాడ, అగనంపూడి ప్రాంతాల్లో ఏపీ రిఫ్రాక్టరీస్‌కు కేటాయించిన భూముల్లో అధికభాగం వినియోగంలో లేవని పల్లా తెలిపారు. మిగిలిన భూములను తిరిగి స్వాధీనం చేసుకుని ప్రభుత్వ అవసరాలకు వినియోగించాలని కోరగా, సర్వే నిర్వహించాలని కమిటీ సూచించింది.

### మాస్టర్ ప్లాన్ పేరిట ప్రజలపై భారం వేయొద్దు

శీలానగర్ నుంచి లంకెలపాలెం వరకు రహదారిని 80 మీటర్లకు విస్తరించే ప్రతిపాదన వల్ల వందలాది వ్యాపారాలు, ఆస్తులు ప్రభావితమవుతాయని పల్లా వివరించారు. ప్రస్తుతం ఉన్న 60 మీటర్ల వెడల్పునే కొనసాగించాలని, అగనంపూడి నుంచి మధురవాడ వరకు మిక్స్‌డ్ జోన్‌గా ప్రకటించాలని కోరారు. ప్రజాభిప్రాయం తీసుకున్న తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలని కమిటీ అభిప్రాయపడింది.

### పారిశ్రామిక అభివృద్ధికి అవకాశం ఇవ్వాలి

పరవాడ ఇండస్ట్రియల్ పార్క్‌లోని ప్లాట్ నెం.100కు సంబంధించిన మహాలక్ష్మి ఎంటర్‌ప్రైజెస్ అంశాన్ని పల్లా కమిటీ దృష్టికి తీసుకెళ్లారు. పరిశ్రమ స్థాపనకు అవకాశం కల్పించే దిశగా మానవీయ కోణంలో పరిశీలించాలని కోరారు.

### గంగవరం నిర్వాసిత మత్స్యకారులకు న్యాయం జరగాలి

జీవో నెం.26 ప్రకారం మత్స్యకార కుటుంబాలకు ఇవ్వాల్సిన రూ.10.50 కోట్ల జీవనోపాధి ప్యాకేజీ, ట్రాంక్విలిటీ బ్రేక్‌వాటర్ (జెట్టీ), పెండింగ్ ఉద్యోగాలు, ఇళ్ల స్థలాల కేటాయింపు అంశాలు ఇంకా పరిష్కారం కాలేదని పల్లా వివరించారు. గడువుతో కూడిన కార్యాచరణ రూపొందించాలని కమిటీ సూచించింది.

### గ్రామసభ తీర్మానాలకు గౌరవం ఇవ్వాలి

జగ్గరాజుపేట, చట్టివానిపాలెం, వడ్లపూడి, తుంగ్లాం, ఫకీర్‌టకియా, చినగంట్యాడ, తొకాడ గ్రామాల్లో 2018లో జరిగిన గ్రామసభల్లో తీసుకున్న నిర్ణయాలను అమలు చేయాలని పల్లా డిమాండ్ చేశారు. భూసేకరణ బాధితులకు హామీ ఇచ్చిన భూములను గుర్తించి కేటాయించాలని కోరారు.

అన్ని అంశాలపై పిటిషన్స్ కమిటీ సానుకూలంగా స్పందించిందని, సంబంధిత శాఖలు నిర్దిష్ట గడువులతో కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు నివేదికలు సమర్పించాలని అధికారులను కమిటీ చైర్మన్, డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘురామకృష్ణరాజు ఆదేశించినట్లు పల్లా శ్రీనివాసరావు తెలిపారు. ఈ సమావేశంలో విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణతో పాటు సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# టూరిస్ట్ బస్సులకు పన్ను తగ్గింపు

- రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్ణయం
- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చొరవ ఫలితం.. టూరిస్ట్ బస్సులకు భారీ ఊరట
- సీఎం చంద్రబాబుకి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి మండిపల్లి

అమరావతి (చైతన్యరథం): ఆల్ ఇండియా టూరిస్ట్ పర్మిట్ (ఏఐటీపీ) కలిగిన టూరిస్ట్ బస్సులపై త్రైమాసిక పన్నును తగ్గించే ప్రతిపాదనకు మంగళవారం జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఆమోదం లభించింది. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చొరవతో ఈ ప్రతిపాదనను క్యాబినెట్ పరిశీలించి ఆమోదించింది. ప్రస్తుతం ప్రతి సీటుకు త్రైమాసికానికి రూ.4,000గా ఉన్న పన్నును రూ.2,500కు తగ్గించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంతో టూరిస్ట్ బస్సు యజమానులకు గణనీయమైన ఊరట లభించడంతో పాటు ఇతర రాష్ట్రాలకు మారిన వాహనాల రిజిస్ట్రేషన్లు తిరిగి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చే అవకాశం ఏర్పడనుంది.

ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర రవాణా రంగ అభివృద్ధి, టూరిజానికి ప్రోత్సాహం, వాహన యజమానుల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఎంతో ప్రయోజనకరమని మంత్రి పేర్కొన్నారు.

కాగా ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ బస్సు ఆపరేటర్ల అసోసియేషన్ సభ్యులు అమరావతి సచివాలయంలోని మంత్రి ఛాంబర్‌లో మంత్రి మండిపల్లి



రాంప్రసాద్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన కృతజ్ఞతలు తెలిపి కేక్ కట్ చేశారు. ప్రెసిడెంట్ గౌతమ్ కిరణ్, వైస్ ప్రెసిడెంట్ కెవిఆర్ నాని, కార్యదర్శి రాంబాబు, కోశాధికారి సందీప్, జాయింట్ కోశాధికారి సువర్చలాదేవి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంతో పశుగ్రాస భద్రత

- పచ్చిమేత కొరత నివారణకు చర్యలు
- వర్షాభావాన్ని అధిగమించేందుకు పశుసంవర్ధక శాఖ ప్రత్యేక ప్రణాళిక
- కరపత్రాలను విడుదల చేసిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో రానున్న వ్యవసాయ సీజన్‌లో ఎల్‌నినో ప్రభావంతో తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాల నేపథ్యంలో పశు సంపద రక్షణ, పశుపోషకుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం ముందస్తు కార్యాచరణ చేపట్టింది. వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొంటూ పశువులకు పచ్చిమేత కొరత తలెత్తకుండా చూడాలనే లక్ష్యంతో ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పశుగ్రాసాల సాగును పశుసంవర్ధక శాఖ ప్రోత్సహిస్తోంది. ఇందులో భాగంగా "ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ (పీఎండీఎస్)" విధానంపై రూపొందించిన అవగాహన కరపత్రాలను రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మంగళవారం విజయవాడలోని తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, వాతావరణ మార్పుల ప్రభావం వ్యవసాయంతో పాటు పశుసంపదపై కూడా పడుతున్న నేపథ్యంలో రైతులు, పశుపోషకులు పరిస్థితులకు అనుగుణంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. తక్కువ వర్షపాతం నమోదైనప్పటికీ ప్రకృతి వ్యవసాయ సాంకేతికతలను అనుసరించడం ద్వారా మెరుగైన పశుగ్రాస దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. పచ్చిమేత లభ్యత, పశుగ్రాస నిల్వ, తాగునీటి వసతులు, పశుసంరక్షణ చర్యలపై సమగ్ర సమాచారం అందించేందుకు ఈ కరపత్రాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో పశుసంవర్ధక శాఖ సిబ్బంది ద్వారా రైతులు, పశు పోషకులకు ఈ కరపత్రాలను పంపిణీ చేసి విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. పశుసంపద పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఎలాంటి ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఎదురైనా పశుపోషకులకు అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు.

పశుసంవర్ధక శాఖ సంచాలకులు డా. టి. దామోదర నాయుడు మాట్లాడుతూ వాతావరణ మార్పుల నేపథ్యంలో ముందస్తు ప్రణాళికతో వ్యవహరించడం ద్వారా పశుసంపదను సంరక్షించుకోవచ్చన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు, పశుపోషకులకు అవగాహన కల్పించేందుకు ఈ కరపత్రాలను ముద్రించి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పీతల సుజాత, శాఖ ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బూతు సంస్కృతికి కేరాఫ్ అడ్రస్ వైసీపీ



- కూటమి ఐక్యతను ఓర్వలేకనే కులాల ముసుగులో వైసీపీ రాజకీయం
- సాయికృష్ణ కేసులో చట్టం తన పని తాను చేసుకుపోతోంది
- నిందితుడైన సీఐ నాగరాజు సస్పెన్షన్, సిట్ విచారణ ముమ్మరం
- ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ని కుల చట్రంలో ఇరికించాలని చూస్తే ప్రజలే బుద్ధి చెప్తారు: మంత్రి దుర్గేష్

అమరావతి (చైతన్యరథం): రాజకీయ నాయకుల ప్రవర్తన, నైతిక విలువల గురించి వైసీపీ నేతల నుండి నేర్చుకోవాల్సిన దౌర్భాగ్య స్థితిలో రాష్ట్ర రాజకీయం లేదని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. మంగళవారం వెలగపూడి సచివాలయంలోని 4వ బ్లాక్ పబ్లిసిటీ సెల్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన వైసీపీ నేతల వైఖరిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

ఐదేళ్ల అధికారంలో వైసీపీ నేతలు ప్రదర్శించిన అసభ్యకర సంస్కృతిని ప్రజలు మరిచిపోలేదని మంత్రి దుర్గేష్ దుయ్యబట్టారు. అంతకుముందు ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్ మోహన్ రెడ్డి, నాటి సీఎం చంద్రబాబు నాయుడుని నడిరోడ్డుపై ఉరితీయాలని చేసిన వ్యాఖ్యలను ఆదర్శంగా తీసుకోవాలా అని ప్రశ్నించారు. వైసీపీ హయాంలో అంబటి రాంబాబు, ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి వంటి నేతలు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల గురించి, వారి కుటుంబ సభ్యుల గురించి చేసిన వ్యక్తిగత, అసభ్యకర దూషణలను రాష్ట్ర ప్రజలు ఇంకా మర్చిపోలేదని గుర్తుచేశారు. రాజకీయాల్లో విలువల్లేని వ్యవస్థను పెంచి పోషించిన పార్టీ వైసీపీ మాత్రమేనని ఎద్దేవా చేశారు. సాయికృష్ణ అదృశ్యం కేసులో కూటమి ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా, చట్టబద్ధంగా వ్యవహరిస్తోందని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. కేసు తీవ్రతను బట్టి నిందితుడైన సీఐ నాగరాజును తక్షణమే సస్పెండ్ చేశారన్నారు. తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నేతృత్వంలో విచారణాధికారిని నియమించడమే కాకుండా, లోతుగా దర్యాప్తు చేయడానికి ప్రత్యేక విచారణ బృందాన్ని(సిట్) ఏర్పాటు చేశామన్నారు. సిట్ అధికారులు ఇప్పటికే సీఐ నాగరాజును అదుపులోకి తీసుకోవడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు.

సాయికృష్ణ కేసును అడ్డం పెట్టుకొని ద్రాక్షారామం, కాకినాడల్లో వైసీపీ నేతలు కులాల పేరుతో సమావేశాలు ఏర్పాటు చేస్తూ సమాజంలో విభజన తేవాలని చూస్తున్నారని దుర్గేష్ మండిపడ్డారు. ఎక్కడ ఏ చిన్న సంఘటన జరిగినా దానికి కులం రంగు పూసి రాజకీయ లబ్ధి పొందడమే ధ్యేయంగా వైసీపీ దిగజారిపోయిందన్నారు. ప్రభుత్వం తప్పు చేస్తే నిర్మాణాత్మక సూచనలు ఇవ్వాలే తప్ప, ప్రతి అంశంలోనూ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని లాగి, ఆయనను ఒక కులానికి పరిమితం చేయాలని చూస్తే ప్రజలు క్షమించరన్నారు. "తాను పుట్టిన కులం పట్ల గౌరవం ఉన్నప్పటికీ, రాజకీయంలో ఉన్న వ్యక్తిగా అన్ని కులాలను సమానంగా చూస్తాని, అందరి అభివృద్ధికి పాటుపడతానని జనసేనాని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఆయన ఉన్నత వ్యక్తిత్వాన్ని తక్కువ చేసేందుకు వైసీపీ చేస్తున్న ప్రయత్నాలు హాస్యాస్పదమంటూ ఈ సందర్భంగా గతంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలను దుర్గేష్ గుర్తుచేశారు.

టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఇలాగే బలంగా ఉంటే భవిష్యత్తులో తాము ఎప్పటికీ అధికారంలోకి రాలేమని, రాజకీయ నిరుద్యోగులుగా మిగిలిపోతామనే భయంతోనే వైసీపీ నేతలు ఉన్మాద తాండ వాలు చేస్తున్నారని దుర్గేష్ మండిపడ్డారు.

కాపు సామాజికవర్గం పట్ల వైసీపీకి ఉన్న దొంగ ప్రేమని దుర్గేష్ తూర్పారబట్టారు. 2019–24 మధ్య కాలంలో కాపు కార్పొరేషన్‌కు ఎన్ని నిధులు కేటాయించారో, ఎంతమంది కాపు యువతకు విదేశీ విద్యకు సహాయం చేశారో, కాపు భవనాలకు ఎన్ని నిధులు ఇచ్చారో ఆ డేటా ఉంటే చూపించాలని సవాల్ విసిరారు. 2014–19 మధ్య కాలంలో జనసేన, బీజేపీ సపోర్ట్‌తో టీడీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కాపు సంక్షేమ పథకాలను అధికారంలోకి రాగానే రద్దు చేసిన చరిత్ర వైసీపీదని మండిపడ్డారు. నాడు సామర్లకోటలో జగన్ పర్యటన సందర్భంగా కాపులకు ఈడబ్ల్యూఎస్ పథకం వర్తింపజేయబోమని స్పష్టంగా చెబితే నాడు నోరుమెదపని వైసీపీ కాపు నేతలు, నేడు ఏ మొహం పెట్టుకొని మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. నాడు గిద్దలూరులో వెంగయ్య అనే యువకుడు తమ గ్రామానికి రోడ్డు సౌకర్యం కావాలని అడిగినందుకు వైసీపీ ఎమ్మెల్యే దూషించడంతో ఆత్మహత్య చేసుకున్నప్పుడు, లేదా ఎంతోమంది యువకులు బలిపశు వులైనప్పుడు రాని ఈ కుల ప్రేమ, మీటింగ్‌లు నేడు ఎందుకు వస్తున్నా యని నిలదీశారు. వైసీపీ నేతలకు భవిష్యత్తు లేదనే నగ్నసత్యం బోధపడే రోడ్లపై గావుకేకలు పెడుతున్నారన్నారు. కులాల మధ్య చిచ్చు పెట్టడం తప్ప ఇంకేమీ సమస్యలు లేవా? అని ప్రశ్నించారు. ఇప్పటికైనా వైసీపీ నేతలు తమ భాషను, ప్రవర్తనను మార్చుకొని పద్ధతిగా మాట్లాడాలని, లేనిపక్షంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని మంత్రి దుర్గేష్ హెచ్చరించారు.

# మునికూడలికి మహర్దశ

- 'మోడల్ పుష్కర్ పంచాయతీ' అభివృద్ధికి అడుగులు
- పవన్ కళ్యాణ్ చొరవతో రూ.7 కోట్ల నిధులు మంజూరు
- అధునాతన పుష్కర ఘాట్, రోడ్లు, డ్రెయిన్లు, పారిశుధ్య నిర్వహణ సదుపాయాలతో పర్యాటక శోభ
- మొట్టమొదటి జీరో లిక్విడ్ డిశ్చార్జ్ పంచాయతీగా మునికూడలి
- పర్యావరణ హితంగా 'సప్త రుషి' ఘాట్

అమరావతి (చైతన్యరథం): 'స్వచ్ఛ గోదావరి–పవిత్ర పుష్కరాలు' థీమ్‌తో మోడల్ పుష్కర పంచాయతీల రూపకల్పనకు ప్రణాళికలు రూపొందించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఆ దిశగా పని ప్రారంభించారు. తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండల పరిధిలోని మునికూడలి గ్రామాన్ని మోడల్ పుష్కర్ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖల సమన్వయంతో దాదాపు రూ. 7 కోట్ల నిధులు మంజూరు చేయించారు. 'సప్త రుషి ఘాట్' ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడంతోపాటు మునికూడలి గ్రామ సమగ్ర అభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ, పారిశుధ్య నిర్వహణ, పర్యాటక ఆకర్షణ మెరుగుదలకు చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఈ మొత్తం నిధులను వినియోగించనున్నారు. దేవాదాయ శాఖ, విద్యుత్ శాఖ, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, గ్రామీణ నీటి సరఫరా, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వ ఆమోదం లభించింది. గోదావరి కాలుష్య నివారణ పనులకు పీసీబీ నిధులు ఖర్చు చేయనున్నారు.

అందులో మునికూడలి సప్త రుషి పుష్కరఘాట్ సమీపంగా ఉన్న ఉమాపార్వతీ సోమేశ్వరస్వామి వారి ఆలయం, శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం పునరుద్ధరణ, మరమ్మతుల నిమిత్తం దేవాదాయ శాఖ రూ. 30 లక్షలు మంజూరు చేసింది. పుష్కరాల సందర్భంగా విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయాలు కలగకుండా నాణ్యమైన కరెంటు అందించేందుకు వీలుగా 11కేవీ ఫీడర్ తో పాటు అదనపు డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్లు, లో టెన్షన్ లైన్ల నిర్మాణం, ఇతర పనుల నిమిత్తం రూ. 1.41 కోట్లు, సప్త రుషి ఘాట్ కి ఇరువైపులా ఉన్న గోదావరి గట్టుపై సిమెంటు రోడ్డు నిర్మాణం, మునికూడలి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రెయిన్లు, ర్యాంపుల నిర్మాణానికి పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం నుంచి రూ. 1.23 కోట్లు వెచ్చించనున్నారు.

మునికూడలి రాష్ట్రంలో మొట్టమొదటి జీరో లిక్విడ్ డిశ్చార్జ్ పంచాయతీగా అవతరించనుంది. కాలుష్య రహిత గోదావరి పుష్కరాల నిర్వహణ కోసం మునికూడలి గ్రామం నుంచి విడుదల అయ్యే మురుగు నీరు నేరుగా గోదావరిలో కలవకుండా గ్రామంలో గ్రామంలో 3.4 కిలోమీటర్ల మేర మ్యాజిక్ డ్రెయిన్లు నిర్మిస్తున్నారు. వాటికి అనుసంధాన రహదారులు, సామాజిక ఇంకుడు గుంతలు, వ్యక్తిగత ఇంకుడు గుంతల నిర్మాణం, మొక్కలు నాటడం తదితర పనులకు రూ. 68.2 లక్షలు మంజూరు య్యాయి. దీంతోపాటు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నిధుల తో సప్త రుషి ఘాట్ దగ్గర 20 శాశ్వత మరుగు దొడ్ల నిర్మాణం, గ్రామంలో చెత్త సేకరణ నిమిత్తం ఎలక్ట్రి కల్ వాహనం ఏర్పాటు చేయనున్నారు. మరో రూ. 10 లక్షలు వెచ్చించి చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాన్ని నిర్మించనున్నారు. పూర్తి పారిశుధ్యంతో కూడిన వాతావరణం మధ్య పుష్కరాలు నిర్వహించుకు నే విధంగా మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించారు.

గోదావరి కరకట్ట, పుష్కరఘాట్ సమీపంలో రూ. 4 లక్షలతో పొదల తొలగింపు ప్రక్రియ చేపట్టనున్నారు. గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం నిధులతో సప్త రుషి ఘాట్ కి వచ్చే భక్తులకు, మునికూడలి గ్రామ తాగునీటి అవసరాలు తీర్చేందుకు రూ. 15 లక్షలు, పంచాయతీరాజ్ శాఖ నిధులతో గ్రామం మొత్తం వీధి దీపాలు, ఏర్పాటు చేయనున్నారు. రూ. 1.78 కోట్లతో సప్త రుషి ఘాట్ లో పుష్కరాల నిమిత్తం ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తారు. పుష్కరాల సందర్భంగా రాత్రి సమయాల్లో భక్తులకు ఇబ్బంది కలగకుండా భారీ ఫోకస్ లైట్లు, సుందరీకరణ దీపాల ఏర్పాటుకు రూ. 20 లక్షలు వెచ్చించనున్నారు. రూ. 15 లక్షలతో రెండు పిండ ప్రదానం షెడ్లు నిర్మించనున్నారు. మర్రిచెట్టు ఆకారంలో ఏర్పాటు చేయనున్న టెర్రకోట డయాస్ పెయింటింగ్, బస్ షెల్టర్ నిర్మాణానికి రూ. 10 లక్షలు, మరో రూ. 5 లక్షలతో పాత పాఠశాల భవనం మరమ్మతులు చేపట్టనున్నారు. వీటితోపాటు పుష్కరాల కోసం తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం పార్కింగ్ ప్రదేశాలు, పుష్కరఘాట్, ఆలయాలకు వెళ్లే మార్గాల వివరాలతో కూడిన సైన్ బోర్డులు ఎక్కడికక్కడ ఏర్పాటు చేయనున్నారు. వీటితో పాటు ఘాట్ సమీపంలో దుస్తులు మార్చుకునే గదుల నిర్మాణానికి, జల్లు స్నానం ఏర్పాట్లకు రూ. 25 లక్షలు ఖర్చు చేయనున్నారు. సప్త రుషి పుష్కరఘాట్ కి వచ్చే భక్తులకి పారిశుధ్యం, పచ్చదనం, స్వచ్ఛదనంతో కూడిన మెరుగైన సౌకర్యాలు అందేలా పనులు చేపట్టనున్నట్టు ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఉప ముఖ్యమంత్రి చొరవతో మునికూడలి త్వరలో మోడల్ పుష్కర్ పంచాయత్‌గా రూపుదిద్దుకోనుంది.

# బీసీల విద్యకు 'కూటమి' దన్ను

- కొత్తగా 10 బీసీ గురుకులాల ఏర్పాటు
- ఒక్కో గురుకులంలో 37 పోస్టుల భర్తీకి నిర్ణయం
- ఇటీవలే 6 ఎంజేపీలు.. కళాశాలలుగా అప్ గ్రేడ్
- బడి బయట బీసీ బిడ్డలు ఉండకూడదనేదే సీఎం చంద్రబాబు లక్ష్యం
- నూతన గురుకులాల ఏర్పాటుపై మంత్రి సవిత హర్షం
- బీసీ విద్యకు ప్రాధాన్యమిస్తున్నందుకు సీఎం చంద్రబాబుకు మంత్రి ధన్యవాదాలు



అమరావతి (చైతన్యరథం): విద్యతోనే బీసీలు మరింత ఉన్నత స్థానాలకు చేరుకోగలరనేది సీఎం చంద్రబాబునాయుడు భావన. ఈ నేపథ్యంలోనే ఇటీవల ఆరు మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాలలను జూనియర్ కళాశాలలుగా ప్రభుత్వం అప్ గ్రేడ్ చేసింది. ఇపుడు బీసీ విద్యార్థులకు మేలు కలిగేలా నూతన విద్యా సంస్థలు నెలకొల్పాలని నిర్ణ యించారు. రాష్ట్రంలో కొత్తగా పది మహాత్మా జ్యోతిరావు పూలే (ఎంజేపీ) బీసీ గురుకుల పాఠశాలల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ కొత్త గురుకులాల్లో 37 మంది చొప్పున్న ఉద్యోగులను భర్తీ చేయనున్నారు. ఈ మేరకు మంగళవారం సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో జరిగిన కేబినెట్ భేటీలో నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో బీసీ బిడ్డలందరూ విద్య అభ్యసించేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. బడి బయట ఏ బీసీ బిడ్డా ఉండకూడదనేది సీఎం చంద్రబాబు ప్రధాన ఉద్దేశం. దీనిలో భాగంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఒక వైపు బీసీ హాస్టళ్లు, మరో ఎంజేపీ గురుకులాల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తోంది. సకాలంలో డైట్ బిల్లులు, కాస్మోటిక్ ఛార్జీలు చెల్లిస్తోంది. మారుతున్న పరిస్థితులకను గుణంగా సాంకేతిక విద్యకు కూడా ప్రాధాన్యమిస్తోంది. దీంతో బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్లలో తమ పిల్లలను చేర్పించడానికి విద్యార్థుల తల్లిదండ్రులు ఆసక్తి చూపతున్నారు. దీంతో కూటమి ప్రభుత్వం ఎంజేపీ గురుకుల పాఠశాలలను జూనియర్ కళాశాలలుగా అప్ గ్రేడ్ చేయడం, కొత్త గురుకులాలను ఏర్పాటు చేయడం వంటి చర్యలు చేపట్టింది.

**ఇటీవల 6 గురుకులాలు అప్ గ్రేడ్**

ఎంజేపీ గురుకులాల సీట్లకు డిమాండ్ ఏర్పడిన నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఇటీవల ఆరు బీసీ గురుకులాలను జూనియర్ కళాశాలలుగా అప్ గ్రేడ్ చేసింది. కొత్తవలస(విజయనగరం), ఆత్మకూరు, గోలగముడి(నెల్లూరు), కలికిరి(అన్నమయ్య), ఓనిపెంట (కడప), నాసనకోట (శ్రీ సత్యసాయి జిల్లా) ఎంజేపీ గురుకుల పాఠశాలలను అప్ గ్రేడ్ చేశారు. ఆయా గురుకులాలల్లో తరగతలు సైతం ప్రారంభమయ్యాయి.

**కొత్తగా 10 గురుకులాల ఏర్పాటు**

తాజాగా కొత్త గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు మంగళవారం జరిగిన కేబినెట్ భేటీలో మంత్రమండలి ఆమోదం కూడా తెలిపింది. ఎచ్చెర్ల(శ్రీకాకుళం), నక్కపల్లి(అనకాపల్లి), మాచర్ల(పల్నాడు), గిద్దలూరు(మార్కాపురం), గుంత కల్లు(అనంతపురం),రాయచోటి(అన్నమయ్య), పత్తికొండ, మంత్రాలయం (కర్నూలు), పెనుకొండ, కదిరి(శ్రీసత్యసాయి) లో ఎంజేపీ గురుకులాలను ఏర్పాటు చేయనున్నారు. ఒక్కో గురుకులంలో 37 బోధన, బోధనేతర పోస్టులు భర్తీ చేయనున్నారు. వీటిలో అయిదు బాలికలు, మరో అయిదు బాలుర పాఠశాలలను ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచే తరగతలను ప్రారంభించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. నూతన ఎంజేపీ గురుకులాల ఏర్పాటుతో ఆయా ప్రాంతాల్లోని బీసీ బిడ్డలకు మరింత మేలు జరగనుంది.

**సీఎం చంద్రబాబుకు మంత్రి సవిత ధన్యవాదాలు**

బడి బయట ఏ ఒక్క బీసీ బిడ్డా ఉండకూడదనే సీఎం చంద్రబాబు లక్ష్యాన్ని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత కొనియాడారు. బీసీల విద్యకు ప్రాధాన్యమిస్తూ, కొత్తగా పది ఎంజేపీ గురుకుల పాఠశాలల ఏర్పాటుపై ఆమె హర్షం వ్యక్తంచేశారు. ఈ గురుకులాల ఏర్పాటుతో మరింతమంది పేద బీసీ బిడ్డలు చదువుకునే అవకాశం కలుగుతుంద న్నారు. ఎంజేపీ గురుకులాల్లో ఆహార భద్రత, రక్షణతో కూడిన నాణ్యమైన విద్య అందిస్తున్నారన్నారు. గత నెలలో విడుదలైన టెన్త్, ఇంటర్ ఫలితాల్లో బీసీ బిడ్డలు అత్యుత్తమ ఫలితాలు సాధించారన్నారు. ఇటీవలే ఆరు బీసీ గురుకులాలను జూనియర్ కళాశాలలుగా కూటమి ప్రభుత్వం అప్ గ్రేడ్ చేసిందన్నారు. బీసీల విద్య కోసం ప్రత్యేక దృష్టి సారిస్తున్న సీఎం చంద్రబాబుకు, మంత్రి లోకేశ్‌కు మంత్రి సవిత ధన్యవాదాలు తెలియజేశారు.

## ఫార్మా సిటీ ప్రమాద సహాయక చర్యలపై ఉప ముఖ్యమంత్రి పవన్ సమీక్ష



అమరావతి (చైతన్యరథం): అనకాపల్లి జిల్లా, పరవాడ ఫార్మాసిటీలోని దక్షిణ ఎనర్జీ కెమికల్స్ ఉదయం జరిగిన అగ్నిప్రమాద ఘటనాస్థలిలో సహాయక చర్యలపై జిల్లా అధికారులతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమీక్షించారు. మంగళవారం జరిగిన మంత్రివర్గ సమావేశం ముగింపు దశలో వచ్చేసిన ఆయన జిల్లా యంత్రాంగంతో మాట్లాడారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలో మంటలు అదుపులోకి వచ్చాయా? ప్రస్తుత పరిస్థితి ఏంటి? ప్రమాదానికి గల కారణాలు తెలియవచ్చాయా? అని అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం గురించి తెలిసిన వెంటనే మూడు అగ్నిమాపక శకటాలను రంగంలోకి దించి మంటలను అదుపులోకి తీసుకువచ్చినట్టు జిల్లా కలెక్టర్ వివరించారు. అగ్నిప్రమాదంలో గాయపడిన వారి ఆరోగ్య స్థితిపై పవన్ కళ్యాణ్ ఆరా తీశారు. పారిశ్రామిక వాడల్లో తరచూ అగ్నిప్రమాదాలు సంభవించడానికి గల కారణాలపై నివేదిక కోరారు. సంబంధిత అధికారులతో ప్రతి నెలా పరిశ్రమల్లో సేఫ్టీ ఆడిట్ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**తుమ్మల వీరలక్ష్మి ఫిర్యాదుపై విచారణకు ఆదేశం**

కాకినాడలో ఇటీవల నిర్వహించిన మన ఊరు.. మాట-మంతి కార్యక్రమంలో సమస్య చెప్పుకొనేందుకు వచ్చిన తుమ్మల వీరలక్ష్మి అనే మహిళ తనను కలవలేకపోయారన్న విషయం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి వచ్చింది. ఈ వ్యవహారంపై పవన్ కళ్యాణ్ స్పందించారు. వీర లక్ష్మి ఫిర్యాదుపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి, త్వరితగతిన సమస్య పరిష్కరించాలని కాకినాడ జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు.

## ఒలింపిక్ విలువలు యువతకు స్ఫూర్తి

**- క్రీడా శాఖ మంత్రి మండిపల్లి**

**- అంతర్జాతీయ ఒలింపిక్ దినోత్సవ శుభాకాంక్షలు**

అమరావతి (చైతన్యరథం): అంతర్జాతీయ ఒలింపిక్ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఒలింపిక్ విలువలైన ఎక్సలెన్స్ (శ్రేష్టత), ఫ్రెండ్‌షిప్ (స్నేహం), రెస్పెక్ట్ (గౌరవం) ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందికి స్ఫూర్తిగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో క్రీడా రంగం అభివృద్ధి చెందుతోందని, రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు సారథ్యంలో యువత క్రీడలను జీవనోపాధిగా స్వీకరించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయని మంత్రి తెలిపారు. క్రీడల ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని, యువత క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని మంత్రి

## 'అమరావతి' విజన్ అద్భుతం

***కేంద్ర సహాయ మంత్రి తోకన్ సాహు ప్రశంస - రాష్ట్రాభివృద్ధికి కేంద్ర సహకారంపై భరోసా***




అమరావతి (చైతన్య రథం): కేంద్ర గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధి సహాయ మంత్రి తోకన్ సాహుతో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి మంత్రి పి.నారాయణ మంగళవారం అమరావతిలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. అనంతరం సీఆర్డీయే కార్యాలయంలో రాష్ట్రంలోని పట్టణాభివృద్ధి, గృహ నిర్మాణ రంగాల్లో అమలవుతున్న పథకాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. సమావేశంలో పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, డైరెక్టర్ సంపత్ కుమార్, గృహ నిర్మాణ శాఖ ఎండీ అరుణ్ కుమార్, టిడ్కో ఎండీ సునీల్ కుమార్ రెడ్డి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ అనిల్ కుమార్ రెడ్డి, చైర్మన్ పట్టాభిరామ్‌తోపాటు హడ్కో, మెప్మా, ఆర్టీసీ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో రాష్ట్రంలో పురపాలక, గృహ నిర్మాణ శాఖల ద్వారా అమలవుతున్న వివిధ పథకాల పురోగతిని అధికారులు కేంద్ర మంత్రికి వివరించారు. ముఖ్యంగా టిడ్కో ఇళ్ల నిర్మాణ ప్రస్తుత స్థితి, మెప్మా ద్వారా అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలు, ఎలక్ట్రిక్ బస్సుల వినియోగం, అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారానికి కేంద్ర సహాయ మంత్రి తోకన్ సాహుకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ప్రతి నెలా నిర్వహిస్తున్న "స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా పారిశుద్ధ్యం, పర్యావరణ పరిరక్షణ, ప్రజా భాగస్వామ్యానికి ప్రాధాన్యమిస్తున్నట్లు వివరించారు. కేంద్ర సహాయ మంత్రి తోకన్ సాహు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతి నిర్మాణానికి రూపొందించిన విజన్‌ను అభినందించారు. ఆధునిక సౌకర్యాలు, సమగ్ర ప్రణాళికతో అమరావతి దేశంలోనే ఆదర్శవంతమైన రాజధానిగా రూపుదిద్దుకుంటోందని పేర్కొన్నారు. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ప్రజలకు సేవలందిస్తున్న డబుల్ ఇంజిన్ ప్రభుత్వాల కారణంగా అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగంగా అమలవుతున్నాయని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అవసరమైన ప్రతి అంశంలో కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని కేంద్ర సహాయ మంత్రి స్పష్టం చేశారు.

## నేడు అవనిగడ్డలో మంత్రి లోకేష్ పర్యటన

**ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి కొల్లు రవీంద్ర**



అవనిగడ్డ (చైతన్యరథం): రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ బుధవారం కృష్ణాజిల్లా అవనిగడ్డ నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో గనులు, భూగర్భ వనరులు, ఎక్సయిజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర మంగళవారం అవనిగడ్డ వెళ్లి స్థానిక ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్‌తో కలిసి మంత్రి లోకేష్ పర్యటన ఏర్పాట్లను సమీక్షించారు. తొలుత కొక్కిలిగడ్డలో దాతల సహకారంతో నిర్మించిన స్కూల్ భవనం వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం హోటల్ విహార్ వద్ద కార్యకర్తలతో సమావేశం ఏర్పాట్లను, పులిగడ్డ గ్రామం వద్ద మత్స్యకారులతో సమావేశం జరిపే ప్రాంతంలో ఏర్పాట్లను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి ప్రధాన అజెండాగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. విద్యాభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ కృషి చేస్తోందన్నారు. మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకోవడం లక్ష్యంగా మత్స్యకారులతో ప్రత్యేకంగా మంత్రి లోకేష్ సమావేశం కానున్నారని చెప్పారు.

# కాపు ద్రోహి జగన్మోహన్ రెడ్డి

- ఏపీ చరిత్రలో కాపు రిజర్వేషన్ల ఘనత ఇద్దరు సీఎంలదే..
- ఒకరు దామోదరం సంజీవయ్య, మరొకరు చంద్రబాబు
- కాపు నేతలను రాజ్యసభకు పంపిన చరిత్ర టీడీపీది
- టీటీడీ చైర్మన్లగానూ కాపు పెద్దలను నియమించింది టీడీపీనే
- పులివెందుల ఫ్యాక్షన్ సంస్కృతి రాష్ట్రవ్యాప్తం చేయడమే జగన్ ధ్యేయం
- మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజం



అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో కాపు రిజర్వేషన్ చరిత్రకు సంబంధించి వారికి మేలు చేసిన ఇద్దరు ముఖ్యమంత్రుల్లో చంద్రబాబు నాయుడు ఒకరు కాగా, పాత తరం నేత మాజీ ముఖ్యమంత్రి, దళిత బిడ్డ దామోదరం సంజీవయ్య మరొకరు అని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. మంగళవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్రిటిష్ హయాంలో ఉన్న కాపు రిజర్వేషన్లను అప్పటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి రద్దు చేశారని చెప్పారు. తర్వాత వచ్చిన ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య వాటిని పునరుద్ధరించారన్నారు. మరలా కాసు బ్రహ్మానంద రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తిరిగి రద్దు చేశారన్నారు. ఇటీవలి కాలంలో ఈడబ్ల్యూఎస్ కోటా కింద కేంద్రం ఇచ్చిన 10 శాతం రిజర్వేషన్లలో బీసీలు ఎవరికి ఇబ్బంది లేని రీతిలో చంద్రబాబు నాయుడు కాపులకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పిస్తే, ఈ సదుపాయాన్ని జగన్మోహన్ రెడ్డి రద్దు చేశాడన్నారు. ఈ రకంగా ఆంధ్ర రాష్ట్ర కాపుల చరిత్రలో వారికి తీరని అన్యాయం చేసిన ద్రోహిగా మిగిలిపోయాడన్నారు.

**కులాల మధ్య చిచ్చుతో చలికాగే నైజం**

2024 ఎన్నికల ఘోర పరాజయం తర్వాత నిరాశ, నిస్పృహలతో, ప్రాంతాలు, మతాలు, కులాల మధ్య చిచ్చుపెట్టి చలికాచుకోవాలని గొడ్డలి పార్టీ చూస్తోందని మంత్రి నిమ్మల ధ్వజమెత్తారు. సాక్షాత్తు కలియుగ దేవుడు వెంకటేశ్వర స్వామి ప్రసాదాన్ని అపవిత్రం చెయ్యాలనుకుంటే ఆ దేవుడే వారిని మొన్న ఎన్నికల్లో శిక్షించాడన్నారు. పాస్టర్ ప్రవీణ్, కడప పాస్టర్ అభినయ్ లను అడ్డుపెట్టుకుని మతాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తే ఆ కుట్ర బెడిసి కొట్టిందన్నారు. ఫ్యాక్షన్ ఉచ్చులో చిక్కుకున్న ఎవరైనా బయటకు రావడం అసాధ్యమన్నారు. అలాగే జగన్మోహన్ రెడ్డి కూడా వైసీపీ కాపు నేతలను రెచ్చ గొట్టి, తప్పులు చేయించి, జైలుకు పంపించాడన్నారు. ఆపై వారి పట్ల మొసలి కన్నీరు కార్చింది అతనేనన్నారు. ఈ రకంగా ఆ పార్టీలోని కాపు నేతలు బయటకు పోలేక, జీవితాంతం తన చుట్టూ ఉండేలా, తన అజెండా మాత్రమే అమలు చేసేలా ఇరికించాడన్నారు. ఇలాంటి పులివెందుల సంస్కృతిని రాష్ట్ర వ్యాప్తం చేస్తున్నాడని విమర్శించారు. ఇందుకు ఉదాహరణగా శ్రీలక్ష్మి, అంబటి, పేర్ని, గుడివాడ లాంటి మంచి కుటుంబాల నుంచి వచ్చిన వారితో తప్పులు చేయించాడు. జైలుకు పంపాడు. ఈ కారణంగా వారు జగన్ ఉచ్చు లోంచి బయటకు రాలేని పరిస్థితి కల్పించాడని చెప్పారు. కాపు నేతలతో సాటి కాపుల్ని తిట్టించి వారిని బూతు నేతలు గా, రోత నేతలుగా జగన్ తయారు చేస్తున్నాడని అన్నారు. ఈ రకంగా నేరస్తులను తయారు చేసే కర్మాగారంగా వైస్సార్సీపీ పార్టీ తయారయ్యిందన్నారు. కాగా నేతలను తయారు చేసే కర్మాగారంగా టీడీపీ వర్ధిల్లుతోందన్నారు. కాపులను గురించి మాట్లాడే నైతిక అర్హత గొడ్డలి పార్టీకి లేదని రామానాయుడు ఖండించారు.

**కాపులను గౌరవించిన టీడీపీ**

మెంటే పద్మనాభం , యర్రా నారాయణస్వామి, తోట సీతారామలక్ష్మి, వంగా గీత, సి. రామచంద్రయ్య, నేడు సానా సతీష్ వంటి వారందరినీ పెద్దల సభకు పంపి కాపులను ఆదరించిన ఘనత తెలుగుదేశం పార్టీదని రామానాయుడు చెప్పారు. కాగా జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉండగా విజయ్ సాయి రెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మిథున్ రెడ్డి, తదితర తన వర్గం వారికి మాత్రమే ప్రాధాన్యత ఇచ్చి, వాళ్లతోనే రాజకీయం చేశారని రామానాయుడు విమర్శించారు. ప్రతి సందర్భంలోనూ కాపులను కరివేపాకులుగా వాడుకున్న వైసీపీ దుర్నీతిని ఎండగట్టారు. పరమ పవిత్ర, పుణ్యక్షేత్రమైన తిరుమల తిరుపతి దేవస్థాన చైర్మన్ పదవిని తెలుగుదేశం పార్టీ చదలవాడ కృష్ణమూర్తి, ఆది కేశవుల నాయుడు, పప్పల చలపతి రావులకు ఇచ్చి గౌరవించిందన్నారు. జగన్ తన అధికారంలో ఉండగా భూమన కరుణాకర్ రెడ్డి, వై.వి.సుబ్బారెడ్డి లకు అవకాశాలు కల్పించాడన్నారు. దీనిని ఏమంటారో అతని వైఖరి ఏమిటో అర్థం కాని వారెవరు ఇక్కడ లేరన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ రామలక్ష్మణుల్లా కలిసి ఉన్నంత కాలం తమకు అధికారం రాదనే అక్కసుతో పవన్ కళ్యాణ్‌ను, కాపులను జగన్ టార్గెట్ చేస్తున్నాడని రామానాయుడు విమర్శించారు. కులాల మధ్య అడ్డు గోడలు ఉండకూడదనే లక్ష్యంతో చంద్రబాబు, పని చేస్తుంటే, అడ్డు గోడలు ఉంటే తప్ప తమకు రాజకీయ భవిష్యత్ లేదని గొడ్డలి పార్టీ అడ్డదారులు తొక్కుతోందని నిమ్మల విమర్శించారు. కూటమి ప్రభుత్వ విధానాలు, క్వాంటం వ్యాలీ, పరిశ్రమల రాక వల్ల కాపు యువత ప్రతి గ్రామంలోనూ పదుల సంఖ్యలో సాఫ్ట్ వేర్ ఉద్యోగులుగా మారి ఉపాధి పొందుతున్నారని చెప్పారు. ఈ సమావేశంలో మంత్రి నిమ్మల రామానాయుడు తో పాటు రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ పాల్గొన్నారు.

# పర్యాటక రంగంపై గొడ్డలి పార్టీ విష ప్రచారం

- బీచ్ షాక్స్‌పై ప్రజలను తప్పుదారి పట్టించేలా అసత్య కథనాలు
- వైసీపీ హయాంలో టూరిజం రంగం నిర్వీర్యం
- కూటమి హయాంలో 24 నెలల్లోనే రూ.19,400 కోట్ల పెట్టుబడులు
- జగన్ హయాంలో అన్ని రంగాలు విధ్వంసం
- ఏపీ టీడీసీ చైర్మన్, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ నూకసాని బాలాజీ



అమరావతి (చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వ విధ్వంసకర పాలన నుండి బయటపడి, రాష్ట్ర పర్యాటక రంగం నేడు అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ నూకసాని బాలాజీ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికతతో రాష్ట్ర పర్యాటక రంగం కొత్త పుంతలు తొక్కుతోందని ఆయన వెల్లడించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పర్యాటకుల ఆకాంక్షలకు అనుగుణంగా బీచ్ షాక్స్ పాలసీని తీసుకొస్తే, దీనిపై కూడా గొడ్డలి పార్టీ విష ప్రచారం చేస్తోందని తప్పుబట్టారు. విశాఖపట్నం, సూర్యలంకలో బీచ్ షాక్స్ అభివృద్ధి చేసేందుకు జీఓ ఇచ్చాం. గోవా, ఇతర రాష్ట్రాల్లో బీచ్ షాక్స్ పాలసీ ఉంది. మన రాష్ట్రంలోనూ పర్యాటక రంగ అభివృద్ధి కోసం ఈ విధానం తీసుకొచ్చాం. బీచ్‌ల్లో ఎలాంటి క్రిమినల్ యాక్టివిటీలు జరగకుండా భద్రత ఏర్పాటు చేస్తున్నామని, పర్యాటకులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని నూకసాని తెలిపారు.

**పర్యాటక రంగంలో రూ.19,400 కోట్ల పెట్టుబడులు**

విశాఖపట్నంలో జరిగిన సీఐఐ సమ్మిట్ ద్వారా పర్యాటక రంగంలో రూ. 19,400 కోట్ల భారీ పెట్టుబడులను ఆకర్షించాం. ఈ పెట్టుబడుల ద్వారా 91,960 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు కల్పించేందుకు శ్రీకారం చుట్టాం. ఇప్పటివరకు 65 ప్రాజెక్టులకు డీపీఆర్‌లు అందగా, వాటిలో 18 ప్రాజెక్టులను ఇప్పటికే ఆమోదించి, స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు ద్వారా అనుమతులు మంజూరు చేశాం. ఈ 18 ప్రాజెక్టులకు రూ.4,376 కోట్ల పెట్టుబడులతో పనులు జరుగుతున్నాయని తెలిపారు.

**పర్యాటకుల కోసం నూతన సౌకర్యాలు, ఫెస్టివల్స్**

ప్రతి కుటుంబం ఆహ్లాదంగా, ఆనందంగా పర్యాటక ప్రదేశాల్లో సేద తీరేలా పర్యాటక ప్రదేశాల్లో సరైన సౌకర్యాలు కల్పిస్తున్నాం. హోటళ్లు, ఇండస్ట్రీలు, రిసార్ట్‌లకే పరిమితం కాకుండా, పర్యాటక రంగ ఫెస్టివల్స్ కూడా నిర్వహిస్తున్నాం. వైజాగ్, అరకు, అనకాపల్లిలో 11 రోజుల పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించాం. అమరావతిలో అవకాయ ఫెస్టివల్‌ను విజయవంతంగా నిర్వహించి ప్రజలకు ఆనందకరమైన వాతావరణాన్ని అందించేందుకు కృషి చేస్తున్నామని వివరించారు.

టూరిజం పాలసీతో పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహకాలు

రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేసే లక్ష్యంతో నూతన పర్యాటక విధానం 2024-2029ని అమలు చేస్తున్నాం. ఈ విధానం ద్వారా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ, 21 రోజుల్లోనే పరిపాలనా అనుమతులు మంజూరు చేస్తున్నాం. ఈజ్ ఆఫ్ డూయింగ్, స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానంలో పాలన సాగిస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం సహకారంతో రూ.441 కోట్లతో అనేక పర్యాటక ప్రాజెక్టులను నిర్మిస్తున్నాం. సూర్యలంక, గండికోట, అన్నవరం, సింహాచలం, బొర్రా గుహలు, అఖండ గోదావరి వంటి ప్రాంతాల్లో నిధులు ఖర్చు చేస్తున్నాం. టెంపుల్ టూరిజం, బీచ్ టూరిజం అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నాం. పర్యాటక రంగం అభివృద్ధికి హోటల్ రంగం కీలకమని, ఈ రంగాన్ని అభివృద్ధి చేసే దిశగా పాలసీలను తీసుకొచ్చాం. 50 వేల గదుల నిర్మాణ లక్ష్యంలో 9,042 గదులు నిర్మాణ దశలో ఉన్నాయి.

ఆంధ్రప్రదేశ్‌ను భారతదేశంలోనే అత్యుత్తమ పర్యాటక రాష్ట్రంగా నిలిపేందుకు టూరిజం శాఖ కృషి చేస్తోంది. ఏపీ టూరిజం ప్రపంచ స్థాయి గుర్తింపు పొందే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పనిచేస్తున్నారు. పర్యాటక రంగంలో 20 శాతం వృద్ధి సాధించేలా ప్రణాళికలు రచించాం, డాల్ఫిన్ షోలు ఏర్పాటు, గండికోటకు యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా గుర్తింపు వచ్చేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. 150 అరకు కాఫీ స్టాళ్లు.. ఎక్స్‌పీరియన్స్ సెంటర్ల తరహాలో ఏర్పాటుకు చర్యలు తీసుకున్నాం. కొండపల్లి, మంగళగిరి, కూచిపూడి, కడియం, చీరాల, బాపట్ల, అరకు సహా మొత్తం 14 చోట్ల ఎక్స్‌పీరియన్స్ సెంటర్లు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నాం. అరకు, గండికోట సహా ఆరు ప్రాంతాల్లో 180 టెంట్లతో టెంట్ సిటీస్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నాం. కొత్తగా రోప్‌వేల ఏర్పాటుకు 10 ప్రాంతాలను గుర్తించాం. పర్యాటక రంగంలో చేస్తున్న అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వానికి అవార్డు కూడా వచ్చింది. 20 బీచ్‌లకు బ్లూ ఫ్లాగ్ గుర్తింపు వచ్చే విధంగా బీచ్‌లను అభివృద్ధి చేస్తున్నామని నూకసాని తెలిపారు.

**గొడ్డలి పార్టీ పాలనలో పర్యాటక రంగం కుదేలు**

గొడ్డలి పార్టీ పాలనలో పర్యాటక రంగం పూర్తిగా విధ్వంసానికి గురైంది. ప్రజా వేదికను కూల్చివేసి, తన పాలన విధ్వంసకరంగా ఉంటుందని జగన్ చెప్పకనే చెప్పి... ఐదేళ్ల పాటు ప్రతి రంగాన్ని నిర్వీర్యం చేశారు. చంద్రబాబు నిర్మించిన ప్రతి రంగాన్ని కూల్చడమే పనిగా పెట్టుకొని రాష్ట్రాభివృద్ధిని సర్వనాశనం చేశారు. రోజుకు రూ.2 లక్షల ఆదాయం వచ్చే రుషికొండ పర్యాటక కేంద్రాన్ని ధ్వంసం చేసి, తన సొంత విలాసాల కోసం రూ. 500 కోట్లతో ప్యాలెస్ నిర్మించుకున్నారు. రెండేళ్లయినా ఆ భవనాలు వినియోగించుకోలేకపోతున్నాం. రూ.28 వేల కోట్ల పెట్టుబడులు టూరిజం రంగంలో వస్తాయని, ఉద్యోగాలు వస్తాయని చెప్పిన జగన్ ఒక్క ఉద్యోగం కూడా పర్యాటక రంగంలో సృష్టించలేదు. టూరిజం కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేశారు. సొంత అనుచరులకు టూరిజం ఆస్తులను లీజులకు ఇచ్చి పెత్తనం చేశారు. గంజాయికి హబ్‌గా ఏపీని మార్చేసి, యువతని గంజాయికి బానిసలుగా చేసి అత్యాచారాలు, హత్యలు చేసేలా జగన్ తయారు చేశారు. గత ప్రభుత్వ పాలనలో ఏ బీచ్ అభివృద్ధి జరగలేదు, ఏ రిసార్ట్ తీసుకురాలేదు, ఏ పెట్టుబడిని టూరిజం రంగంలో తీసుకురాలేదు.

ప్రజలు ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉంది. సీఎం చంద్రబాబు ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రగామి పర్యాటక రాష్ట్రంగా నిలిపేందుకు కృషి చేస్తున్నారు. గత ప్రభుత్వ తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. రాష్ట్ర అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని నూకసాని విశ్వాసం వ్యక్తం చేశారు.

చైతన్యరథం

# ఉద్యోగ నియామకాల్లో మెరిట్ సాధించినా అన్యాయం చేశారు

- వైసీపీ ప్రభుత్వ హయాంలో అవకతవకలపై న్యాయం చేయాలని వేడుకోలు
- పిత్రార్జిత భూమి మాయం.. ఆక్రమణపై ప్రశ్నిస్తే చంపుతామని బెదిరింపులు
- వైఎస్ఆర్ కడప జిల్లాలో కబ్జాదారుల బరితెగింపు.. సొంత భూమిలోకి రానివ్వకుండా ఆయుధాలతో అడ్డగింత
- బతుకుదెరువు కోసం వలస వెళ్తే.. ఉన్న పొలాన్ని మింగేశారు
- పలు సమస్యలపై టీడీపీ కేంద్ర కార్యాలయానికి పోటెత్తిన అర్జీదారులు
- అర్జీలు స్వీకరించిన శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ఆలాడ స్వామినాయుడు





అమరావతి (చైతన్యరథం): వివిధ సమస్య పరిష్కారం కోసం పలువురు అర్జీదారులు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయానికి తరలి వచ్చారు. మంగళవారం నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ఆలాడ స్వామినాయుడు.. బాధితుల నుంచి అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.

గత ప్రభుత్వ హయాంలో జరిపిన ఉద్యోగాల నియామకాల పరీక్షల్లో అత్యధిక మెరిట్ సాధించిన తనకు అన్యాయం జరిగిందని శ్రీ సత్యసాయి జిల్లా బత్తలపల్లి మండలం మాల్యవంతం గ్రామానికి చెందిన లక్ష్మి విన్నవించుకున్నారు. తాను గర్భవతిగా ఉండి ఎన్నో శారీరక, మానసిక ఇబ్బందులు పడుతూ కష్టపడి చదివి మెరిట్ సాధించినప్పటికీ తనకు దక్కాల్సిన ఉద్యోగాలను బోర్డుల నిర్లక్ష్యం వల్ల కోల్పోయానని తెలిపారు. దీనివల్ల తన జీవితం, తన కుటుంబ భవిష్యత్తు పూర్తిగా దెబ్బతిన్నాయి. గత ప్రభుత్వ నియామక బోర్డుల తప్పిదాలపై పూర్తిస్థాయిలో 'ప్రత్యేక విచారణ' జరిపించాలని, మెరిట్ ఆధారంగా తనకు రావాల్సిన ఉద్యోగాన్ని ఇప్పించి న్యాయం చేయాలని వేడుకున్నారు.

తన పొరుగున నివసించే వ్యక్తి వేధింపులు తట్టుకోలేకపోతున్నాని అనకాపల్లి జిల్లా మాకవరపాలెం కొండల అగ్రహారం గ్రామానికి నూకరత్నం విన్నవించుకున్నారు. తమ ఇంటి పక్కనే వ్యక్తి తనను మానసికంగా, శారీరకంగా తీవ్రమైన హింసకు గురిచేస్తున్నాడు. తమ ఇంటి మేడ పైకి చెత్తాచెదారం, మట్టి, పెంకులు విసిరేస్తున్నాడు. బాత్రూమ్ పైపుల లోపలికి రాళ్ళు, మట్టి, గాజు పెంకులు వేసి నీళ్లు రాకుండా జామ్ చేశాడు. దీనివల్ల కనీసం స్నానం చేయడానికి, నిత్యకృత్యాలు తీర్చుకోవడానికి కూడా ఇబ్బందులు పడుతున్నాం. దీని గురించి అడిగితే 'నీకు దిక్కు ఉన్నచోట చెప్పుకోపో' అంటూ దుర్భాషలాడుతున్నాడు. ఈ విషయమై గతంలోనే పోలీసులకు ఫిర్యాదు చేశాము. కానీ, కేసు నమోదై మూడు నెలలు గడుస్తున్నా పోలీసులు అతన్ని ఇంతవరకు అరెస్ట్ చేయలేదు. స్టేషన్‌కు వెళ్తే.. వైఎస్ఆర్సీపీ నాయకులను తీసుకువస్తేనే న్యాయం చేస్తామని కొందరు పోలీసులు బాహాటంగానే చెబుతున్నారు. పోలీసుల అండ చూసుకుని నిందితుడు శ్రీనివాసరావు మరింత రెచ్చిపోతున్నాడు. బహిరంగంగా ప్రాణ బెదిరింపులకు దిగుతున్నాడు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

పిత్రార్జితంగా వచ్చిన తన భూమిని ఇద్దరు వ్యక్తులు దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారని అనంతపురం జిల్లా పెదవడుగూరుకు చెందిన రంగయ్య విన్నవించుకున్నారు. నంద్యాల జిల్లా, ప్యాపిలి మండలం, చంద్రపల్లి గ్రామంలో పిత్రార్జితంగా వచ్చిన 2.55 ఎకరాల విస్తీర్ణం గల ఈ భూమిపై తనకు పూర్తి హక్కులు ఉన్నాయన్నారు అయితే తాను వివాహం చేసుకుని ప్రస్తుతం పెద్దవడుగూరులో నివసిస్తుండటాన్ని ఆసరాగా చేసుకుని, చంద్రపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు తన భూమిని ఆక్రమించడమే కాకుండా, తన భూమి తిరిగివ్వాలని అడిగితే తనపై దౌర్జన్యం చేస్తూ ప్రాణభయం కలిగిస్తున్నారు. ప్రస్తుతం రెవెన్యూ రికార్డులలో, ఆన్‌లైన్‌లో స్పష్టంగా తన పేరు మీదనే భూమి ఉంది. కానీ, స్థానిక రెవెన్యూ అధికారులను సంప్రదిస్తే..ఏవో సాకులు చెబుతున్నారు. ఆన్‌లైన్‌లో తన పేరును మార్చి, ఆక్రమణదారుల పేర్లు చేర్చేందుకు లోపాయికారీగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

తమ కుటుంబానికి చెందిన వ్యవసాయ భూమిని కబ్జా చేసేందుకు కొందరు వ్యక్తులు ప్రయత్నిస్తున్నారని, తనకు న్యాయం చేయాలని వైఎస్ఆర్ కడప జిల్లా మైదుకూరు మండలం నంద్యాలపేట గ్రామానికి చెందిన పెద్దిరెడ్డి సుబ్బరామిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఉప్పుగుంటపల్లి గ్రామంలో సర్వే నెం. 1405/6 లో తమ కుటుంబానికి చెందిన చట్టబద్ధమైన వ్యవసాయ భూమి ఉందన్నారు. ఈ భూమికి తామే అసలు హక్కుదారులమని బద్వేల్ ఆర్డీవో స్పష్టమైన ఎండార్స్మెంట్ కూడా ఇచ్చారు. కానీ, కొందరు వ్యక్తులు తమ భూమిని అక్రమంగా ఆక్రమించుకోవడానికి నిరంతరం కుట్రలు చేస్తున్నారు. గత మార్చి 23న తాము తమ భూమిలో బోరు వేయడానికి జియాలజిస్టుతో కలిసి వెళ్లగా.. నిందితులు ఆయుధాలతో తమ పైకి వచ్చి అత్యంత అసభ్య పదజాలంతో దూషించి బెదిరించారు. దీనికి సంబంధించిన వీడియో ఆధారాలు ఉన్నాయి. ఆ తర్వాత భూమి దున్నడానికి ట్రాక్టర్ తీసుకెళ్తే.. 'ట్రాక్టర్ దిగితే తగలబెట్టేస్తాం' అని డ్రైవర్‌ను భయభ్రాంతులకు గురిచేసి పంపించేశారు. మైదుకూరు పోలీసులు వీరిపై బైండోవర్ కేసు నమోదు చేసినా వీరు అస్సలు తగ్గడం లేదు సరేకదా.. తమ భూమిలో అక్రమంగా దూరి భూమి లోపలికి రావడం చట్టవిరుద్ధమని బోర్డులు పెట్టారు. అంతేకాకుండా నిందితులకు సహకరిస్తున్న మరికొందరు వ్యక్తులు తమ భూమిలో అక్రమంగా రోడ్డు వేశారు. హైకోర్టులో ఎటువంటి ఆర్డర్ లేదా స్టే లేకపోయినా, కేసు తనకు అనుకూలంగా ఉందంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నాడు. తమ అనుమతి లేకుండా తమ వీడియోలు తీసి సోషల్ మీడియాలో పెడుతూ తమ కుటుంబ ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నాడు. స్థానిక తహశీల్దార్ సదరు భూమిలో ఎటువంటి పనులు చేయవద్దని ఆదేశించినా, బేఖాతరు చేస్తూ అక్రమంగా దున్నిస్తున్నారు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

తమ భూమిని అక్రమించుకోవటమే కాకుండా..కొందరు వ్యక్తులు అక్రమంగా రిజిస్ట్రేషన్ కూడా చేసుకున్నారని.. తమకు న్యాయం చేయాలని విజయనగరం జిల్లా తెర్లాం మండలం, టెక్కలివలస గ్రామానికి చెందిన బసవ నర్సింగరావు విజ్ఞప్తి చేశారు. గ్రామంలో తమ తాత ఆస్తి అయిన సర్వే నెం. 70–10 లోని 0.58 సెంట్ల మెట్ట భూమి వారసత్వ రీత్యా తనకు సంక్రమించిందన్నారు. ఈ భూమికి సంబంధించి స్పష్టంగా తన పేరు మీదనే 1–బీ (వన్–బి), అడంగల్ రికార్డు కాపీలు ఉన్నాయి. అయితే, 30 సంవత్సరాల క్రితం బతుకుదెరువు కోసం గుంటూరు జిల్లా మంగళగిరికి వలస వచ్చి రోజువారీ కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నాను. స్థానికంగా లేకపోవడాన్ని అదునుగా చూసుకుని, కొందరు వ్యక్తులు తన పొలాన్ని ఆక్రమించడమే కాకుండా, లోపాయికారీగా తన సర్వే నెంబరును మార్చి వారి పేరున అక్రమంగా రిజిస్ట్రేషన్ కూడా చేసుకున్నారు. తన భూమి తనకు ఇప్పించమని తెర్లాం తహశీల్దార్ చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా, విజయనగరం, గుంటూరు జిల్లాల కలెక్టర్ల 'స్పందన' గ్రీవెన్స్‌లలో విజ్ఞప్తులు చేసినా ఫలితం లేకుండా పోయింది. గతంలో తనకు క్రమం తప్పకుండా వస్తున్న 'అన్నధాత సుఖీభవ' నగదును కూడా ఇప్పుడు రాకుండా నిలిపివేశారు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

తన భూమిని కబ్జాదారుల నుంచి విడిపించి న్యాయం చేయాలని మార్కాపురం జిల్లా గిద్దలూరు మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన నర్సమ్మ విజ్ఞప్తి చేశారు. తమ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 67/1 లో 0.96 సెంట్లు, అలాగే సర్వే నంబర్ 674 లో 2.64 సెంట్ల పట్టా భూములను గతంలో గిద్దలూరుకు చెందిన ఒక వ్యక్తికి విక్రయించానని తెలిపారు. అయితే, ఆ భూమి పక్కనే సర్వే నంబర్ 68/5 లో తనకు 0.91 సెంట్ల అసైన్మెంట్ భూమి ఉంది. ఈ భూమికి సంబంధించి ప్రభుత్వం ఇచ్చిన డీ– బుక్, ఆన్‌లైన్ రికార్డులు, డీకే రిజిస్టర్లలో స్పష్టంగా తన పేరే ఉంది. ఇటీవల ప్రభుత్వం చేసిన రీ–సర్వేలో కూడా తన పేరిట పాస్ పుస్తకం ఇచ్చారు. కానీ, సదరు వ్యక్తి తనకున్న అంగబలం, అర్థబలంతో తనకున్న ఈ 0.91 సెంట్ల అసైన్మెంట్ భూమిని అక్రమంగా ఆక్రమించుకున్నాడు. దీనిపై గిద్దలూరు తాసిల్దార్‌కు, ఒంగోలు స్పందన కార్యక్రమాల్లో అనేకసార్లు అర్జీలు పెట్టుకున్నా ఇంతవరకు ఎటువంటి పరిష్కారం చూపించలేదు. దానికితోడు.. 'భూమి సమస్యలో ఉంది, క్షేత్రస్థాయిలో మీరు సాగులో లేరు' అనే నెపంతో గిద్దలూరు అగ్రికల్చర్ ఆఫీసర్ గత రెండు సార్లుగా తనకు రావాల్సిన అన్నధాత సుఖీభవ నగదును కూడా నిలిపివేశారు. కబ్జాదారుడికి అధికారులు లోపాయికారీగా సహకరిస్తున్నారు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

పెద్దల ద్వారా సంక్రమించిన, 20 సంవత్సరాలుగా తాను సాగు చేసుకుంటున్న భూమికి సంబంధించిన రెవెన్యూ రికార్డుల్లో తన పేరు నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని కర్నూలు జిల్లా ఆలూరు మండలం మొలగపల్లి గ్రామానికి చెందిన నౌనేపాటే విజ్ఞప్తి చేశారు. తమ గ్రామం పరిధిలోని సర్వే నంబర్: 1182/1 లో గల 2.06 ఎకరాల భూమి తమ పెద్దల ద్వారా తమకు సంక్రమించిందన్నారు. భూమి తన ఆధీనంలో ఉన్నప్పటికీ, దురదృష్టవశాత్తు ఇప్పటివరకు రెవెన్యూ రికార్డులైన వెబ్–అడంగల్, ఆర్ఓఆర్ (1–బీ) ల్లో తన పేరు నమోదు కాలేదన్నారు. ఇప్పటికీ పాత రికార్డుల ప్రకారమే వివరాలు కనిస్తున్నాయి. దీనివల్ల ప్రభుత్వం ఇచ్చే రైతు సంక్షేమ పథకాలు, పంట నష్టపరిహారం, బ్యాంకుల నుండి పంట రుణాలు పొందే అర్హతను కోల్పోయాను. స్థానిక రెవెన్యూ కార్యాలయం చుట్టూ ఎన్నిసార్లు తిరిగినప్పటికీ నా సమస్య పరిష్కారం కాలేదు. తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

తన కష్టార్జితం రూ.12 లక్షల రూపాయలను మాయమాటలతో నమ్మించి తీసుకున్న వ్యక్తి, తిరిగి ఇవ్వమని అడిగితే దుర్భాషలాడుతూ, దౌర్జన్యం చేస్తున్నాడని ప్రకాశం జిల్లా కొత్తపట్నం మండలం రాజుపాలెం గ్రామానికి చెందిన మాధవి ఫిర్యాదు చేశారు. నేను డబ్బులు తిరిగి ఇవ్వను, ఏం చేసుకుంటారో చేసుకోండి అంటూ బెదిరిస్తున్నాడని, తగు చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

సాఫ్ట్‌వేర్ ఉద్యోగినని చెప్పి మోసం చేసి పెళ్లి చేసుకుని, తరువాత అదనపు కట్నం కోసం వేధిస్తున్న భర్త, అత్తింటివారిపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని పల్నాడు జిల్లా బొల్లాపల్లి మండలం రేమిడిచర్ల గ్రామానికి చెందిన అనూష విజ్ఞప్తి చేశారు. సుమారు రెండున్నర సంవత్సరాల క్రితం గురజాల మండలం గొట్టిముక్కల గ్రామానికి చెందిన గాజుల శ్రీనివాసరావు కుమారుడైన అయ్యప్పతో హిందూ సంప్రదాయం ప్రకారం తన వివాహం జరిగిందన్నారు. పెళ్లికి ముందు తన భర్త హైదరాబాద్‌లో ఐటీ (సాఫ్ట్‌వేర్) ఉద్యోగం చేస్తున్నాడని నమ్మబలికారు. పెళ్లికి ముందే తన తల్లితండ్రులు రూ. 1.50 లక్షలు కట్నం కింద వారికి అప్పగించారు. పెళ్లయిన కొద్దిరోజులకే తన భర్తకు ఎటువంటి ఉద్యోగం లేదనే నిజం తెలిసింది. దీని గురించి నిలదీయగా, తనపై అనుమానం పెంచుకుని వేధించడం మొదలుపెట్టారు. అదనపు కట్నం తేవాలంటూ కొట్టేవారు. అతని తల్లిదండ్రులు, అన్నతో పాటు పిన్ని, మేనమామ ప్రోత్సాహంతో తనను నిరంతరం కొడుతూ శారీరకంగా, మానసికంగా హింసించేవారు. చివరికి మూడు నెలల క్రితం నన్ను దారుణంగా కొట్టి ఇంటి నుండి గెంటివేశారు. పుట్టింటికి వచ్చిన తర్వాత ఊరి పెద్దలు, ఇతర బంధువుల ద్వారా భర్త వద్దకు కాపురానికి వెళ్లేందుకు ఎన్ని ప్రయత్నాలు చేసినా అవతలి పక్షం నుండి సరైన స్పందన రాలేదు సరేకదా, తనపై తప్పుడు ఆరోపణలు చేస్తూ గురజాల సబ్ కోర్టులో విడాకుల పిటిషన్ దాఖలు చేశారు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

రీ సర్వేలో తమ భూమి ఎకరం వరకూ తగ్గించి నమోదు చేశారని, తమకు న్యాయం చేయాలని కర్నూలు జిల్లా గోనెగండ్ల మండలం పెద్దనేలటూరు గ్రామానికి చెందిన కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు. తమ గ్రామంలోని సర్వే నంబర్ 19 లో మొత్తం 16.42 ఎకరాల భూమిలో మూడు తరాల క్రితం తమ తాతల కాలం నుండి రిజిస్ట్రేషన్ జరుగుతున్న భూముల్లో ప్రస్తుతం తన ఇద్దరు కుమారులకు 8.00 ఎకరాల భూమి ఉందన్నారు. పక్కన ఉన్న వారు ఆ గట్లను దున్నేయడం వల్ల తమ భూమి ఒక ఎకరా వరకు పక్కవారి భూమిలో కలిసిపోయిందన్నారు. అయితే, ఇటీవల ప్రభుత్వం చేపట్టిన శాశ్వత భూహక్కు పథకం రీ–సర్వే లో అధికారులు క్షేత్రస్థాయికి వచ్చి కొలతలు కొలిచే సమయంలో తనకు కనీస సమాచారం ఇవ్వలేదు, ఎటువంటి నోటీసులూ పంపలేదన్నారు. పాత రికార్డులను, తమకున్న రిజిస్టర్ పత్రాలను పరిశీలించకుండానే.. రీ–సర్వే కొత్త పత్రాలలో తమ భూమిని ఒక ఎకరా తగ్గించి (7.00 ఎకరాలుగా) నమోదు చేశారు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.

తూర్పు గోదావరి జిల్లా రాజానగరం మండలం, వెలుగుబంద పంచాయితీ పరిధిలోని మారుతీ నగర్‌లో తాము కొనుగోలు చేసిన స్థలాలను ఒక వ్యక్తి ఆక్రమించుకున్నాడని, తమకు న్యాయం చేయాలని పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంకు చెందిన మందమ్మ విజ్ఞప్తి చేశారు. మారుతీ నగర్ ఎఫ్ –40 లేఅవుట్ లోని సర్వే నంబర్: 349 లో తనకు 500 గజాలు, తన కుమార్తె నాగలక్ష్మి పేరిట మరో 500 గజాల స్థలం ఉందన్నారు. వీటికి సంబంధించిన అన్ని రకాల రిజిస్ట్రేషన్ పత్రాలు, లింక్ డాక్యుమెంట్లు తమ వద్ద పక్కాగా ఉన్నాయి. తమకు ఉన్న ఈ మొత్తం 1000 గజాల స్థలాన్ని ఒక వ్యక్తి ఆక్రమించుకున్నాడు. తాము ఆడవాళ్లం అని కూడా చూడకుండా తమ స్థలంలోకి మమ్మల్ని రాకుండా అడ్డుకుంటున్నాడు. ఈ కబ్జాపై తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్‌కి, కొవ్వూరు (రాజమహేంద్రవరం) సబ్ కలెక్టర్/కలెక్టర్ కార్యాలయాల్లో అనేకసార్లు అర్జీలు పెట్టుకున్నాము. కానీ, ఇప్పటివరకు ఏ ఒక్క అధికారి కూడా క్షేత్రస్థాయికి వచ్చి పరిశీలించలేదు తమకు న్యాయం చేయలేదు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

వీటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా.. మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్ లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థికతోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు అందించారు.

# నర్సీపట్నంలో 30 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**● లబ్ధిదారులకు అందజేసిన టీడీపీ నేత చింతకాయల రాజేష్**



నర్సీపట్నం (చైతన్యరథం): స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. టీడీపీ పట్టణ అధ్యక్షులు చింతకాయల రాజేష్ లబ్ధిదారులకు ఈ చెక్కులను స్వయంగా అందజేశారు. నర్సీపట్నం నియోజకవర్గ పరిధిలోని మూడు మండలాలకు చెందిన మొత్తం 30 మంది లబ్ధిదారులకు రూ.21 లక్షల 60 వేల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. పంపిణీ చేసిన వాటిలో గొలుగొండ మండలానికి చెందిన 6, నాతవరం మండలానికి చెందిన 13, మాకవరపాలెం మండలానికి చెందిన 11 చెక్కులు ఉన్నాయి. ఈ సందర్భంగా చింతకాయల రాజేష్ మాట్లాడుతూ... ఆపదలో ఉన్న పేద కుటుంబాలను ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యమని స్పష్టం చేశారు. అనారోగ్యం మరియు తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఆసరాగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కూడా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ ప్రభుత్వ సహాయం సకాలంలో అందేలా తన వంతు కృషి చేస్తానని లబ్ధిదారులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, మండల అధ్యక్షులు ఆర్.వై. పాత్రుడు, నందిపల్లి వెంకట రమణ, తారక వేణుగోపాల్, పార్లమెంటు కన్వీనర్ అడిగర్ల నాని బాబు, పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు మరియు నాయకులు పాల్గొన్నారు.

# రెండేళ్ల ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**● శ్రేణులకు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి పిలుపు**




పార్వతీపురం (చైతన్యరథం): మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలోని కురుపాం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం నాడు నిర్వహించిన "రెండేళ్ల ప్రభుత్వ పాలన – ఇంటింటికి ప్రచారం" మరియు ప్రత్యేక ఓటరు జాబితా పరిశీలన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం రెండేళ్ల కాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు ఇంటింటికీ వెళ్లి వివరించాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం తీసుకున్న నిర్ణయాలు, అమలు చేస్తున్న పథకాల వల్ల కలుగుతున్న ప్రయోజనాలను ప్రజలకు తెలియజేయడం ప్రతి నాయకుడి బాధ్యత అని అన్నారు. అలాగే ప్రత్యేక ఓటరు జాబితా పరిశీలన కార్యక్రమంపై అవగాహన కల్పిస్తూ ప్రతి ఓటు ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రతి బూత్ స్థాయి ఏజెంట్ తమ పరిధిలోని ప్రతి ఇంటిని బూత్ స్థాయి అధికారితో కలిసి సందర్శించి ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఈ నెల 25వ తేదీ నుంచి ప్రారంభం కానున్న "రెండేళ్ల ప్రభుత్వ పాలన – ఇంటింటికి ప్రచారం" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర స్థాయి, పార్లమెంటు స్థాయి, జిల్లా స్థాయి, నియోజకవర్గ స్థాయి నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు సమన్వయంతో ప్రజలను కలిసి ప్రభుత్వం సాధించిన విజయాలను వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో అన్ని వర్గాలకు న్యాయం : ఎమ్మెల్యే శిరీష



పలాస (చైతన్యరథం): కూటమి ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. మండలం నువ్వలరేవు (లక్ష్మీదేవిపేట)లో మంగళవారం నూతన సచివాలయ భవన ప్రారంభోత్సవంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత వైసీపీ అసమర్థ పాలన వల్ల గ్రామీణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. బిల్లులు, చెల్లించకుండా పనులన్నీ అసంపూర్తిగా వదిలేశారని మండిపడ్డారు. ఒక పక్క సంక్షేమం, మరోపక్క అభివృద్ధి సమానంగా చేసి చూపిస్తున్న ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. అనంతరం గుత్తేదారుడు మోహనరావుకి సన్మానం చేశారు. ప్రాంగణంలో మొక్కలు నాటారు.

# మంత్రి అచ్చెన్నాయుడు కృషితో ఎచ్చెర్లకు జ్యోతిరావు పూలే బీసీ గురుకుల బాలికల పాఠశాల మంజూరు



నిమ్మాడ (చైతన్యరథం): ఎచ్చెర్ల నియోజకవర్గంలోని వెనుకబడిన తరగతుల బాలికలకు నాణ్యమైన గురుకుల విద్య అందించాలనే సంకల్పంతో రాష్ట్ర వ్యవసాయ, సహకార, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చేసిన నిరంతర కృషి ఫలించింది. మంత్రి ప్రత్యేక చొరవతో ఎచ్చెర్లకు మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకుల బాలికల పాఠశాలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. గ్రామీణ ప్రాంతాలకు చెందిన పేద, మధ్యతరగతి కుటుంబాల బాలికలకు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్య అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో మంత్రి అచ్చెన్నాయుడు పలుమార్లు ప్రభుత్వ దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లారు. ఎచ్చెర్ల నియోజకవర్గంలో గురుకుల విద్యాసంస్థ అవసరాన్ని సమగ్రంగా వివరించి ప్రభుత్వం నుంచి అనుమతులు సాధించడంలో కీలక పాత్ర పోషించారు. నూతనంగా మంజూరైన ఈ గురుకుల బాలికల పాఠశాల నిర్వహణ కోసం వివిధ విభాగాల్లో మొత్తం 37 పోస్టుల భర్తీకి కూడా ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీంతో విద్యార్థినులకు మెరుగైన విద్యతో పాటు నాణ్యమైన వసతి, శిక్షణా సౌకర్యాలు అందనున్నాయి. ఎచ్చెర్లకు గురుకుల పాఠశాల మంజూరు కావడం నియోజకవర్గ విద్యా రంగ అభివృద్ధిలో ఒక మైలురాయిగా స్థానిక ప్రజలు అభివర్ణిస్తున్నారు. ముఖ్యంగా బీసీ బాలికలకు ఉచితంగా నాణ్యమైన విద్య అందించే అవకాశం కల్పించిన మంత్రి అచ్చెన్నాయుడు కృషిని ప్రజలు, బీసీ సంఘాల నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు కూడా మంత్రి అచ్చెన్నాయుడు చేసిన కృషిని కొనియాడుతూ, ఎచ్చెర్ల విద్యాభివృద్ధికి ఇది ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మరింత మంది పేద విద్యార్థినులు గురుకుల విద్య ద్వారా ఉన్నత లక్ష్యాలను చేరుకునే అవకాశం కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేసిన చైర్మన్ కూనరవికుమార్




ఆమదాలవలస (చైతన్యరథం): ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉన్నారని ఆముదాలవలస ఎమ్మెల్యే, రాష్ట్ర పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. మంగళవారం ఆముదాలవలస మండలం దూసి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు చిగురుపల్లి ప్రభాకరరావు మాస్టర్ కొనుగోలు చేసిన సైకిళ్ల ఉచిత పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మొత్తం 26 సైకిళ్లను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు పాఠశాలకు సకాలంలో చేరేందుకు సైకిళ్లు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. విద్యార్థుల చదువుకు దూరం అడ్డంకి కాకూడదనే ఉద్దేశంతో ఇటువంటి సహాయ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు.

# ప్రజాప్రతినిధుల సహకారంతో అభివృద్ధికి ప్రాధాన్యత

**●అనకాపల్లి జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో రూ.50 కోట్లతో మౌలిక సదుపాయాలు కల్పన**

**●ఆహ్లాదం, ఆరోగ్యం పట్ల అవగాహన కలిగించేలా పార్కులు అభివృద్ధి**

**●వి.ఎం.ఆర్.డి.ఎ చైర్మన్ ఎం.వి ప్రణవ్ గోపాల్**



విశాఖపట్నం (చైతన్యరథం): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖమంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పట్టణ పురపాలక శాఖ మంత్రి నారాయణ సూచనలతో వి.ఎం.ఆర్.డి.ఎ పరిధిలోని గ్రామీణ ప్రాంతాలను పట్టణీకరణ దశగా అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని వి.ఎం.ఆర్.డి.ఎ చైర్మన్ ఎం.వి ప్రణవ్ గోపాల్ వెల్లడించారు. అనకాపల్లి జిల్లాలో ఉన్న నియోజకవర్గాల్లో అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నాం. స్థానిక ఎంపి, ఎమ్మెల్యేల సహకారంతో ఆయా ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పన కోసం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తున్నామని పేర్కొన్నారు. వి.ఎం.ఆర్.డి.ఎ పరిధిలోని మున్సిపాలిటీలను మరింత బలోపేతం చేస్తున్నామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనకాపల్లి జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో అభివృద్ధి పనుల కోసం ఇప్పటి వరకు రూ.50 కోట్లకు పైగా నిధులు కేటాయించామని పేర్కొన్నారు. వి.ఎం.ఆర్.డి.ఎ.కి సంబంధించి ప్రజలు తమ సమస్యలను తెలియజేయడానికి, వినతులు సమర్పించటానికి వీలుగా ఉండేలా అనకాపల్లి రావు గోపాలరావు ఆడిటోరియం ఆవరణలో జోనల్ కార్యాలయం ఏర్పాటుచేశామని, ఇక్కడ విశ్రాంతి ఆర్.డి.ఓ అధికారి జవహర్ లాల్ నెహ్రూ సమన్వయకర్తగా నియమించామని పేర్కొన్నారు. ఇక్కడ ప్రతీ మంగళవారం ప్రజా దర్బార్ జరుగుతుందని, ఈ అవకాశాన్ని అనకాపల్లి జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఇంటింటా టీడీపీ ప్రచారాన్ని విజయవంతం చేద్దాం : గిడ్డి ఈశ్వరి



పార్వతీపురం (చైతన్యరథం): ఈనెల 25వ తేదీ నుంచి నిర్వహించబోతున్న ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమం విజయవంతం చేయాలని పాడేరు నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు గిడ్డి ఈశ్వరి పిలుపునిచ్చారు. ఇంటింటా తెలుగుదేశం ప్రచారం కార్యక్రమంపై మంగళవారం పాడేరులోని తన క్యాంపు కార్యాలయంలో టీడీపీ శ్రేణులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం నిర్వహణపై నియోజకవర్గ స్థాయి నుంచి గ్రామీణ స్థాయి వరకు క్లస్టర్, యూనిట్ ఇన్చార్జులు, అన్ని విభాగాల్లో ఉన్న నాయకులు, ఒక కార్యకర్తలు, ప్రతి ఒక్కరూ ఏ విధంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్న దానిపై వివరించారు. ఈ కార్యక్రమంలో యువత మహిళలు ప్రజలంతా భారీ ఎత్తున పాల్గొనేలా చైతన్య పరచాలన్నారు. ప్రభుత్వం ఈ రెండేళ్ల కాలంలో ఏ కుటుంబానికి ఎంతవరకు మేలు చేసిందన్న విషయాన్ని వారికి వివరించాలని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న సూపర్ 6 పథకాలు ఆయా కుటుంబాలకు ఎంతవరకు లబ్ధి చేకూరిందో తెలియజేయవలసిన బాధ్యత మనదేనన్నారు. ప్రతి ఒక్కరూ 30 కుటుంబాలను కలిసి వారికి వివరించాలని పేర్కొన్నారు. ప్రతి ఇంట్లోనూ ఐదు నిమిషాలకు తగ్గకుండా గడపాలని ప్రభుత్వ ప్రగతిని వివరించాలని వారితో స్నేహపూర్వక సంభాషణ గడపాలని సూచించారు. ఒకపక్క సమస్యలు తెలుసుకోవడం మరోపక్క ప్రభుత్వ ప్రగతిని వివరించడం ప్రథమ కర్తవ్యం గా భావించాలన్నారు. ఈ కార్యక్రమం 45 రోజుల పాటు ఉంటుందని ఓటర్ల సవరణ ప్రక్రియకు సమాంతరంగా జరిగే ఈ కార్యక్రమంలో ఒకపక్క ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయడం మరోపక్క అర్హులను ఓటర్లుగా చేర్చే ప్రక్రియ కూడా సమాంతరంగా జరిగే అవకాశం ఉందని దీని సద్వినియోగం చేసుకోవాలని వివరించారు.

# అభివృద్ధిని ఓర్వలేక కూటమి ప్రభుత్వంపై దుష్ప్రచారం

**● రాష్ట్రంలోనే మోడల్ ఓల్డ్ ఏజ్ హోంగా పెద్దాపురం...! : ఎమ్మెల్యే చినరాజప్ప**



పెద్దాపురం (చైతన్యరథం): రాష్ట్రంలోనే ఎక్కడా లేనివిధంగా పెద్దాపురం పట్టణంలో నిర్మిస్తున్న వృద్ధాశ్రమం ఒక మోడల్‌గా ఉండనున్నదని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. పెద్దాపురం పట్టణంలో రూ. ఐదు కోట్లతో నిర్మిస్తున్న వృద్ధాశ్రమం వద్ద ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే చినరాజప్ప మాట్లాడారు. రెండేళ్ల కోటమీ ప్రభుత్వ అభివృద్ధిని ఆయన వివరిస్తూ నియోజకవర్గ పరిధిలోని సామర్లకోట పెద్దాపురం పట్టణాల్లో అనేక అభివృద్ధి పనులు చేపట్టమన్నారు. ఎంత వెతికినా రోడ్ల నిర్మాణం ఉన్న రహదారులు కనిపించకుండా పక్కా రోడ్ల నిర్మాణం చేపట్టమన్నారు. గత వైసిపి ఐదేళ్ల పాలనలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా చేపట్టలేదని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎవరు ఊహించలేని విధంగా అభివృద్ధి చేపట్టగా దానిపై విమర్శలు గుప్పిస్తూ తనను ఆపాలని వైసీపీ నాయకులు ప్రయత్నిస్తున్నట్టు అని చెప్పారు. ప్రభుత్వమే 1.60 ఎకరాల భూములను వృద్ధాశ్రమ నిర్మాణానికి కేటాయించగా ఆ స్థలంలో 100 మంది వృద్ధులకు ఆశ్రయం కల్పించేందుకు గానూ అన్ని రకాల వస్తువులతో ఒక మోడల్‌గా ఈ వృద్ధాశ్రమాన్ని నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఇది గాక వృద్ధాశ్రమాన్ని ఆనుకుని స్థానికంగా కంచి పీఠం, పాఠశాల నిర్మాణానికి గాను కంచి మహాసంస్థాన పీఠాధిపతులు రూ. ఏడు కోట్ల నిధులు అందిస్తున్నట్టు చెప్పారు. రూ.3 కోట్లతో పాఠశాల, మిగిలిన రూ.4 కోట్లతో కంచి పీఠం నిర్మాణానికి తమపై ఎంతో నమ్మకంతో నిధులను అందిస్తున్నట్లు చెప్పారు. గోదావరి పుష్కరాల సమయంలోపే కంచి పీఠం నిర్మాణం పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తుండగా పుష్కరాల సమయంలో కంచి పీఠాధిపతి దానిని ప్రారంభించనున్నట్టు ఎమ్మెల్యే చెప్పారు.

**వైసీపీ పాలనలో పడకేసిన అభివృద్ధి**

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో సామర్లకోట, పెద్దాపురం పట్టణాల్లో అభివృద్ధి పడకేసిందని ఎమ్మెల్యే చినరాజప్ప విమర్శించారు. 2014లో తాము ప్రారంభించిన అభివృద్ధి పనులు ఒక్క అడుగు కూడా ముందుకు వెళ్లకుండా అలాగే ఉండిపోగా మరల తాము కూటమి ప్రభుత్వంలో ప్రస్తుతం వాటిని చేసుకుంటూ వెళుతున్నట్టు చెప్పారు. ఎంత ఆదర్శవంతంగా వృద్ధాశ్రమాన్ని నిర్మిస్తుండగా జగనన్న కాలనీలో పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలను తీసుకున్నామని స్థానిక వైసీపీ నేత దవులూరి దొరబాబు ఆరోపణలు చేయడం అర్థం లేనిదన్నారు. పార్టీలతో ప్రమేయం లేకుండా జగనన్న కాలనీలకు సైతం రహదారులు, డ్రైన్‌లు నిర్మాణ పనులను చేపడుతున్నట్టు ఆయన చెప్పారు. పెద్దాపురంలో వృద్ధాశ్రమ నిర్మాణంతోపాటు రహదారి నిర్మాణానికి ముందే ప్లాన్ ఉన్నట్టు ఆయన చెప్పారు. వాస్తవానికి వెనకన ఉన్న రియల్ ఎస్టేట్ కు తమకు ఎలాంటి సంబంధం లేదన్నారు గత నాలుగు దశాబ్దాలుగా తాను రాజకీయాల్లో ముందుకెళుతున్నట్టు ఎమ్మెల్యే చినరాజప్ప చెబుతూ విమర్శించే నాయకులు జరుగుతున్న అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెండేళ్ల పాలనలో కూటమి ప్రభుత్వ ప్రగతిని ప్రజలకు తెలియజేయాలి

**● ప్రతి ఇంటికి కూటమి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధిని సంక్షేమాన్ని తెలపాలన్న ఎమ్మెల్యే గోరంట్ల**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): రెండేళ్ల పాలనలో కూటమి ప్రగతిని ప్రజలకు తెలియజేయాలని రూరల్ శాసనసభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు ఈనెల 25వ తేదీ నుండి ఆగస్టు నెల 10వ తేదీ వరకు రెండేళ్ల ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం అనే కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి తీసుకువెళ్లి విజయవంతం చేయాలని రూరల్ నియోజకవర్గం ముఖ్య నాయకులతో గోరంట్ల వారి కార్యాలయం నందు సమావేశం నిర్వహించారు ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్ల రాష్ట్రం చిన్నాభిన్నం అయ్యిందని, అప్పులు ఊబిలో కూరుకుపోయిందని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని వ్యవస్థలను గడిలో పెడుతూ ప్రజల సంక్షేమ అందిస్తూనే మరోపక్క రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడిపిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల కంటే అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందని, వీటన్నిటిని ప్రతి ఇంటికి వెళ్లి కొంత సమయం కేటాయించి ప్రజలకు అర్థమయ్యే విధంగా తెలియజేయాలని, బూత్ స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అలాగే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం జరుగుతుందని, (బి.ఎల్.ఓ) బూత్ లెవెల్ ఆఫీసర్ కు (బి.ఎల్.ఎ) బూత్ లెవెల్ ఏజెంట్ సహాయ సహకారాలు అందించాలని, త్వరితగతిన ఓటరు వెరిఫికేషన్ పూర్తి చేయాలని వారికి అనుసంధానంగా గ్రామస్థాయి, మండల స్థాయి నాయకులు బాధ్యత తీసుకోవాలని తెలిపారు.

# సంస్థాగత బలోపేతమే లక్ష్యం... క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారమే మా గమ్యం

**●ఇంటింటికి టీడీపీ కార్యక్రమంలో గత రెండేళ్ల అభివృద్ధిని ప్రతి ఇంటికీ తీసుకెళ్దాం...**

**●ప్రజల కష్టాలను అడిగి తెలుసుకుందాం : జిల్లా కార్యవర్గ సమావేశంలో పార్టీ అధ్యక్షురాలు గద్దె అనురాధ**



విజయవాడ (చైతన్యరథం): ఆటోనగర్‌లోని జిల్లా పార్టీ కార్యాలయంలో టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ అధ్యక్షతన జిల్లా పార్టీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షురాలు గద్దె అనురాధ మాట్లాడుతూ... సంస్థాగతంగా సమన్వయాన్ని బలోపేతం చేయడం, కమ్యూనికేషన్‌ను మెరుగుపరచడం, క్షేత్రస్థాయి రాజకీయ పరిస్థితులను అంచనా వేయడం, మరియు పార్టీ కేటాయించిన ప్రస్తుత ప్రచార కార్యక్రమాలు, కార్యాచరణపై చర్చించడం కోసం ఈ సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేసామన్నారు, గ్రామ స్థాయి, మండల స్థాయి మరియు నియోజకవర్గ స్థాయిల నుండి వచ్చిన ప్రతి సమస్యను జిల్లా స్థాయిలో పరిష్కరించే దిశగా చర్యలు చేపడతారు. ఇక్కడ పరిష్కారం కాని సమస్యలను రాష్ట్ర స్థాయికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరిని కలిసి వారి సంతృప్తి స్థాయిని తెలుసుకోవడం, వారు తెలిపిన సమస్యలను అధిష్ఠానానికి వివరించి పరిష్కరించడం జరుగుతుందన్నారు.. ఇందులో భాగంగా ఎమ్మెల్యేలు అందజేసిన నియోజకవర్గాల వారీగా తీర్మానాలను రాష్ట్ర పార్టీ కార్యాలయానికి పంపుతామన్నారు.

**విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ మాట్లాడుతూ...** పార్టీ భవిష్యత్తులో ఏ విధంగా ముందుకు వెళ్లాలి మరియు రాబోయే రెండు, మూడు నెలల్లో చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి చర్చించడానికి ఈ సమావేశం ఏర్పాటైందని ప్రధానంగా S.I.R సంబంధించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం, రెండవది 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం గురించి అని, ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో గత రెండేళ్లలో పార్టీ తరపున చేసిన మంచి పనులను, కార్యక్రమాలను ప్రతి ఇంటికీ వెళ్లి వివరించడం. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా అడిగి తెలుసుకుని, వాటిని నోట్ చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనారిటీల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**●కనిమా మసీదు అభివృద్ధికి రూ.15 లక్షలతో పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): ముస్లిం మైనారిటీల సంక్షేమం, మతపరమైన ప్రదేశాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. స్థానిక నారాయణపురంలోని కనిమా మసీదు అభివృద్ధి కోసం తన భవాని చారిటబుల్ ట్రస్ట్ తరపున రూ.15 లక్షలు అందజేసి, ఆ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులను ప్రముఖ మైనారిటీ నాయకులు మహ్మద్ అబ్దుల్లా (ఆపిల్), మసీదు కమిటీ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ముస్లిం మైనారిటీలకు ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేస్తున్నామని తెలిపారు. మతాలకు అతీతంగా ప్రతి వర్గం అభివృద్ధే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ముస్లిం సోదరుల ప్రార్థనలు, సామాజిక కార్యక్రమాలకు మెరుగైన వసతులు కల్పించాలనే ఉద్దేశంతో నగరంలోని పలు మసీదుల అభివృద్ధికి సహకారం అందిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే తాడితోట మసీదు వద్ద రూ.12 లక్షలతో షెడ్డు నిర్మాణం చేపట్టామని, 43వ డివిజన్‌లోని అయేషా మసీదు వద్ద రూ.15 లక్షలతో షెడ్డు ఏర్పాటు చేశామని తెలిపారు. అలాగే 4వ డివిజన్‌లోని బిలాల్ మసీదు పునర్నిర్మాణానికి కూడా లక్ష ఆర్థిక సహాయం అందించినట్లు గుర్తు చేశారు. కనిమా మసీదు అభివృద్ధి పనులు పూర్తయితే భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.

# అది వైసీపీ కాపు సభ కాదు... రాజకీయ నిరుద్యోగుల ఆర్తనాద సభ

**● మండిపడ్డ టీడీపీ రాజ్యసభ సభ్యుడు సానా సతీష్‌బాబు**



కాకినాడ (చైతన్యరథం): జిల్లాలో ఇటీవల వైసీపీ కాపు నేతలు నిర్వహించిన సభ కాపుల ఆత్మీయ సమావేశం కాదని, అది పూర్తిగా రాజకీయ నిరుద్యోగుల ఆర్తనాద సభేనని టీడీపీ రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు విమర్శించారు. కాపులపై ప్రేమతో కాకుండా రాజకీయ లబ్ధి కోసం వైసీపీ నేతలు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. రాష్ట్ర సచివాలయంలో మంగళవారం నిర్వహించిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ..ఎన్నికల ముందు జగన్ మోహన్ రెడ్డి కాకినాడ జిల్లాలో "కాపులకు రిజర్వేషన్లు అవసరం లేదు" అని జగన్ మోహన్ రెడ్డి బహిరంగంగా ప్రకటించినప్పుడు వైసీపీ నేతలు మౌనం ఎందుకు వహించారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 2014-19 చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కాపులకు ఇచ్చిన 5 శాతం EWS రిజర్వేషన్‌ను జగన్ మోహన్‌రెడ్డి రద్దు చేసినప్పుడు ఇదే కాపు నాయకులు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. 2014-19 మధ్య ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా 27 కాపు భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టి, 80 శాతం పనులు పూర్తి చేశారని గుర్తు చేశారు. మిగిలిన పనులను వైసీపీ ప్రభుత్వం నిలిపివేసినప్పుడు ఇప్పుడు కాపుల పేరుతో మాట్లాడుతున్న నాయకులు ఏమి చేశారని ప్రశ్నించారు. వైసీపీకి తెలిసింది కేవలం కుల రాజకీయాలేనని సానా సతీష్ బాబు మండిపడ్డారు. ఎక్కడైనా మరణం జరిగితే అక్కడికి వెళ్లి మృతుడి కులం ఏంటో తెలుసుకుని దానిపై రాజకీయాలు చేయడం వైసీపీకి అలవాటైందని విమర్శించారు. ఇటీవల జరిగిన లాకప్ డెత్ ఘటనను కూడా వైసీపీ నేతలు కుల రాజకీయాలకు వాడుకునేందుకు ప్రయత్నించారని ఆరోపించారు.

## జోగి రమేష్‌పై టీడీపీ రాష్ట్ర కార్యదర్శి అంకెయ్ ఇందిరా ప్రియదర్శిని ఫైర్

"జోగి రమేష్ నువ్వు భారతీయుడు సినిమాలో కమలహాసన్ కాదు. వైసీపీ ప్రభుత్వంలో మీరు ఎన్ని కొండలు కొల్లగొట్టారో అందరికీ తెలుసు." అని ఇరిగేషన్ డెవలప్మెంట్ డైరెక్టర్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి అంకెమ్ ఇందిరా ప్రియదర్శిని విమర్శించారు. జి.కొండూరులో ఆమె మంగళవారం మీడియాతో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ఇళ్లస్థలాల స్థలాలకు మెరకల పేరుతో సహజ వనరులు ఎన్ని దోచుకున్నారో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. అప్పట్లో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు ఎమ్మెల్యేగా వున్నారు. మరి అప్పట్లో ఈ దోపిడీ గురించి ఎందుకు ప్రశ్నించలేదు. అప్పట్లో మీరు గృహ నిర్మాణ శాఖ మంత్రి కాబట్టి, మీరు ఈ దోపిడీకి ప్రధాన సూత్రధారి కాబట్టి, మీరు దోచుకున్నారు కాబట్టే బయటకు రాలేదా? అని ప్రశ్నించారు. వైసీపీ దొంగల పార్టీ కాబట్టి ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ధైర్యంగా బయటకు వచ్చి తెలుగుదేశం పార్టీ నుంచి కూటమి మద్దతుతో గెలిచారు. పెడన నియోజకవర్గంలో ఇసుక, మట్టి, ఇతరత్రా మాఫియాలనుంచి జోగి రమేష్ ఎంత దోచుకున్నాడో అక్కడి ప్రజలందరికీ తెలుసు అని అన్నారు.

## ఇబ్రహీంపట్నం ప్రెస్ క్లబ్ 6వ వార్షికోత్సవ వేడుకలు

**●ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు**



మైలవరం (చైతన్యరథం): ఇబ్రహీంపట్నం ప్రెస్ క్లబ్ 6వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వర్ణ కన్వెన్షన్ హాల్‌లో శ్రీకర హాస్పిటల్స్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని మైలవరం ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత వెంకట కృష్ణప్రసాదు ప్రారంభించారు. కేకును కట్ చేశారు. ఎమ్మెల్యేని జర్నలిస్టులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ... ప్రజాస్వామ్య వ్యవస్థలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. సమాజంలో జరుగుతున్న పరిణామాలను ప్రజలకు చేరవేయడంతో పాటు ప్రజా సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడంలో మీడియా చేస్తున్న సేవలు అమూల్యమైనవని కొనియాడారు. నిష్పాక్షికంగా వార్తలను అందిస్తూ ప్రజలకు మార్గదర్శకులుగా నిలుస్తున్న జర్నలిస్టులకు సమాజం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం ప్రెస్ క్లబ్ ఆరు సంవత్సరాలుగా జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేయడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం గొప్ప విషయమని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**● అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు**



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ దీనూ రోడ్డు నందు జూన్ 26 అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని యువతలో, విద్యార్థుల్లో మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో శారద కళాశాల విద్యార్థులు, కళాశాల యాజమాన్యంతో కలిసి ప్రత్యేక అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరుకావడం ఎంతో సంతోషకరమని నవజీవన్ బాలభవన్ సమస్త డైరెక్టర్ తంబి తెలిపారు. ఈ సందర్భంగా బొండా ఉమ మాట్లాడుతూ... మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ శాఖ, ఈగల్ (EAGLE) విభాగం సంయుక్తంగా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని అన్నారు. మన సమాజంలో ఎవరైనా మాదక ద్రవ్యాల వినియోగం లేదా విక్రయాలకు పాల్పడుతున్నట్లు గమనిస్తే వెంటనే ఈగల్ విభాగం టోల్ ఫ్రీ నంబర్ 1972 కు సమాచారం అందించాలని కోరారు. మాదక ద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేయడమే కాకుండా కుటుంబ వ్యవస్థను, సమాజాన్ని కూడా దెబ్బతీస్తాయని పేర్కొన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ఈ అవగాహన ర్యాలీలో శారద కళాశాల యాజమాన్యం, విద్యార్థులు, ఈగల్ విభాగం అధికారులు, పోలీస్ శాఖ సిబ్బంది, నవజీవన్ బాలభవన్ సమస్త ప్రోగ్రామ్ మేనేజర్ శేఖర్ సిబ్బంది మరియు పలువురు సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల సాకారం దిశగా అడుగులు

**●గృహాల పునర్నిర్మాణ పనులకు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శ్రీకారం**

నందిగామ (చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో శిథిలావస్థకు చేరిన టిడ్కో ఇళ్లకు పునర్జీవం కల్పిస్తూ... కార్పొరేట్ స్థాయి సౌకర్యాలతో పేదలకు నాణ్యమైన గృహాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వ్యాఖ్యానించారు. మంగళవారం ఎల్ అండ్ టీ సంస్థ ప్రతినిధులు, మున్సిపల్ సిబ్బందితో కలిసి కొబ్బరికాయ కొట్టి శు భారంభం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, సామాన్యులు కూడా కార్పొరేట్ స్థాయి నివాస సౌకర్యాలు పొందాలనే లక్ష్యంతో గతంలో టిడ్కో గృహాల నిర్మాణం చేపట్టినప్పటికీ, గత వైసీపీ ప్రభుత్వ కక్షపూరిత నిర్ణయాలు, నిర్లక్ష్య ధోరణి కారణంగా ఈ గృహాలు శిథిలావస్థకు చేరుకున్నాయని విమర్శించారు. పేదలకు అందాల్సిన ఇళ్లను రాజకీయ కారణాలతో నిలిపివేయడం వల్ల వేలాది కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొన్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా తీసుకుని టిడ్కో గృహాల నిర్మాణాన్ని వేగవంతం చేస్తోందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వెల్లడించారు.

## రెవిన్యూ సమస్యలను పరిష్కరించండి... మంత్రిని కోరిన చీఫ్ విప్ జీవీ



వినుకొండ (చైతన్యరథం): ప్రజల నుండి వస్తున్న రెవిన్యూ సంస్థలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను ప్రభుత్వ చీఫ్ జీవీ ఆంజనేయులు కోరారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలోని రెవెన్యూ మంత్రి ఛాంబర్‌లో చీఫ్ విప్ జీవీ మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుండి వస్తున్న రెవిన్యూ సంస్థలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ప్రభుత్వ నిషేధిత జాబితా (22-ఎ) నుండి భూములను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని విన్నవించారు. ప్రభుత్వం నిషేధిత జాబితా నుండి భూములు తొలగింపులో జాప్యం జరుగుతుందని, దీనివలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అలాగే రీ సర్వేలో కొన్ని లోపాలు చోటు చేసుకోవడం వలన భూమి హక్కు దారులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. హౌస్ బోల్డ్ సర్వేలో చేర్పులు తొలగింపులకు అనుమతి ఇవ్వాలని, వినుకొండ నియోజకవర్గంలోని నూజెండ్ల, బొల్లాపల్లి మండల తాసిల్దార్ కార్యాలయాలను నిర్మించాలని చీఫ్ విప్ జీవీ విన్నవించారు. మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పందిస్తూ రెవిన్యూ లో ప్రధానంగా ఉన్న సమస్యలను తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రభుత్వం నిషేధిత జాబితాలో భూముల తొలగింపు, రీ సర్వే పారదర్శకంగా జరుగుతుందని, జరిగిన చిన్న చిన్న లోపాలను సరిచేస్తున్నామని తెలిపారు. నూజెండ్ల, బొల్లాపల్లి మండల తాసిల్దార్ కార్యాలయాల నిర్మాణాలకు త్వరలో నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు.

## సుజనా ఫౌండేషన్ సహకారంతో పెనుగంచిప్రోలులో ఉచిత మెడికల్ క్యాంపు

**●రిబ్బన్ కట్ చేసి మెడికల్ క్యాంపును ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్**



జగ్గయ్యపేట (చైతన్యరథం): ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను చేరువ చేయాలనే లక్ష్యంతో సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భారీ ఉచిత మెడికల్ క్యాంపును శాసనసభ్యులు ఁ తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ సోమవారం పెనుగంచిప్రోలు పాత సినిమా హాల్ సెంటర్‌లోని ఆర్.కే. ఫంక్షన్ హాల్‌లో రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపులో ఏర్పాటు చేసిన వివిధ వైద్య విభాగాలను పరిశీలించి, వైద్య బృందం అందిస్తున్న సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలు, పరీక్షల నిర్వహణ విధానం, వైద్య నిపుణుల సేవలపై వైద్యులతో చర్చించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో ప్రజలకు ECG, X-Ray, 2D Echo, రక్త పరీక్షలు, కంటి పరీక్షలు, సాధారణ ఆరోగ్య పరీక్షలు తదితర సేవలను పూర్తిగా ఉచితంగా అందిస్తున్నారు. అలాగే అవసరమైన వారికి వైద్య నిపుణుల సూచనలు, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పిస్తున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడానికి ఈ క్యాంపు మంచి అవకాశంగా నిలుస్తోంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ... పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం ప్రభుత్వ ప్రాధాన్యత అని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలు చిన్న చిన్న ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ముందస్తుగా పరీక్షలు చేయించుకోవడం ద్వారా పెద్ద వ్యాధులను నివారించవచ్చని పేర్కొన్నారు. సుజనా ఫౌండేషన్ వ్యవస్థాపకులు సుజనా చౌదరి సామాజిక బాధ్యతతో సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని ఎమ్మెల్యే అన్నారు.

## గుంటూరులో మహిళా గ్రీవెన్స్ చేపట్టిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యురాలు గళ్ళా మాధవి మహిళా గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించి మహిళలు, ప్రజల నుంచి వచ్చిన అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా వ్యక్తిగత సమస్యలు, సంక్షేమ పథకాల అమలు, ఉద్యోగ అవకాశాలు, మౌలిక వసతుల సమస్యలకు సంబంధించిన పలు వినతిపత్రాలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. నగరానికి చెందిన పలువురు ఇచ్చిన అర్జీల్లో అధిక భాగం పెన్షన్, ఫీజు రీయింబర్స్‌మెంట్, తల్లికి వందనం వంటి వాటిపై ఎక్కువ భాగం అర్జీలు ఇచ్చారు. మరోవైపు నగరంలోని పలు డివిజన్లలో పేరుపోయిన డ్రైనేజీ సమస్యలు, తాగునీటి ఇబ్బందులపై వినతులు అందజేశారు. ప్రజలు అందజేసిన ప్రతి అర్జీని పరిశీలించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి, సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని, ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## రేషన్ బియ్యం అక్రమ రవాణా యత్నం భగ్నం

**●బొలెరో వాహనాన్ని పట్టించి పోలీసులకు అప్పగించిన టీడీపీ నేతలను అభినందించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి**



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు నగరంలోని నల్లకుంట 8వ లైన్‌లో ఉన్న షాప్ నెంబర్ 0726230 (కావూరి మీరావలి) రేషన్ షాప్ నుంచి 100కు పైగా బస్తాల రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలించేందుకు సిద్ధంగా ఉంచిన బొలెరో వాహనం (AP39 WG 9324)ను స్థానిక టీడీపీ నేతలు చాకచక్యంగా పట్టుకొని పోలీసులకు అప్పగించారు. అర్ధరాత్రి సుమారు 2 గంటల సమయంలో రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతోందని తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నేత జొన్నకూటి శ్రీను, తండు అమృతరావు, టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్, కళ్ళే హరీష్‌తో పాటు వెల్దుర్ల వాసులు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవికి సమాచారం అందించారు. వెంటనే వాహనాన్ని అడ్డుకోవాలని ఆదేశించారు. అప్రమత్తమైన వారు సంఘటన స్థలానికి చేరుకుని అక్రమ రవాణాకు సిద్ధంగా ఉన్న వాహనాన్ని గుర్తించి పట్టుకొని పోలీసులకు అప్పగించారు. ఈ సందర్భంగా స్పందించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి, రేషన్ బియ్యం అక్రమ రవాణాను అడ్డుకొని ప్రభుత్వ ఆస్తిని కాపాడిన పార్టీ నేతలను ప్రత్యేకంగా అభినందించారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలించడం ఏమాత్రం సహించబోమని స్పష్టం చేశారు.

# కేవలం విద్యతోనే సమానత్వం, గౌరవం లభిస్తాయి

**●పవన్ కళ్యాణ్ ఆలోచన, మా ఆలోచన ఒకటే**

**●మేము కక్ష సాధింపులు చేయాలనుకుంటే మీరు వ్యాపారాలు చేయలేరు : ఏపీ వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్ అబ్దుల్ అజీజ్**



నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరు పరమేశ్వరి నగర్ నందు గల వక్ఫ్ భూమి నందు నిర్మిస్తున్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణ పనులను ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, రాష్ట్ర వక్ఫ్ బోర్డు సభ్యులు, వక్ఫ్ సీఈఓ పరిశీలించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, 20 కోట్లు సిఎస్ఆర్ నిధులతో కార్పొరేట్ స్థాయి స్కూల్‌ను నిర్మిస్తున్నామని, వచ్చే ఏడాదికి అందుబాటులోకి తేవాలని శరవేగంగా, పనులు జరుగుతున్నాయని తెలిపారు. తనకు అన్ని జిల్లాల నుంచి స్థలాలు కేటాయించాలని ఫోన్లు చేస్తున్నారని స్థలాలు కేటాయిస్తే తాము కూడా స్కూళ్లు నిర్మిస్తామని ముందుకు వస్తున్నారు అని అన్నారు. తాలేం ఏ హునర్ తో 250 మంది విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందిస్తున్నామని, కేవలం చదువుతూనే సమానత్వం గౌరవం దొరుకుతాయని అన్నారు. వక్ఫ్ భూములు నిరుపయోగంగా ఉంటే ఆక్రమణకు గురవుతున్నాయని, ఆస్తులను నిరుపయోగంగా ఉంచకుండా ఉపయోగంలోకి తీసుకుని వచ్చి ఆదాయాన్ని పెంచుతామని తెలిపారు. స్కూల్ నిర్మాణానికి సహకరించిన మంత్రి నారాయణ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డికు కృతజ్ఞతలు తెలిపారు.

**కృష్ణ చైతన్య విద్యాసంస్థల వివాదంపై స్పందించిన అబ్దుల్ అజీజ్**

నెల్లూరులో ఉన్న కాలేజీలు మాత్రమే రైడ్ చేయలేదని, వెడత వారం భీమవరంలో నారాయణ కాలేజీని కూడా రైడ్ చేశారని అన్నారు. రూల్స్ పాటిస్తే అంత భయం ఎందుకని అన్నారు. మంత్రి నారాయణ స్వభావం కక్ష సాధింపులు చేసే స్వభావం కాదని, కక్ష సాధింపులు చేస్తూ మీరెవరు వ్యాపారాలు చేయలేరని హెచ్చరించారు. ప్రతిపక్షంలో మమ్మల్ని ఎందుకు కష్టాలు పెట్టారని అన్నారు. ప్రతి విషయంలో నేను ఉన్నాను ముందుకు వచ్చినప్పుడు మిస్టర్ క్లీన్ గా ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. తమ పై రాజకీయ బురద వేయొద్దని, మీ పై ఉన్న బురద కడుక్కోవాలని అన్నారు.

**ఏఎస్ పేట దర్గా విషయంపై స్పందన**

ఎస్ పేట సజ్జాద హాఫీజ్ పాషా బోర్డుకు వ్యతిరేకంగా 32 కేసులు వేశారని అన్నారు.సజ్జాద పనులు సరిగ్గా చేయడం లేదని అతనికి నోటీసులు ఇచ్చామని పేర్కొన్నారు. గతంలోనే అతనిని మతవల్లిగా తొలగించామని తెలిపారు. పవన్ కళ్యాణ్ ఆలోచనే తమ ఆలోచన కూడా అని వివరించారు. ఎంక్వయిరీ పూర్తికాకుండా చర్యలు బహిర్గతం చేయలేమని, వెరీ పూర్తయ్యాక అతని మీద ఖచ్చితంగా చర్యలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు సభ్యులు అక్రమ్, ఖాజా, ఇస్మాయిల్ బేగ్, బెపారి జాకీర్ అహ్మద్ సీఈవో యాకూబ్ ఖాజీ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్త కుటుంబానికి రూ.5 లక్షల భీమా పరిహారం



కావలి (చైతన్యరథం): కార్యకర్తలకు టీడీపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందనే విషయం ఇప్పటికే అనేకసార్లు రుజువైందని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. మంగళవారం కావలి పట్టణం 9వ వార్డుకు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త చెబ్రోలు పురుషోత్తమరావు కుటుంబానికి తెలుగుదేశంపార్టీ ప్రమాద భీమా పథకం కింద రూ.5,00,000 క్లెయిమ్ మంజూరైంది. చెబ్రోలు పురుషోత్తమరావు పార్టీకి విశేష సేవలు అందించారు. పార్టీ కష్టకాలంలో అంకితభావంతో పనిచేసి, పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేశారు. మంగళవారం కావలి ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి చేతుల మీదుగా నామినీ అయిన ఆయన భార్య చెబ్రోలు ఊర్మిళకి ప్రమాద భీమా క్లెయిమ్ పత్రాలు అందజేశారు. కార్యకర్తల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ, వారి కుటుంబాలకు భరోసా కల్పించే కార్యక్రమాలను నిరంతరం అమలు చేస్తోందన్నారు. కావలి నియోజకవర్గంలో ఇప్పటి వరకు వివిధ ప్రమాదాలలో మరణించిన 11 మంది పార్టీ సభ్యుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున మొత్తం రూ.55 లక్షల ప్రమాద భీమా సహాయం అందజేయడం జరిగిందని వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు మరింత వేగవంతం చేయండి : ఎమ్మెల్యే నసీర్



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేసుకునేందుకు పక్కా ప్రణాళికలతో ముందుకు వెళుతున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే అసెంబ్లీ మైనార్టీ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. స్థానిక 13వ డివిజన్లో చేపట్టిన అభివృద్ధి పనులను మంగళవారం ఉదయం ఎమ్మెల్యే నసీర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్థానికంగా చేపట్టిన ట్రైన్ల నిర్మాణం డ్రైన్లు రోడ్లు, పైపులైన్ల నిర్మాణం శానిటేషన్ అంశాలపై స్థానికులు అడిగి తెలుసుకున్నారు అనంతరం ఇప్పటికే జరుగుతున్న అభివృద్ధి పనులపై కాంట్రాక్టర్‌తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పనుల నిర్వహణలో ఎలాంటి అలసత్వం వహించవద్దని సూచించారు. వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో పనులు మరింత వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. పనుల నిర్వహణలో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాల్సిందేనని స్పష్టం చేశారు. వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో అభివృద్ధి పనులను మరింత వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఇప్పటికే పూర్తయిన డ్రెయిన్లపై మురుగునీటి ప్రవాహానికి ఇబ్బందులు లేకుండా చూడాలని, దీనికి ప్రజలు సహకరించాలని ఎమ్మెల్యే నసీర్ కోరారు. కాలువలలో ఎలాంటి అడ్డంకులు లేనప్పుడే నీటి ప్రవాహం సక్రమంగా ఉంటుందన్నారు. మురుగు నిలవలు ఎక్కడ కనిపించినా సహించబోమని హెచ్చరించారు. వీధుల్లో శానిటేషన్‌పై అశ్రద్ధ వహించవద్దని సూచించారు. కాలువల్లో సిల్ట్ తీత ఎప్పటికప్పుడు చేపట్టాలన్నారు. అనంతరం స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

**తూర్పులో రెండేళ్ల పాలనపై సభ నేడు**

గుంటూరు తూర్పు నియోజకవర్గంలో రెండేళ్ల కాలంలో చేపట్టినవిజయాలపై నేడు కాకాని రోడ్డులోని ఏఎస్ కన్వెన్షన్ హాల్లో ప్రత్యేక సభ నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే నసీర్ తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలోని వైఫల్యాలను అధిగమిస్తూ ప్రజల ఆశీర్వాదంతో పగ్గాలు చేపట్టిన కూటమి ప్రభుత్వం కేవలం రెండేళ్ల కాలంలోనే కనీవినీ ఎరుగని ప్రగతి సాధించిందని తెలిపారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో నందివెలుగు బ్రిడ్జి నిర్మాణం, బీసీ వెల్ఫేర్ హాస్టల్, రోడ్లు, కాలువలు, మంచినీటి సరఫరా, ఆట స్థలాల నిర్మాణం ఇలా అనేక అభివృద్ధి పనులను చేపట్టామన్నారు. కేవలం అభివృద్ధి కాకుండా ప్రజల సంక్షేమానికి ప్రథమ ప్రాధాన్యత ఇచ్చామని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వంలో రెండేళ్ల కాలంలో చేసిన ప్రగతి స్ఫూర్తితో మరో మూడేళ్లు నియోజకవర్గాన్ని నంబర్ వన్‌గా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# ఇరవై ఏళ్లను దృష్టిలో పెట్టుకుని మాస్టర్ ప్లాన్ రూపకల్పన

**●స్టేక్ హోల్డర్ సమావేశంలో అధికారులకు నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి సూచన**



నెల్లూరు (చైతన్యరథం): రాబోయే 20 ఏళ్ళను దృష్టిలో పెట్టుకుని నుడా ఆధ్వర్యంలో అన్ని ప్రాంతాలలో అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తయారు చేస్తున్నట్లు నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ఆర్వీ అసోసియేట్ ఆధ్వర్యంలో స్టేక్ హోల్డర్ మీటింగ్ జరిగింది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వైస్ చైర్మన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 2200 కిలోమీటర్ల విస్తీర్ణానికి మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నట్లు నుడా చైర్మన్ దృష్టికి అధికారులు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా నుడా చైర్మన్ మాట్లాడుతూ.. తొలిదశలో మూడు మండలాలకు మాస్టర్ ప్లాన్‌ను సిద్ధం చేయ్యాలనుకుంటున్నామన్నారు. స్థానిక ఎమ్మెల్యేల సూచనలు సలహాలు తీసుకొని ఫైనల్ ప్లాన్ ను రూపొందిస్తామన్నారు. మాస్టర్ ప్లాన్‌లో భాగంగా రహదారులు పరిరక్షించాల్సిన ప్రాంతాలు జల వనరులు నివాస ప్రాంతాలు వాణిజ్య మరియు వ్యాపార ప్రాంతాలకు సంబంధించిన మ్యాప్‌ను రూపొందించామన్నారు. భవిష్యత్తులో పెరిగే జనాభాను వారి వసతులను దృష్టిలో పెట్టుకుని మాస్టర్ ప్లాన్ రూపొందించామని వెల్లడించారు. మాస్టర్ ప్లాన్ పరిధిలోకి వచ్చే ప్రాంతాలలో ముఖ్యమైన అభివృద్ధి ప్రాజెక్టులు స్థానిక అధికారులు తమ దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. నెల్లూరు రూరల్ తో పాటు బుచ్చిరెడ్డిపాలెం కావలి మండలాలపై ప్రధాన దృష్టి పెట్టామన్నారు. ఈ సమావేశంలో నుడా అధికారులు పాల్గొన్నారు.

# విలేజ్ హెల్త్ క్లినిక్, బస్ షెల్టర్లను ప్రారంభించిన టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి



నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని కందమూరు గ్రామంలో 44 లక్షల రూపాయలతో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్, బస్ షెల్టర్ మరియు కమ్యూనిటీ షెల్టర్లను తెలుగుదేశం పార్టీ రూరల్ మండలం మహిళా అధ్యక్షురాలు నంబూరు వెంకటరమణమ్మ, టీడీపీ నాయకురాలు అంబూరు అన్నపూర్ణమ్మలతో కలిసి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో కందమూరు గ్రామ అభివృద్ధికి రూ.5 కోట్ల 34లక్షలు కేటాయించామని తెలిపారు. ప్రజల సూచనలు, సలహాల మేరకే నెల్లూరు రూరల్‌లో అభివృద్ధి పనులు సాగుతున్నాయని, ఇంత మంచి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి మీ అందరి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి వ్యాఖ్యానించారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమి పార్టీల అభ్యర్థులను ఆశీర్వదించండి, నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో మరింత అభివృద్ధి చేసుకునేందుకు అందరం కలిసి కృషి చేస్తామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలిపారు.

# మహిళా సాధికారిత టీడీపీ లక్ష్యం

**● అనుక్షణం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న నాయకుడు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ నాయుడు**



చిత్తూరు (చైతన్యరథం): చిత్తూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ నాయుడు ఆదేశాల మేరకు చిత్తూరు పరిశీలకులు పూరిమిట్ల కుమారి, చిత్తూరు నియోజవర్గం, మహిళలతో మమేకమై, పార్టీని పటిష్టం చేయాలని, మహిళ అభివృద్ధి ధ్యేయంగా, పార్టీ చేస్తున్న సేవలను వివరించి, నగరంలో ప్రతి వార్డులో పర్యటించి... సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. సమస్యల పరిష్కారానికి, 4వ వార్డులో కట్టమంచి వార్డులో జరిగిన సమావేశంలో, అభివృద్ధి, గురించి పార్టీ చేసిన సేవలను, మహిళల అభివృద్ధి, సాధికారిత, డ్వాక్రా సంఘాలు ద్వారా రుణాలు, మంజూరు మహిళలకు రాజకీయంగా 33 శాతం రిజర్వేషన్, మహిళలకు సమాన ఆస్తి హక్కు కల్పించిన ఏకైక పార్టీ టీడీపీ అని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి పథకాలు, సూపర్ సిక్స్ పథకాలు ద్వారా తల్లికి వందనం, శ్రీ శక్తి, ఉచిత బస్ సౌకర్యం, 3 గ్యాస్ సిలెండర్‌లతో పాటు చిత్తూరు నగరంలో వివిధ వార్డుల్లో చేపట్టిన అభివృద్ధి, సేవలను ప్రతి వారికీ అందించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే తన సొంత నిధులతో అనేక అభివృద్ధి పనులు చేపడుతూ... నిరుద్యోగులకు జాబ్ మేళా, ఉద్యోగ, ఉపాధి, పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం, మందిరాలు, మసీదులు, నిర్మాణాలు చేపట్టామన్నారు.

## సీఎం పర్యటనను విజయవంతం చేయాలి



మంత్రాలయం (చైతన్యరథం): సీఎం పర్యటన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ఎన్.రాఘవేంద్రరెడ్డి, జోనల్ ఇన్‌ఛార్జ్ శ్రీనివాసరెడ్డితో కలిసి పరిశీలించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటనను చారిత్రాత్మకంగా విజయవంతం చేసేందుకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. సభకు భారీ సంఖ్యలో రైతులు, మహిళలు, యువత, పార్టీ శ్రేణులు తరలిరానున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలని పలువురు అధికారులకు సూచించారు. ఎలాంటి అవాంఛనీయమైన ఘటనలు చోటుచేసుకోకుండా చూడాలని, భద్రత చర్యలు పటిష్టంగా చేపట్టాలన్నారు. సభకు తరలి వచ్చేవారికి త్రాగునీరు, మజ్జిగ వంటి వసతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి - సంక్షేమం రెండు కళ్ళతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్తున్న కూటమి ప్రభుత్వం

● శింగనమల నియోజకవర్గ పరిశీలకులు ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి



శింగనమల (చైతన్యరథం): అభివృద్ధి- సంక్షేమం రెండు కళ్ళతో రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వం ముందుకు తీసుకువెళ్తుందని నియోజకవర్గ టీడీపీ పరిశీలకుడు, ఏపీ సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి వ్యాఖ్యానించారు. మంగళవారం కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలన పూర్తియిన సందర్భంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి సారధ్యంలో ఆంధ్రరాష్ట్రాన్ని అభివృద్ధి - సంక్షేమం రెండు కళ్ళతో... కులం, మతం, ప్రాంతం అనే భేదం లేకుండా లబ్ధిదారులకు అందిస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు కట్టుబడి కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, అదేవిధంగా సార్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పిస్తూ... బీఎల్ఏలు జాగ్రత్తలు వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.పి అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే బండారు శ్రావణి, అనంతపురం పార్లమెంట్ అధ్యక్షుడు పూల నాగరాజు, ఆలం నరసానాయుడు, కేశవరెడ్డి కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కడప ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజాదర్బార్

●ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి, టీడీపీ జోనల్ కో ఆర్డినేటర్ ఆర్. శ్రీనివాసరెడ్డి



కడప (చైతన్యరథం): కడప నగరంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ విప్ కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి మంగళవారం టీడీపీ జోనల్ కో-ఆర్డినేటర్ రెడ్డెప్పగారి శ్రీనివాస రెడ్డితో కలిసి ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన అర్జీలను స్వీకరించి, వాటిని పరిశీలించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి, అర్జీలపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు, వారి సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపేందుకు కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే మాధవి, ఆర్. శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## వైసీపీ పాలనలో పర్యాటక రంగం నిర్వీర్యం

అమరావతి (చైతన్యరథం): పర్యాటక ప్రదేశాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ ఏపీ టూరిజాన్ని కొత్త పుంతలు తొక్కిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ వెల్లడించారు. కూటమి ప్రభుత్వ విధానాలతో పర్యాటక రంగంలో రూ.20 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. మంగళవారం రాజధాని అమరావతిలో ఆయన మాట్లాడుతూ.. గత ఐదేళ్ల గొడ్డలి పార్టీ పాలనలో టూరిజం రంగం నిర్వీర్యం అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజావేదికను కూల్చేసి విధ్వంస పాలనకు వైఎస్ జగన్ శ్రీకారం చుట్టారని మండిపడ్డారు. రోజుకు రూ.2 లక్షల ఆదాయం తెచ్చే రుషి కొండ పర్యాటక కేంద్రాన్ని ధ్వంసం చేశారని నూకసాని బాలాజీ చెప్పారు.

# రాయలసీమ బంగారు కొండ...

●కరువు నెలపై బంగారు పంట... జొన్నగిరిలో తొలి ప్రైవేట్ బంగారు గని గుర్తింపు

●1500 ఎకరాల్లో 50 టన్నుల బంగారం వెలికి తీసేందుకు రంగం సిద్ధం

● నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ప్రారంభం

కరవు సీమ రాయలసీమలో బంగారు పంటలు పండనున్నాయి. దేశంలోనే తొలి ప్రైవేట్ బంగారు గనిగా పేరొందిన.. జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్స్ బంగారం ఉత్పత్తికి సిద్ధమైంది. సీఎం చంద్రబాబునాయుడు చేతుల మీదుగా బుధవారం జొన్నగిరి బంగారు గనులు ప్రారంభం కానున్నాయి. కర్నూలు జిల్లా జొన్నగిరితో పాటుగా మరికొన్నిచోట్ల బంగారు నిక్షేపాలను గుర్తించిన నేపథ్యంలో రాబోయే రోజులలో దేశంలోనే అతిపెద్ద బంగారం సరఫరాదారుగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తుందని అధికారుల అంచనా. ఇక జొన్నగిరిలో సుమారుగా 50 టన్నుల బంగారు నిక్షేపాలు ఉన్నట్లు ఏపీ గనుల శాఖ అంచనా వేస్తోంది. జొన్నగిరితో పాటుగా రామగిరి, జవ్వాకుల, చిగురుకుంట బిస్సాతం ప్రాంతాలలో బంగారు నిక్షేపాలను గుర్తించినట్లు ఏపీ గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముకేష్ కుమార్ మీనా చెప్పున్నారు.


**1500 ఎకరాల్లో జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్స్**

జొన్నగిరిలో 1500 ఎకరాలను బంగారు గనుల తవ్వకం కోసం పదేళ్ల కిందటే ఏపీ ప్రభుత్వం కేటాయించింది. అయితే కేటాయించిన భూమిలో ఇప్పటివరకు కేవలం 500 ఎకరాల పరిధిలో మాత్రమే బంగారం అన్వేషణ కోసం చర్యలు చేపట్టారు. ఈ 500 ఎకరాలలో 13 టన్నుల వరకు బంగారం ఉండే అవకాశం ఉందని అధికారుల అంచనా. మిగతా వేయి ఎకరాల్లో బంగారాన్ని అన్వేషించే పనులను తర్వాతి దశలో చేపట్టనున్నారు. ఈ మొత్తం ప్రక్రియ పూర్తి అయితే.. 1500 ఎకరాలలో నిక్షిప్తమైన 50 టన్నుల బంగారాన్ని వెలికి తీయనున్నారు.

**గోల్డ్ మైనింగ్ .. ప్రభుత్వాన్ని కాదని ప్రైవేటుకు ఎందుకు..?**

బంగారు గనుల తవ్వకానికి భారీ పెట్టుబడి, ప్రత్యేక నైపుణ్యం అవసరం ఉంటుంది. అందుకే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టెండర్ల ప్రక్రియ ద్వారా ప్రైవేట్ సంస్థలకు ఈ బాధ్యతలను అప్పగించింది. అలాగే గత కొన్నేళ్లుగా బంగారం వెలికితీతతో గణనీయమైన తగ్గుదల ఉన్నట్లు ముకేష్ కుమార్ మీనా చెప్పున్నారు. గతంలో ఒక టన్ను మట్టి నుంచి సుమారు మూడు గ్రాముల బంగారం లభించేది.. ప్రస్తుతం ఆ రేటు టన్నుకు ఒక గ్రాముకు పడిపోయిందంటున్నారు. ఒక టన్ను మట్టి నుంచి లభించే బంగారం పరిమాణం 0.8 గ్రాముల కంటే తక్కువకు పడిపోతే, మైనింగ్ కార్యకలాపాలు లాభదాయకం కాకుండా పోతాయని ముఖేష్ కుమార మీనా వివరించారు.

ఇక జొన్నగిరి ప్రాజెక్టును జియోమైసూర్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహించనుంది. ఇందుకోసం 405 కోట్లకు పైగా పెట్టుబడి పెట్టింది. జొన్నగిరి మైన్ ద్వారా సుమారుగా 700 మందికి ఉపాధి దొరుకుతుందని అంచనా. వీరిలో 80 శాతం మంది మన రాష్ట్రానికే చెందిన వారు ఉండనున్నారు. జొన్నగిరి బంగారు గనుల నుంచి 2026-27 ఆర్థిక సంవత్సరంలో 400 కేజీల బంగారాన్ని ఉత్పత్తి చేస్తారు. ఆ తర్వాతి ఏడాది ఉత్పత్తి సామర్థ్యాన్ని 1000 కేజీలకు పెంచుతారు. ఉత్పత్తి సామర్థ్యాన్ని ఆ తర్వాతి దశలో 2 వేల కేజీలు ( 2 టన్నులు) పెంచాలని అధికారులు భావిస్తున్నారు.




**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎంత ఆదాయమంటే..**

మరోవైపు జొన్నగిరిలో బంగారం ఉత్పత్తిపై ఏపీ ప్రభుత్వానికి నాలుగు శాతం రాయల్టీ లభిస్తుంది. ఈ లెక్కన మొదటి ఏడాదిలో 400 కేజీల బంగారాన్ని ఉత్పత్తి చేశారనుకుంటే.. రాష్ట్ర ప్రభుత్వానికి రూ.57 కోట్లు రాయల్టీ రూపంలో లభిస్తుంది. అలాగే ఉత్పత్తి 900 కేజీల నుంచి వేయి కేజీల వరకూ ఉన్నప్పుడు రూ.144 కోట్ల నుంచి రూ.150 కోట్ల వరకూ ఏపీ ప్రభుత్వానికి ఆదాయం లభించనుంది. అలాగే స్థానిక యువతకు ఉద్యోగాలు లభిస్తాయి. లాజిస్టిక్స్, సేవల రంగంలోనూ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి.

## మామిడి రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలి : ఏపీ రైతు సంఘం



చిత్తూరు (చైతన్యరథం): రైతాంగ సమస్యల పైన ప్రత్యేకంగా మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని జూన్ నెల 30 వ తేదీన తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం కావాలని కాంక్షిస్తూ చిత్తూరులో కరపత్రాలను విడుదల చేసిన ఏ పీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ.రామానాయుడు విడుదల చేశారు. ఈ సందర్భంగా రామానాయుడు మాట్లాడుతూ... మామిడి రైతులకు గిట్టుబాటు ధర కోసం రాష్ట్ర ముఖ్యమంత్రితో రాయబారం కోసం జూన్ 30వ తేదీన తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమానికి రైతులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు రెండు లక్షల రూపాయలు రుణాలు రద్దు చేసిందని మన రాష్ట్రంలో కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులను ఆదుకోవాలని, రైతుల పండించిన పంటలకు అనుసంధానంగా పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, మన రాష్ట్రంలో రైతులకు రెండు లక్షల రూపాయలు వడ్డీ లేని రుణం మంజూరు చేయాలన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, మందులు, సబ్సిడీ రూపంలో ఇవ్వాలని, సాగునీటి ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని, హంద్రీనీవా కాలువలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి చిత్తూరు నగర ప్రజలకు త్రాగునీరు, రైతులకు సాగునీరు ఇవ్వాలని, 60 సంవత్సరాలు నిండిన రైతులకు పెన్షన్ 10000 రూపాయలు మంజూరు చేయాలని, పాల రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, బీమా పథకాన్ని అమలు చేయాలని, కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయాలని, తదితర సమస్యలతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో రాయబారం కోసం జూన్ 30వ తేదీన చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి రైతులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు.

## టీటీడీ నకిలీ సిఫార్సు లేఖ కలకలం... విచారణకు ఆదేశం

అమరావతి (చైతన్యరథం): టీడీపీ ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ పేరుతో నకిలీ టీటీడీ లేఖ కలకలం రేపుతోంది. టీటీడీ దర్శనం కోసం ఎమ్మెల్సీ లెటర్ హెడ్‌తో నకిలీ సిఫార్సు లేఖ తయారు చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులో వచ్చింది. ఈ వ్యవహారంపై కాకినాడ సర్పవరం స్టేషన్‌లో ఎమ్మెల్సీ రాజశేఖర్ ఫిర్యాదు చేశారు. అప్పన్న అనే వ్యక్తి తన సంతకాన్ని ఫోర్జరీ చేసి టీటీడీ లేఖ ఇచ్చారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నెల 25న తిరుమల శ్రీవారి దర్శనం కోసం నకిలీ లేఖ సిఫార్సు చేశారని వెల్లడించారు. అప్పన్న అనే వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఆధారాలతో సహా ఎమ్మెల్సీ ఫిర్యాదు చేశారు. తన పేరు, హోదా, సంతకాన్ని ఫోర్జరీ చేసి నకిలీ పత్రాలను రూపొందించిన వ్యక్తిపై సమగ్ర విచారణ జరిపి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఎమ్మెల్సీ రాజశేఖర్ విజ్ఞప్తి చేశారు.

'తానా' పాఠశాల ఆధ్వర్యంలో

# వర్జీనియాలో ఫాదర్స్ డే వేడుకలు






**వర్జీనియా:** తండ్రి కష్టానికి, త్యాగానికి ప్రతిరూపం ఫాదర్స్ డే అని టీటీడీ పాలకమండలి సభ్యుడు మల్లెల రాజశేఖర్ అన్నారు. అమెరికా రాజధాని ప్రాంతంలోని వర్జీనియాలో ఫాదర్స్ డే వేడుకలను 'తానా' పాఠశాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 'తానా' పాఠశాల చైర్మన్ భాను మాగులూరి అధ్యక్షతన జరిగిన సభకు ముఖ్య అతిథులుగా టీటీడీ పాలకమండలి సభ్యుడు మల్లెల రాజశేఖర్, 'తానా' మాజీ అధ్యక్షుడు సతీష్ వేమన, గుంటూరు మిర్చి యార్డు మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మల్లెల రాజశేఖర్ మాట్లాడుతూ తండ్రి అంటే కేవలం ఒక వ్యక్తి కాదని, ఒక కుటుంబానికి బలమైన ఆధారం, మార్గదర్శి, రక్షకుడని పేర్కొన్నారు. అమెరికాలోని ఆరు నగరాల్లో శ్రీనివాస కల్యాణం జరిపించాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఎన్నారైలకు, వారి కుటుంబ సభ్యులకు వంద టిక్కెట్లు జారీ చేస్తున్నామన్నారు.

'తానా' మాజీ అధ్యక్షుడు సతీష్ వేమన మాట్లాడుతూ... జీవితంలో ప్రతి అడుగులోనూ మనకు ధైర్యం, క్రమశిక్షణ, బాధ్యత, విలువలను నేర్పించే మొదటి గురువు తండ్రేనని అభివర్ణించారు. అందుకే తండ్రిని గౌరవించడం, ప్రేమించడం, ఆయన చేసిన త్యాగాలను గుర్తుంచుకోవడం మన బాధ్యత అన్నారు. మన మాతృ భాష తెలుగును సమిష్టిగా పరిరక్షించుకుందామన్నారు.

గుంటూరు మిర్చి యార్డు మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ తల్లి ప్రేమను వ్యక్తపరిస్తే తండ్రి ప్రేమను తన కష్టాల ద్వారా చూపిస్తాడన్నారు. కుటుంబం సంతోషంగా ఉండాలని తన సుఖాలను త్యాగం చేస్తూ, పిల్లల భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమించే మహానుభావుడు తండ్రి అన్నారు. మన విజయాల వెనుక తండ్రి కష్టం, త్యాగం, ఆశీర్వాదం దాగి ఉంటాయన్నారు. మనం ఉన్నత స్థాయికి చేరు కోవాలని కలలు కనే మొదటి వ్యక్తి తండ్రేనన్నారు.

భాను మాగులూరి మాట్లాడుతూ ఫాదర్స్ డేకు హాజరైన తల్లితండ్రులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. 'మాతృ భూమి, మాతృ భాష రెండు కళ్లుగా భావించే ప్రవాస భారతీయుల జీవితాల్లో తండ్రిది అగ్రస్థానం. నాన్న ఉన్నాడనే ధైర్యం, ఉంటారనే నమ్మకం మనల్ని నడిపిస్తుంది. నాన్న మనల్ని భుజం తట్టి గుండెకు హత్తుకుని చెప్పే అనుభవాలు జీవితకాల పాఠాలని, ఎన్నటికీ వదలని చేయి నాన్న' అని తెలిపారు. ముందుగా సరస్వతీ దేవి చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం కేక్ కట్ చేశారు. అతిథులను 'తానా' కార్యవర్గ సభ్యులు అనిల్ ఉప్పలపాటి, సాయి బొల్లినేని, సుధీర్ కొమ్మి సత్కరించారు.










# డాలస్‌లో ఘనంగా యోగా దినోత్సవం

**డాలస్, టెక్సస్:** అమెరికాలోని డాలస్ నగరంలో దేశంలోనే అతిపెద్ద మహాత్మాగాంధీ మెమోరియల్ ప్రాంగణంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మహాత్మాగాంధీ మెమోరియల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో 350 మందికి పైగా ప్రవాస భారతీయులు పాల్గొని విజయవంతం చేశారు.

మహాత్మాగాంధీ మెమోరియల్ కార్యదర్శి రావు కల్వల మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ నిత్యం యోగా, ధ్యానం ఆచరించేవారని గుర్తు చేశారు. అలాంటి మహానుభావుడి విగ్రహం సాక్షిగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. విచ్చేసిన అతిథులు, పాల్గొన్న వారందరికీ ఆయన సాదర స్వాగతం పలికారు.

ముఖ్య అతిథిగా హాజరైన భారత కాన్సుల్ జనరల్ డీసీ మంజునాథ్ మాట్లాడుతూ క్రీస్తుపూర్వం రెండో శతాబ్దంలో మహర్షి పతంజలి యోగ సూత్రాలను ప్రపంచానికి పరిచయం చేసి మానవాళికి గొప్ప బహుమతి అందించారని కొనియాడారు. మహాత్మాగాంధీ మెమోరియల్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ... యోగా అనే పదానికి ఐక్యత అనే అర్థం ఉందన్నారు. శరీరం, మనస్సు, ఆత్మ మధ్య సమన్వయాన్ని కల్పించే సాధనమే యోగ అని పేర్కొన్నారు. యోగా సాధన చేయడం ద్వారా శరీర సౌలభ్యం, బలం, సరైన భంగిమ, శ్వాస నియంత్రణ మెరుగుపడటంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలి అలవడుతుందన్నారు. నేటి వేగవంతమైన జీవన విధానంలో ప్రజలు ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడి, ఆందోళనలను తగ్గించడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. నిత్యం యోగా చేయడం వల్ల వ్యక్తిగత ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా, ఆరోగ్యకరమైన కుటుంబాలు, బలమైన సమాజం, శాంతియుత ప్రపంచ నిర్మాణానికి కూడా దోహదపడుతుందని డాక్టర్ ప్రసాద్ తోటకూర వివరించారు.

మహాత్మాగాంధీ మెమోరియల్ కో-చైర్మన్ మహేంద్ర రావు మాట్లాడుతూ.... గత 12 సంవత్సరాలుగా డాలస్‌లోని మహాత్మాగాంధీ మెమోరియల్ ప్రాంగణంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఏడాది ఈ కార్యక్రమానికి హాజరయ్యే వారి సంఖ్య పెరుగుతుండటం యోగా పట్ల ప్రజల్లో పెరుగుతున్న అవగాహనకు నిదర్శనమని పేర్కొన్నారు. పిల్లల నుంచి వృద్ధుల వరకు అన్ని వయస్సుల వారు ఉత్సాహంగా పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు.

'హార్ట్ ఫుల్‌నెస్' సంస్థ సహకారంతో సురేఖ కోయా బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా, ధ్యాన శిక్షణ ఆహుతులను విశేషంగా ఆకట్టుకుంది. ఆహ్లాదకరమైన వాతావరణంలో గంటన్నర పాటు సాగిన కార్యక్రమంలో యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యాన సాధనపై శిక్షణ అందించారు.

మహాత్మాగాంధీ మెమోరియల్ కో-చైర్మన్ తైయబ్ కుండావాల మాట్లాడుతూ... అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను విజయవంతం చేసిన అతిథులు, స్వచ్ఛంద సేవకులు, యోగా శిక్షకులు, పాల్గొన్న ప్రవాస భారతీయులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోర్డు సభ్యులు దీపక్ కల్రా, మురళి వెన్నం, తైయబ్ కుండావాల, కళ కృష్ణమూర్తి, హరీష్ నేహతే, అనంత్ మల్లవరపు, వినోద్ ఉప్పు, అనేక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.





# 43 ఏళ్లుగా సామాజిక సేవ

## తెలుగు భాష, సంస్కృతి పరిరక్షణకు నితంతర కృషి

### దాము గేదెలకు 'మాటా' ఎక్సలెన్స్ అవార్డు ప్రదానం




**అమెరికా:** అమెరికాలో మన అమెరికన్ తెలుగు అసోసియేషన్ (మాటా) రెండవ మహాసభలు ఘనంగా జరిగాయి. కమ్యూనిటీ ప్రముఖుడు, సేవా కార్యక్రమాల్లో ముందుండే దాము గేదెలను 'మాటా ఎక్సలెన్స్' అవార్డుతో ఘనంగా సత్కరించారు. సమాజ సేవ విభాగంలో ఆయన అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ అవార్డును ప్రదానం చేశారు. మహాసభల వేదికపై దాముకి శాలువా కప్పి జ్ఞాపిక అందజేశారు. వేదికపై ప్రముఖ సినీ నటి జయప్రద, సినీ నటి ఐశ్వర్యరాజేశ్, ప్రదీప్, మాటా నాయకులు శ్రీనివాస్ గనగోని, ప్రదీప్ సామల, శ్రీధర్ గుడాల ఆశీనులయ్యారు. ఈ సందర్భంగా సామాజిక, సాంస్కృతిక రంగాల్లో దాము చేసిన సేవలను కొనియాడారు. 'గత 43 సంవత్సరాలుగా ఆయన సాంస్కృతిక, సామాజిక సేవ చేస్తున్నారు. జన్మభూమి ప్రగతి కోసం తన వంతుగా ఎన్నో సేవలు అందించారు. ఎన్నో పురస్కారాలు కూడా పొందారు. గతంలో ఐదు ప్రతిష్టాత్మక జీవన సాఫల్య పురస్కారాలు, 'గాన గంధర్వ' అవార్డు, 25కు పైగా కమ్యూనిటీ అవార్డులు, డాక్టర్ అక్కినేని పురస్కారం, ప్రతిష్టాత్మకమైన ఎడిసన్ మేయర్ ప్రెసిడెన్షియల్ అవార్డు అందుకున్నా'రని ప్రస్తుతించారు.

తెలుగు భాష, సంస్కృతుల పరిరక్షణతో పాటు సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమిస్తూ తెలుగు జాతికి గర్వకారణంగా నిలిచిన దాము గేదెలను 'మాటా' వేదికపై సత్కరించడం పట్ల పలువురు ప్రముఖులు ప్రశంసలు కురిపించారు. ఈ వేడుకకు పెద్ద సంఖ్యలో ప్రవాస భారతీయులు, తెలుగు ప్రముఖులు హాజరయ్యారు.

చైతన్యరథం

# ఘనంగా పద్మ అవార్డుల ప్రదానోత్సవం




న్యూఢిల్లీ: రాష్ట్రపతి భవన్‌లో రెండో విడత పద్మ పురస్కారాల ప్రదానోత్సవం ఘనంగా నిర్వహించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన 65 మంది ప్రముఖులకు పద్మ అవార్డులు అందజేశారు. ఈ విడతలో మొత్తం 2 పద్మ విభూషణ్, 7 పద్మభూషణ్, 56 పద్మశ్రీ పురస్కా రాలు ప్రదానం చేశారు. సినీ, సాహిత్య, వైద్య, క్రీడా తదితర రంగాల్లో విశేష కృషి చేసిన పలువురు ప్రముఖులు ఈ గౌరవాలను అందుకున్నారు. మలయాళ సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖ నటుడు మమ్ముట్టికి పద్మభూషణ్ పురస్కారం లభించింది. అలాగే ప్రముఖ వైద్య నిపుణులు నోరి దత్తాత్రేయుడుకు కూడా పద్మభూషణ్ అవార్డు ప్రదానం చేశారు. తెలుగు సినీ రంగానికి చెందిన ప్రముఖ నటులు మురళీమోహన్, రాజేంద్రప్రసాద్‌తో పాటు నటుడు ఆర్.మాధవన్‌కు పద్మశ్రీ పురస్కారాలు దక్కాయి. క్రికెటర్ రోహిత్‌శర్మకు కూడా పద్మశ్రీ అవార్డును రాష్ట్రపతి అందజేశారు. దేశ అభివృద్ధికి, తమ తమ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వ్యక్తులను గౌరవిం చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏడాది పద్మ పురస్కారాలను ప్రదానం చేస్తోంది.

# కేంద్ర మంత్రి కురియన్ రాజీనామా



ఢిల్లీ: బీజేపీ సీనియర్ నేత జార్జ్ కురియన్ తన కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఆయన రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించినట్లు రాష్ట్రపతి భవన్ మంగళవారం ప్రకటించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సలహా మేరకు కురియన్ రాజీనామాను ఆమోదించినట్లు అధికారికంగా ప్రకటిం చింది. ఈ రాజీనామా వెంటనే అమల్లోకి వచ్చినట్లు పేర్కొంది. కేంద్ర మైనారిటీ వ్యవహారాలు, మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమల శాఖల్లో సహాయ మంత్రిగా సేవలందించిన కురియన్.. రాజ్యసభ పదవీకాలం ముగియడంతో పదవి నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో ఆయనకు బీజేపీ తరపున అవకాశం దక్కని సంగతి తెలిసిందే. 1960 సెప్టెంబర్ 20న కేరళలోని కొట్టాయం జిల్లాలో జన్మించిన కురియన్.. న్యాయ విద్యను అభ్యసించి సుప్రీంకోర్టులో న్యాయవాదిగా పని చేశారు. 1980లో బీజేపీ ఆవిర్భావం నుంచే పార్టీతో అనుబంధం కొనసాగించిన ఆయన.. సుమారు 40 ఏళ్లకు పైగా పార్టీలో ఉన్నారు. తన రాజకీయ జీవితంలో జాతీయ మైనారిటీల కమిషన్ ఉపాధ్యక్షుడిగా పనిచేశారు కురియన్. అలాగే కేంద్ర మాజీ మంత్రి ఓ.రాజగోపాల్‌కు ప్రత్యేక విధుల అధికారి(ఓఎస్డీ)గానూ సేవలం దించారు. 2024 జూన్ 9న కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి జూన్ 11న బాధ్యతలు చేపట్టారు. బీజేపీలో సుదీర్ఘ అనుభ వం కలిగిన నేతగా గుర్తింపు పొందిన కురియన్.. కేరళలో పార్టీ విస్తరణకు ప్రత్యేక కృషి చేశారు.

## బాలుడి కస్టడీ వివాదం..
# తల్లికి షాక్ ఇచ్చిన పుణె కోర్టు



ఢిల్లీ: ఓ చిన్నారి కస్టడీ కేసులో పుణె కోర్టు సంచలన తీర్పునిచ్చింది. భర్త విషయంలో బాధ్యతలు విస్మరించిన భార్య తన పిల్లల సంరక్షణకు అనర్హురాలంటూ కోర్టు అభిప్రాయపడిం ది. ఈ సందర్భంగా తల్లి వద్ద ఉంటే పిల్లాడి భవిష్యత్తు సురక్షితం కాదని స్పష్టం చేసింది. ఈ మేరకు తల్లికి షాక్ ఇస్తూ చిన్నారి కస్టడీని తండ్రికి అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ సందర్భంగా పిల్లల సంరక్షణ విషయంలో కేవలం 'తల్లి' అనే హోదా ఒక్కటే సరిపోదని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. భర్త, అత్తమామల పట్ల క్రూరంగా ప్రవర్తించే వివాహితకు పిల్లలను కస్టడీ ఇవ్వలేమని పేర్కొంది. వైవాహిక బాధ్యతలను, కుటుంబ విధులను పూర్తిగా విస్మరించిన మహిళ.. బాధ్యతారహిత ప్రవర్తన బాలుడి మానసిక ఎదుగుదలపై ప్రభావం చూపుతుందని కోర్టు అభిప్రాయపడింది. చట్టం ప్రకారం పిల్లల సర్వతోముఖాభివృద్ధే అత్యంత ముఖ్యమైన విషయమని చెప్పుకొచ్చింది. నిరంతరం గొడవలు పెట్టుకునే వాతావరణంలో చిన్నారులు సురక్షితంగా పెరగలేరని తెలిపింది. ఈ మేరకు అన్ని ఆధారాలను పరిశీలించిన తర్వాత బాలుడి సంరక్షణ బాధ్యతను తండ్రికి అప్పగించింది. తల్లికి కస్టడీ నిరాకరిస్తూ కేవలం నిర్ణీత సమయాల్లో మాత్రమే కుమారుడిని చూసుకునేందుకు అనుమతినిచ్చింది. ఈ సందర్భం గా పిల్లలను భాగస్వామిపై పగ తీర్చుకోవడానికి ఆయుధాలుగా వాడుకోలేరం టూ పుణె న్యాయస్థానం వ్యాఖ్యానించింది.

## కాబోయే భర్తను లోయలోకి తోసేసి..
# కేతన్ మర్డర్ కేసులో షాకింగ్ విషయాలు



ముంబై: మహారాష్ట్రకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త విశాల్ అగర్వాల్ కుమారుడు కేతన్ అగర్వాల్ మర్డర్ కేసులో షాకింగ్ విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. సియా, ఆమె ప్రియుడు చేతన్ చౌదరీలు కలిసే కేతన్‌ను లోయలోకి తోసేసినట్లు పోలీసు లు తేల్చారు. కేతన్ అగర్వాల్‌కు సియా గోయల్ అనే అమ్మాయి తో కొన్ని రోజుల క్రితం పెళ్లి నిశ్చయం అయింది. నవంబర్‌లో పెళ్లి జరగాల్సి ఉంది. గురువారం సియా పుట్టిన రోజు వేడుకల్లో భాగంగా సియ, కేతన్ లోనావాలాకు ట్రెక్కింగ్‌కు వెళ్లారు. లోహగడ్ కోటకు వెళుతుండగా కేతన్ లోయలో పడిపోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఫొటోలు దిగుతుండగా ప్రమాదవశాత్తు కేతన్ లోయలో పడిపోయాడని సియా పోలీసులకు చెప్పింది. 3 గంటల రెస్క్యూ ఆపరేషన్ తర్వాత లోయలో కేతన్ శవాన్ని కనుగొన్నారు. పోలీసులు శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలిం చారు.

కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. లోనావాలా రూరల్ పోలీసులు సియాను విచారించగా ఆమె పొంతన లేని సమాధానాలు చెప్పటం మొదలెట్టింది. దీంతో పోలీసులకు ఆమె పై అనుమానం వచ్చింది. మొబైల్ డేటా, కాల్ రికార్డ్స్ సేకరించ టంతో పాటు సంఘటనా స్థలంలో ఉన్న జనాలను విచారించారు. ఈ నేపథ్యంలోనే సియాను, ఆమెను ప్రియుడిని అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా అసలు విషయం బయటప డింది. సియా, ఆమె ప్రియుడు చేతన్ చౌదరీలు పక్కా ప్లాన్‌తో కేతన్‌ను మర్డర్ చేసినట్లు తేలింది. ఇద్దరూ కలిసి కేతన్‌ను లోయలో తోసేశారని వెల్లడైంది. ఈ మర్డర్ ఇద్దరే చేశారా? లేక వారికి ఎవరైనా సహకరించారా? అన్న కోణంలో కూడా పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు చెబుతున్న దాని ప్రకారం.. కేతన్‌ను పెళ్లి చేసుకోవటం సియాకు ఏమాత్రం ఇష్టం లేదు. ఆమె చేతన్ చౌదరీని ప్రేమిస్తోంది. ఇద్దరూ ఒకే ఆఫీస్‌లో కలిసి పని చేస్తున్నారు. ప్రియుడి సాయంతో కేతన్ అడ్డు తొలగించుకోవాలని ఆమె భావించింది. ఈ నేపథ్యంలోనే ఇద్దరూ పక్కా ప్లాన్ వేసుకున్నారు.

## న్యాయమూర్తుల ఎంపిక
# న్యాయ సమీక్షకు అతీతం

- నియామక ప్రక్రియ ఆర్టీఐ కిందకు రాదు
- సుప్రీంకోర్టు సంచలన తీర్పు



న్యూఢిల్లీ: కొలీజియం ఎంపిక ప్రక్రియపై సుప్రీంకోర్టు సంచల న తీర్పును వెలువరించింది. న్యాయమూర్తుల ఎంపిక విధానం న్యాయ సమీక్షకు అతీతమని దేశంలోని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. జడ్జీల నియామక ప్రక్రియ సమాచార హక్కు చట్టం కిందకు రాదని తేల్చి చెప్పింది. ఈ మేరకు మంగళవారం జస్టిస్ బి.వి.నాగరత్నతో కూడిన ధర్మాసనం వెల్లడించింది. ఈ సందర్భంగా హిమాచల్‌ప్రదేశ్‌కు చెందిన సీనియర్ జ్యూడీషియల్ అధికారి దాఖలు చేసిన పిటిషన్‌ను ఈ ధర్మాసనం కొట్టేసింది. కొలీజియం నిర్ణయాల్లో జోక్యం చేసుకుని కొత్త సమస్యలను కొని తెచ్చుకోలేమని ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది. జడ్జీల ఎంపిక అనేది పూర్తిగా కొలీజియం అంతర్గత సంతృప్తిపైనే ఆధారపడి ఉంటుందని తెలిపింది. కేవలం సీనియార్టీ ఉన్నంత మాత్రాన హైకోర్టు జడ్జీగా పదోన్నతి పొందే హక్కు ఎవరికీ లభించదని కుండబద్దలు కొట్టింది. కొలీజియం దృష్టిలో అభ్యర్థి యొక్క 'యోగ్యతతోపాటు అర్హత' మాత్రమే అత్యంత ప్రాధాన్యం కలిగిన అంశమని ధర్మాసనం పేర్కొంది. సుప్రీంకోర్టు కొలీజియం ఆమోదం తెలిపిన తర్వాత.. దానిపై న్యాయ పరంగా మళ్లీ చర్చలు లేదా వాదనలు జరపడానికి వీల్లేదని కరాఖండిగా చెప్పింది. తనకంటే జూనియర్లకు పదోన్నతి కల్పించారంటూ హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన అధికారి చేసిన అభ్యర్థనను ఈ సందర్భంగా ధర్మాసనం తోసిపుచ్చింది. కొలీజియం వ్యవస్థ యొక్క స్వతంత్రత ను కాపాడేందుకే ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు జస్టిస్ బి.వి. నాగరత్నతో కూడిన ధర్మాసనం స్పష్టంగా వివరించింది.

## లఖ్‌నవూ ప్రమాదంలో
# 15కు చేరిన మృతులు

ఉత్తర్‌ప్రదేశ్: లఖ్‌నవూ అలీగంజ్ ప్రాంతంలో సోమవారం భారీ అగ్నిప్రమాదం సంభవించిన సంగతి తెలిసిందే. మూడంత స్తుల భవనంలో మంటలు చెలరేగి 13 మంది విద్యార్థులు సహా మట్నత్తం 15 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. భవనంలోని మూడో అంతస్తు లో యానిమేషన్ కోచింగ్ సెంటర్ ఉంది. ప్రమాదం జరిగిన సమయంలో ఈ సెంటర్‌లో దాదాపు 30 మంది విద్యార్థులు ఉండగా.. వారిలో 13 మంది సజీవ దహనమ య్యారు. మరో ఐదుగురికి తీవ్రగాయాలు అయ్యాయి. కొంత మంది విద్యార్థులు ప్రాణభయంతో మట్నదటి అంతస్తు నుంచి కిందకి దూకగా.. మిగతా వారిని పోలీసులు రక్షించారు. మరోవైపు, ఈ ఘటనపై ఉన్నతస్థాయి దర్యాప్తునకు యూపీ డిప్యూటీ సీఎం బ్రజేశ్ పాఠక్ ఆదేశించారు. తన కుమారుడిని గుర్తు చేసుకుంటూ ప్రభ్‌జోత్ సింగ్ అనే వ్యక్తి కన్నీటిపర్యంతం అయ్యారు. 'నా కుమారుడు సుఖ్మణి సింగ్ సోమవారం మధ్యాహ్నం సుమారు 2:15 గంటలకు ఫోన్ చేశాడు. నాన్నా మంటలు వ్యాపించాయి, దయచేసి నన్ను కాపాడండి అన్నాడు. కానీ మేము అతన్ని కాపాడలేకపోయాం' అని ఆవేదన వ్యక్తం చేశాడు. మరోవైపు అబ్దుల్ రెహమాన్ మరణంతో అతని కుటుంబం తీవ్ర దుఃఖంలో మునిగిపోయింది. రెహమాన్ అద్దె ఇంట్లో నివసించేవాడని అతని స్నేహితుడు సద్దాం షేక్ తెలిపారు. 'రెహమాన్ తండ్రి పక్షవాతంతో బాధపడుతున్నారు.. తల్లి గృహిణి. కుటుంబంలో సంపాదించే ఏకైక వ్యక్తి అతనే. ఇప్పుడు వారి పరిస్థితి ఏంటి?' అని ఆవేదన వ్యక్తం చేశాడు.



# ఇరాన్ చమురుపై ఆంక్షల ఎత్తివేత



- అమెరికా ఆర్థికశాఖ ఉత్తర్వులు
- నిధులపైనా ఆంక్షలు ఎత్తివేస్తాం: వాన్స్
- హర్మూజ్ సమాచారం ఇచ్చిపుచ్చుకుందాం
- చర్చల్లో అమెరికా-ఇరాన్ అంగీకారం

బర్గెన్‌స్టాక్: ఇరాన్ చమురు విక్రయాలు, ఎగుమతులపై ఉన్న ఆంక్షలను అమెరికా ఎత్తివేసింది. ఈ మేరకు అమెరికా ఆర్థిక శాఖ సోమవారం ఉత్తర్వులు జారీచేసింది. వచ్చే ఆగస్టు 21వ తేదీ వరకు ఈ ఉత్తర్వులు అమలులో ఉంటాయని ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ తెలిపారు. ఇరాన్ అమెరికా నుంచి సోయా, మొక్కజొన్నను కొనుగోలు చేస్తే.. విదేశాల్లోని ఇరాన్ నిధులపై ఉన్న ఆంక్షలను కూడా ఎత్తివేస్తామని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తెలిపారు. మరోవైపు, కీలకమైన హర్మూజ్ జలసంధి విషయంలో సమాచారాన్ని నేరుగా ఇచ్చిపుచ్చుకునేందుకు అమెరికా- ఇరాన్ తొలిసారి అంగీకరించాయి. సమాచార లోపం వల్ల ఈ ప్రాంతంలో తరచూ ఉద్రిక్తతలు నెలకొంటున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. స్విట్జర్లాండ్‌లోని బర్గెన్‌స్టాక్ రిసార్ట్‌లో ఆది, సోమవారాల్లో జరిగిన ముఖాముఖి చర్చల్లో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు మధ్యవర్తులుగా వ్యవహరిస్తున్న పాకిస్థాన్, ఖతార్ సోమవారం విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో పేర్కొన్నాయి. అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన తాత్కాలిక కాల్పుల విరమణ అవగాహన ఒప్పందం (ఎంవోయూ)లోని పేరా 5ను అనుసరించి ఈ సమాచారం వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపాయి. పేరా 5 ప్రకారం హర్మూజ్ జలసంధిలో 60 రోజులపాటు వాణిజ్య నౌకలు ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రయాణించేందుకు ఇరాన్ ఏర్పాట్లు చేయాల్సి ఉంటుంది. లెబనాన్ విషయంలో కూడా చర్చల్లో కీలక నిర్ణయం తీసుకున్నట్లు సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. లెబనాన్‌లో ఇజ్రాయెల్-హెజ్బొల్లా మధ్య ఘర్షణలను నివారించేందుకు ఒక 'ఘర్షణ నివారణ సెల్'ను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. రెండు రోజుల చర్చలు ఫలవంతమయ్యాయని ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘే సోమవారం తెలిపారు. కాగా, తాను చెప్పినట్లు ఇజ్రాయెల్ వింటుందన్న ట్రంప్ ప్రకటనను ఆ దేశ ప్రధాని నెతన్యాహు ఖండించారు. స్వతంత్ర దేశంగా తాము తమ ప్రయోజనాలు కాపాడుకొనేందుకే నిర్ణయాలు తీసుకుంటామని, ఇతరుల మాట వినాల్సిన అవసరం లేదని ఆదివారం ఒక ఇంటర్వ్యూలో స్పష్టంచేశారు.

**ఆదివారం హోర్ముజ్‌ను దాటిన 12 నౌకలు**

లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులకు నిరసనగా హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేయటంతో ఆ మార్గంలో వాణిజ్య నౌకల రాకపోకలు తగ్గిపోయాయి. ఆదివారం 12 మాత్రమే ఆ మార్గంలో ప్రయాణించినట్లు సముద్ర రవాణాపై నిఘా ఉంచే విండ్‌వార్డ్ సంస్థ సోమవారం వెల్లడించింది.కాగా, ఈ నెల 17న హోర్ముజ్ జలసంధిని తెరిచిన తర్వాత ఆ మార్గంలో ప్రయాణించిన నౌకల్లో నాలుగు మనదేశానికి ఎరువులు తీసుకొస్తున్నాయని ఎరువుల శాఖ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొంది. హోర్ముజ్‌ను మళ్లీ మూసివేసినప్పటికీ ఇరాన్-అమెరికా మధ్య చర్చల్లో పురోగతి ఉండటంతో ముడిచమురు ధరలు తగ్గుతూనే ఉన్నాయి. ప్రపంచ బెంచ్‌మార్క్‌గా భావించే బ్రెంట్ ముడిచమురు ధర సోమవారం 0.9 శాతం తగ్గి బ్యారెల్‌కు 80 డాలర్లకంటే దిగువకు పడిపోయింది.

## ఒప్పందం ఉల్లంఘిస్తే చర్యలే

**ఇరాన్‌కు మరోసారి డొనాల్డ్ ట్రంప్ వార్నింగ్**

అమెరికా: ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి వార్నింగ్ ఇచ్చారు. ఇరుదేశాల మధ్య కుదిరిన శాంతి ఒప్పందాన్ని ఇరాన్ పాటించకపోతే కఠినచర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఒప్పంద నిబంధనల్ని ఇరాన్ ఉల్లంఘించినా,సక్రమంగా వ్యవహరించకపోయినా తగుచర్యలకు వెనుకాడబోమని స్పష్టంచేశారు.కాగా..అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్, ఇరాన్ ప్రెసిడెంట్ మసూద్ పెజెష్కియన్ మధ్య అమెరికా-ఇరాన్ తాత్కాలిక ఒప్పందం కుదిరింది. ఈ డీల్ ప్రకారం..



ఇరాన్‌పై అమలులో ఉన్న కొన్ని ఆర్థిక ఆంక్షల సడలింపుతో విడుదలయ్యే నిధులను ఆహార కొనుగోళ్లకే వినియోగించాలని ట్రంప్ పేర్కొన్నారు.ముఖ్యంగా ఆ ఆహారాన్ని అమెరికా నుంచే కొనుగోలు చేయాలని నిబంధన ఉన్నట్లు చెప్పారు. 'ఆంక్షల సడలింపు ద్వారా విడుదలయ్యే నిధులన్నీ ఆహార కొనుగోళ్లరూపంలో తిరిగి అమెరికాకే వస్తాయ్. ఇరాన్‌లో 9.1కోట్ల మంది జనాభా ఉండటంతో ఆహార అవసరాలు ఎక్కువగా ఉన్నాయి. కాబట్టి ఈ నిర్ణయం అమెరికా రైతులకూ ప్రయోజనం చేకూర్చనుంది' అని ట్రంప్ తెలిపారు. ఇక పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఘర్షణలు ప్రపంచ ఆర్థికవ్యవస్థపై తీవ్రప్రభావం చూపుతున్నాయి. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దాడులు, లెబనాన్‌లో ఇజ్రాయెల్ వైమానిక దాడుల కారణంగా వేలాది మంది ప్రాణాలు కోల్పోయారు. లక్షల మంది నిరాశ్రయులయ్యారు. ఈ ఉద్రిక్తతలు అంతర్జాతీయ మార్కెట్లను కుదిపివేయడం సహా ముడిచమురు ధరల పెరుగుదలకూ కారణమయ్యాయి.

## మేము లేకుండా చంద్రుణ్ణి చేరుకోలేరు

**యూఎస్‌పై జర్మనీ మంత్రి వ్యాఖ్యలు**




జర్మనీ: ఏఐ సంస్థ ఆంత్రోపిక్‌కు చెందిన అత్యాధునిక ఏఐ మోడల్స్ ఇతరదేశాలకు అందకుండా అమెరికా ప్రభుత్వం నిషేధించడంపై ఐరోపాలో తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతోంది. ఏఐ రంగంలో సార్వభౌమత్వం సాధించాలన్న డిమాండ్స్ పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో జర్మనీ అంతరిక్ష పరిశోధనశాఖ మంత్రి డొరొ తీ బార్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా అంతరిక్ష ప్రయోగాలకు ఐరోపా, జర్మనీ అందించే సాంకేతికతలు కీలకమని గుర్తుచేశారు. 'మేము లేకపోతే నాసా స్పేస్ మిషన్లు సాధ్యం కాదు. ఐరోపా సర్వీస్ మాడ్యుల్ లేకుండా నాసా చంద్రుడిని చేరలేదు' అని ఇటీవల వీవాటెక్ ట్రేడ్ షో సందర్భంగా మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. అంతరిక్ష రంగంలో ఆధిపత్యం కోసం మరో కూటమి కూడా ఏర్పాటైందని మంత్రి డొరొతీ పేర్కొన్నారు.రష్యా, చైనా, ఉత్తర కొరియా, ఇరాన్ దేశాలు అంతరిక్ష రంగంలో ఐరోపాను అధిగమించకూడదని స్పష్టంచేశారు. అమెరికా టెక్నాలజీపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలని ఐరోపా సమాఖ్య భావిస్తోంది. సెమీ కండక్టర్లు మొదలు, క్లౌడ్ కంప్యూటింగ్,ఏఐ వరకూ వివిధ రంగాల్లో స్వదేశీసంస్థల అభివృద్ధిపై దృష్టిసారించింది. ఇందుకోసం ఒక వ్యూహాన్ని కూడా రూపొందించుకుంది. ఆర్థి కంగా, రాజకీయంగా తాము కోల్పోయిన ప్రాభవాన్ని మళ్లీ దక్కించుకోవాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. ఐరోపా, అమెరికా మధ్య విభేదాలు పెరిగితే అధ్యక్షుడు ట్రంప్ క్రిటికల్ సాంకేతిక తలపై నిషేధం విధించవచ్చు నని ఐరోపాలో ఎప్పటినుంచో భయాలు వ్యక్తం అవుతున్నాయి. తాజాగా ఆంత్రోపిక్ ఏఐ మోడల్స్‌పై యూఎస్ నిషేధంతో ఐరోపా అప్రమత్తమైంది.



## ఖతార్ గ్యాస్ కేంద్రంలో పేలుడు

**12 మంది భారతీయుల మృతి**

దుబాయి/దోహా: ఖతార్‌లోని రాస్ లఫాన్ పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న కీలకమైన ఓ సహజ వాయువు (ఎల్ఎన్‌జీ) ఎగుమతి కేంద్రంలో ఆదివారం రాత్రి భారీ పేలుడు సంభవించి తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ప్రమాదంలో 13మంది మృతి చెందగా.. అందులో 12 మంది భారతీయులేనని దోహాలోని భారతీయ రాయబార కార్యాలయం ధ్రువీకరించింది. మృతుల్లో ఒకరు పాకిస్థాన్ పౌరుడిగా అధికారులు పేర్కొన్నారు. ఈ ఘటన లో 66 మంది గాయపడ్డారని, మరో 18 మంది గల్లంతయ్యారని వెల్లడించారు. ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతు న్నాయి. మృతిచెందిన భారతీయులకు సంతాపం తెలుపుతూ భారత ఎంబసీ 'ఎక్స్'లో ఓ ప్రకటన విడుదల చేసింది. గాయపడి న వైద్య చికిత్స అందుతోందని తెలిపింది. బాధిత భారతీయ కుటుంబాలకు అవసరమై సహాయాన్ని అందించేందుకు ఖతార్ అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నామని, మృతదేహాలను వీలైనంత త్వరగా భారత్‌కు పంపే ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొంది. సాంకేతిక లోపం కారణంగానే ఈ పేలుడు జరిగినట్లు అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. ఈ పేలుడుతో ఎటువంటి గ్యాస్ లీకేజీలు కాలేదని, ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలను తెలుసుకోవడానికి సమగ్ర విచారణ కొనసాగుతోందని తెలిపారు. పశ్చిమాసియా ఘర్షణల కారణంగా మార్చిలో ఈ ప్లాంట్ మూతపడింది. శాంతి చర్చల నేపథ్యంలో ఎగుమతులను పునరుద్ధరించేందుకు ప్రయత్నిస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది.

## పౌరసత్వ దరఖాస్తు ఫీజులను 75 శాతం పెంచనున్న యూఎస్

అమెరికా: పౌరసత్వ దరఖాస్తు ఫీజు పెంచేందుకు అమెరికా ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ దిశగా హోమ్‌లాండ్ సెక్యూరిటీ శాఖ తాజాగా కొన్ని ప్రతిపాదనలు సిద్ధం చేసింది. వీటిపై ప్రజలు తమ అభిప్రాయాలు చెప్పాలని కోరింది. తాజా ప్రతిపాదనల ప్రకారం, పౌరసత్వ దరఖాస్తు (ఎన్-400) ఫీజును 760 డాలర్ల నుంచి 1,330 డాలర్లకు పెంచాలని పేర్కొంది. ఈ దరఖాస్తు తిరస్కరణకు గురైనప్పుడు చేసుకునే అప్పీలు ఫీజును కూడా 830 డాలర్ల నుంచి 1,475 డాలర్లకు పెంచాలని ప్రతిపాదించింది. ఫీజు పెంపులతో పాటు గతంలో అర్హులైన కొందరు దరఖాస్తుదారులకు ఇచ్చిన ఫీజు తగ్గింపు, మినహాయింపు వసతులను కూడా తొలగించాలని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ నిర్ణయించింది. ఫెడరల్ మార్గదర్శకాలకు సంబంధించి గతంలో తక్కువ ఆదాయం ఉన్న వారు పౌరసత్వం, అప్పీలుకు సిద్ధమైన పుడు ఫీజులో కొంత రాయితీ ఇచ్చే వారు. కొందరికి ఫీజును పూర్తిగా రద్దు చేసేవారు. వీటన్నిటినీ తొలగించాలని కూడా డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ శాఖ ప్రతిపాదించింది. దీంతో ఇకపై దాదాపు ప్రతిఒక్కరూ పౌరసత్వ




దరఖాస్తుల సమయంలో పూర్తి ఫీజులు చెల్లించాల్సి ఉంటుంది. దరఖాస్తు పరిశీలన ఖర్చులు పెరిగిన నేపథ్యంలో ఫీజులు కూడా పెంచేందుకు సిద్ధమయ్యామని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ తెలిపింది. అదనపు ఫీజులతో సమకూరే నిధులతో మరింత సమర్థవంతంగా దరఖాస్తు పరిశీలన చేపట్టవచ్చని పేర్కొంది. ఈ ప్రతిపాదనలపై ప్రజలు తమ అభిప్రాయాన్ని చెప్పేందుకు ఫెడరల్ ప్రభుత్వం 60 రోజుల గడువు ఇచ్చింది. ఫీజు పెంపుపై తుది నిర్ణయం తీసుకునే వరకూ ప్రస్తుత ఫీజులు అమల్లో ఉంటాయని హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ విభాగం పేర్కొంది. ఇప్పటికే అమెరికా ప్రభుత్వం వివిధ రకాల వీసా ఫీజులను పెంచిన విషయం తెలిసిందే.


## కొత్త మార్గంలో టారిఫ్‌లకు ట్రంప్ సన్నద్ధం

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వివిధ దేశాలపై విధించిన అద్దగోలు సుంకాలను అక్కడి సుప్రీంకోర్టు కొట్టివేసిన నేపథ్యంలో అడ్డదారిలో సుంకాలు వేసేందుకు ఆయన సన్నద్ధం అవుతున్నారు. ఇందుకోసం ఆయన 1974వాణిజ్య చట్టంలోని 301సెక్షన్‌ను ప్రయోగిస్తారని తెలుస్తోంది. అందులో 1) వెట్టి చాకిరి ద్వారా తయారైన వస్తువుల దిగుమతిని నిషేధించని దేశాలు లేదా నిషేధించినా సరిగా అమలుచేయని దేశాలు, 2) అదనపు పారిశ్రామిక సామర్థ్యం కలిగిన దేశాలపై (పరోక్షంగా అమెరికాతో వాణిజ్య మిగులఉన్న దేశాలు) ప్రత్యేక సుంకాలు విధించేందుకు అవకాశం ఉంది. దాంతో కొన్ని దేశాలపై ఈపేరుతో సుంకాలు విధించే అవకాశం ఉంది. ఈ నిర్ణయం తీసుకోవడానికి ముందు అమెరికా బృందాలు ఆయాదేశాల్లో పర్యటించి ఒక నిర్ధారణకు వస్తాయి. అమెరికా ప్రభుత్వం ప్రస్తుతం అన్ని దేశాల మీద 1974 పన్ను చట్టం 122సెక్షన్ కింద తాత్కాలికంగా 10శాతం ఏకరూప సుంకాన్ని అధికంగా విధించింది. దాని గడువు కూడా జూలై 24తో ముగుస్తుంది. అందుకే ట్రంప్ ప్రత్యామ్నాయాన్ని ఆశిస్తున్నారు. 301 సెక్షన్ కింద వెట్టిచాకిరి నిబంధన కింద 12.5 శాతం సుంకం ఉండొచ్చని అంచనా. అమెరికా ప్రభుత్వ తాజా నిర్ణయంతో ఫిలిప్పీన్, పాకిస్థాన్, మయన్మార్, దక్షిణాఫ్రికా, లావోస్ దేశాలు లాభపడే అవకాశం ఉంది. ఎక్కువగా సప్లైపోయేదేశాల్లో సింగపూర్ ఒకటి. ప్రపంచంలో చాలా దేశాల సరకు సింగపూర్ వచ్చి ఆ దేశం ముద్ర వేసుకొని ప్రపంచ వాణిజ్యానికి వెళుతుంది. కాబట్టి వెట్టిచాకిరి, అదనపు సామర్థ్యం అం శాలు సింగపూర్‌ను దెబ్బతీసే అవకాశం ఉంది. భారత్, చైనా లాంటి పెద్ద దేశాలన్నింటి మీదా వెట్టి చాకిరి సుంకం 12.5శాతం పడే అవకాశం ఉంది.

# ‘పద్మశ్రీ’ అవార్డు అందుకున్న రోహిత్ శర్మ



న్యూఢిల్లీ: భారత మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ ‘పద్మశ్రీ’ అవార్డు అందుకున్నాడు. మంగళవారం రాష్ట్రపతి భవన్‌లో ప్రథమ పౌరురాలు ద్రౌపది ముర్ము చేతుల మీదుగా హిట్‌మ్యాన్ ఈ పురస్కారాన్ని స్వీకరించాడు. వ్యక్తిగత కారణాలతో తొలి విడతలో పద్మ అవార్డు వేడుకకు దూరమైన రోహిత్ ఈసారి హాజరయ్యాడు. నలుపు రంగు సూట్ ధరించిన మాజీ సారథి రాష్ట్రపతి పద్మశ్రీ అవార్డును తీసుకోవడం చూసి అతడి భార్య రితికా సచ్‌దేహ్ తెగ సంబరపడిపోయింది. టీమిండియాకు పొట్టి ప్రపంచ కప్, చాంపియన్స్ ట్రోఫీ కట్టబెట్టినందుకు రోహిత్ శర్మ పద్మశ్రీకి ఎంపికయ్యాడు. భారత క్రికెట్‌కు విశేష సేవలందించినందున అతడిని కేంద్ర ప్రభుత్వం ఈ పురస్కారంతో గౌరవించింది. మే 25న భారత మహిళల జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌తో కలిసి హిట్‌మ్యాన్ పద్మశ్రీని స్వీకరించాల్సింది. కానీ వ్యక్తిగత కారణాలతో అప్పుడు దూరమైన రోహిత్.. మంగళవారం రాష్ట్రపతి భవన్‌లో ఈ అవార్డును స్వీకరించాడు. నలుపు రంగు సూట్‌లో వచ్చిన రోహిత్.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు నమస్కించి పురస్కారం అందుకున్నాడు. అవార్డు తీసుకునేందుకు వెళ్ళేటప్పుడు, తిరిగి వచ్చే క్రమంలోనూ రోహిత్ ప్రధాని నరేంద్ర మోదీకి నమస్కించాడు. టీ20లు, టెస్టు ఫార్మాట్‌కు వీడ్కోలు పలికిన రోహిత్ ప్రస్తుతానికి వన్డేల్లోనే ఆడుతున్నాడు. వచ్చే ఏడాది వన్డే ప్రపంచ కప్ ఆడాలనుకుంటున్న మాజీ సారథి ఇంగ్లండ్ పర్యటనకు ఎంపికైన విషయం తెలిసిందే. క్రీడా విభాగంలో పద్మశ్రీకి ఎంపికైన హాకీ ప్లేయర్ సవితా పూనియా సైతం ఇదే వేడుకలో అవార్డు స్వీకరించారు. టెన్నిస్ దిగ్గజం విజయ్ అమృత్‌రాజ్ రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మభూషణ్ అవార్డు అందుకున్నారు.




## ప్రపంచ నెం.1 ఉమెన్ టీ20 బౌలర్‌గా

### తెలుగుమ్మాయి శ్రీచరణి

భారత మహిళా క్రికెట్‌లో తెలుగుమ్మాయి, స్పిన్నర్ శ్రీచరణి సరికొత్త రికార్డు సృష్టించింది. అంతర్జాతీయ క్రికెట్ మండలి తాజాగా విడుదల చేసిన మహిళల టీ20 బౌలర్ల ర్యాంకింగ్స్‌లో ఆమె ప్రపంచ నెం.1 స్థానాన్ని కైవసం చేసుకుంది. తాజా ర్యాంకింగ్స్‌లో ఇంగ్లాండ్ స్పిన్నర్ లిన్సే స్మిత్‌ను వెనక్కి నెట్టి శ్రీచరణి అగ్రస్థానానికి ఎగబాకింది. ప్రస్తుత టీ20 ప్రపంచ కప్‌లో కేవలం మూడు మ్యాచ్‌ల్లోనే శ్రీచరణి ఏకంగా 10 వికెట్లు పడగొట్టి ప్రత్యర్థి జట్లను వణికించింది. గత ఏడాది జూన్ 28న ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్ ద్వారా ఆమె అంతర్జాతీయ పొట్టి ఫార్మాట్‌లోకి అడుగుపెట్టింది. రంగప్రవేశం చేసిన ఏడాది కాలంలోనే ఈ స్థాయికి చేరడం విశేషం.

శ్రీచరణి ప్రపంచ నెం.1 బౌలర్‌గా నిలవడంపై ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ సోషల్ మీడియా వేదికగా (X) హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేకంగా అభినందించారు.

“గతేడాది శ్రీచరణితో మాట్లాడిన విషయాలు నాకు ఇంకా గుర్తున్నాయి. క్రికెట్ కెరీర్ ప్రారంభంలో ఆమె ఎదుర్కొన్న సవాళ్లను నాతో పంచుకుంది. ప్రతిభ, పట్టుదల, కఠోర శ్రమ ఉంటే అనుకున్న ప్రతిఫలం తప్పక లభిస్తుందని చెప్పడానికి శ్రీచరణి ఒక నిదర్శనం. యావత్ రాష్ట్రం నిన్ను చూసి గర్విస్తోంది. భవిష్యత్తులో మరిన్ని రికార్డులు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.”

# కల నెరవేరింది.. మాటల్లో చెప్పలేను




### టీమిండియా జెర్సీలో వైభవ్ సూర్యవంశీ

వైభవ్ సూర్యవంశీ... టీమిండియా జెర్సీ అందుకున్నాడు. ఆ అద్భుత క్షణాలకు చెందిన వీడియోను బీసీసీఐ తన ‘ఎక్స్’ అకౌంట్‌లో పోస్టు చేసింది. ఇండియన్ జెర్సీ అందుకున్న సూర్యవంశీ మాట్లాడుతూ తన కల నెరవేరిందని, ఆ అనుభూతిని మాటల్లో చెప్పలేకపోతున్నానని పేర్కొన్నాడు. ‘టీమిండియా జాతీయ జట్టుకు ఎంపిక కావడం తన కెరీర్‌లో గొప్ప సందర్భం. ఆ ఫీలింగ్‌ను చెప్పేందుకు తన వద్ద మాటలు లేవు’ అని బ్యాటింగ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ అన్నాడు. ఐర్లాండ్‌తో జరగనున్న టీ20 మ్యాచ్‌లకు అతడిని ఎంపిక చేసిన విషయం తెలిసిందే. ఈ నెల 26వ తేదీ నుంచి ఆ సిరీస్ జరగనున్నది. ఈ నేపథ్యంలో టీమిండియా ఆటగాళ్లు ధరించే జెర్సీని సూర్యవంశీకి అందించారు. ఆ ఘటనకు చెందిన వీడియోను బీసీసీఐ తన ‘ఎక్స్’ అకౌంట్‌లో పోస్టు చేసింది. తన క్రికెట్ కెరీర్‌లో అతిపెద్ద అడుగు వేయబోతున్నట్టు వైభవ్ చెప్పాడు. 15 ఏళ్ల వయసులోనే సూర్యవంశీ జాతీయ జట్టుకు ఎంపికయ్యాడు. ఇటీవల ముగిసిన ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ తరపున ఈ కుర్రాడు 776 రన్స్ చేసిన విషయం తెలిసిందే.

తన అనుభూతిని మాటల్లో చెప్పలేకపోతున్నానని, బ్యాట్ పట్టిన తొలి రోజు నుంచి, క్రికెట్ గ్రౌండ్‌లో ప్రాక్టీస్‌కు వెళ్లిన క్షణం నుంచి .. ఇప్పుడు తన కల నెరవేరినట్టు వైభవ్ తెలిపాడు. తన జర్నీలో అతిపెద్ద అడుగు పూర్తయిందని, ఆ ఫీలింగ్‌ను మాటల్లో వర్ణించలేకపోతున్నట్టు ఓ వీడియోలో వైభవ్ పేర్కొన్నాడు. బిహార్‌లోని సమస్తిపూర్‌కు చెందిన టీనేజర్ సూర్యవంశీ తొలిసారి 2025 ఐపీఎల్‌లో ఆడాడు. 14 ఏళ్ల 32 రోజుల వయసున్నపుడు అతను గుజరాత్ టైటాన్స్‌పై సెంచరీ చేశాడు. 2025, ఏప్రిల్ 28వ తేదీన అతను ఆ సెంచరీ స్కోర్ చేశాడు.

బెల్‌ఫాస్ట్‌లో ఐర్లాండ్‌తో జూన్ 26 లేదా 28వ తేదీన జరిగే మ్యాచ్‌లో సూర్యవంశీ అంతర్జాతీయ మ్యాచుల్లో అరంగేట్రం చేయనున్నాడు. ఒకవేళ ఐర్లాండ్ లేదా ఇంగ్లండ్‌తో జరిగే సిరీస్‌లో అతను అరంగేట్రం చేస్తే అప్పుడు అతి పిన్న వయసులో అంతర్జాతీయ మ్యాచ్ ఆడిన క్రికెటర్‌గా రికార్డు క్రియేట్ చేస్తాడు. గతంలో సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న ఆ రికార్డును అతను అధిగమించనున్నాడు. సచిన్ 16ఏళ్ల 205 రోజులు ఉన్న సమయంలో ఇంటర్నేషనల్ మ్యాచ్ ఆడాడు. టీమిండియా జెర్సీ బాక్స్‌ను సూర్యవంశీ ఓపెన్ చేశాడు. దాంట్లో అతని పేరు మీద టీషర్ట్ ఉన్నది. ఆ టీషర్ట్‌పై 03 నెంబరు ఉంది. ఆ టీషర్ట్‌ను చూసినప్పుడు తనలో తాను నవ్వుకున్నట్టు చెప్పాడు. మనం అనుకోనిది జరిగినప్పుడు ఆ సందర్భంలో ఎలా రియాక్ట్ కావాలో తెలియదని... ఆ విధంగానే తాను ఫీలైనట్టు సూర్యవంశీ పేర్కొన్నాడు.

# 12 కోట్లు వదులుకున్న రిషబ్ పంత్




### మళ్లీ ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులోకి

రిషబ్ పంత్ లక్నోను వీడాడు. మళ్లీ డీసీలో చేరాడు. అయితే ఫ్రాంచైజీ ఫీజులో భారీ కోత పడింది. కేవలం 15 కోట్లకే ఢిల్లీతో కలిశాడు. 27 కోట్లకు అతడిని లక్నో కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. అయితే తాజా ట్రేడింగ్‌లో ఢిల్లీ ప్లేయర్ కుల్దీప్ యాదవ్ లక్నోకు.. పంత్ డీసీలో చేరానే

న్యూఢిల్లీ: రిషబ్ పంత్ మళ్లీ ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులోకి వచ్చేశాడు. గత రెండు సీజన్లు ఐపీఎల్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌కు ఆడిన రిషబ్ పంత్ ఇప్పుడు మళ్లీ ఢిల్లీ క్యాపిటల్స్‌లో ఆడనున్నాడు. ఇక డీసీలో ఉన్న స్పిన్నర్ కుల్దీప్ యాదవ్.. లక్నో జట్టులోకి వెళ్లనున్నాడు. అయితే కేవలం 15 కోట్ల ఒప్పందానికి మళ్లీ ఢిల్లీ జట్టులోకి చేరేందుకు పంత్ అంగీకరించాడు. వాస్తవానికి లక్నో యాజమాన్యం అతన్ని 27 కోట్లకు కొనుగోలు చేసింది. కానీ ఇటీవల రిషబ్ పంత్ పర్ఫార్మెన్స్ సరిగా లేని కారణంగా అతను ఆ జట్టును వీడేందుకు సముఖత వ్యక్తం చేశాడు. లక్నో నుంచి ఢిల్లీకి మారడం వల్ల రిషబ్ పంత్‌కు 12 కోట్ల నష్టం జరిగింది.

మరోవైపు కుల్దీప్ యాదవ్ మాత్రం ప్రస్తుతం ఉన్న 12.50 కోట్ల ఫీజుకే బదిలీ అయ్యాడు. పంత్ మళ్లీ తన పాత ఫ్రాంచైజీ ఢిల్లీతో త్వరలో జతకలవనున్నాడు. 2016 నుంచి 2024 మధ్య కాలంలో ఢిల్లీ తరపున పంత్ సుమారు 111 మ్యాచ్‌లు ఆడాడు. 2021 నుంచి 2024 మధ్య ఆ జట్టుకు పగ్గాలు కూడా చేపట్టాడతను. కానీ లక్నో జట్టుతో మాత్రం అతను ఆశించినంతగా రాణించలేదు. కెప్టెన్‌గా, కీపర్‌గా అతను విఫలం అయ్యాడు. 2026 ఐపీఎల్‌లో లక్నో జట్టు కేవలం 8 పాయింట్లతో అట్టడుగున నిలిచింది. 2025 ఐపీఎల్‌లో 14 మ్యాచుల్లో పంత్ కేవలం 269 రన్స్ చేశాడు. ఇక ఈ ఏడాది అతను కేవలం 312 రన్స్ మాత్రమే చేశాడు.

# మెస్సీ ‘గోల్స్’ జాతర



### ప్రపంచ కప్‌లో సరికొత్త రికార్డు... నాకౌట్‌కు అర్జెంటీనా!

డల్లాస్: ఫిఫా ప్రపంచ కప్‌లో లెజండీ ఫుట్‌బాలర్ లియోనల్ మెస్సీ ఆట కోసం, ఆయన పాదాల నుంచి జాలువారే గోల్స్ కోసం ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న కోట్లాది మంది అభిమానులకు అసలైన పండగ మొదలైంది. టోర్నీలో అర్జెంటీనా సాధించిన విజయాల్లో మెస్సీ తన మార్క్ చూపిస్తూ అప్రతిహతంగా దూసుకుపోతున్నాడు. ఈ టోర్నీలో ఇప్పటివరకు అర్జెంటీనా తరపున నమోదైన మొత్తం ఐదు గోల్స్ కూడా మెస్సీ ఖాతాలోనివే కావడం విశేషం.

ప్రపంచకప్ చరిత్రలో అత్యధిక గోల్స్ చేసిన ఆటగాడిగా జర్మనీ దిగ్గజం మిరస్లావ్ క్లోజ్ పేరిట ఉన్న 16 గోల్స్ రికార్డును మెస్సీ తిరగరాశాడు. ప్రస్తుతం మెస్సీ 18 గోల్స్‌తో ప్రపంచకప్‌లో ఆల్‌టైమ్ అత్యధిక గోల్స్ చేసిన ఆటగాడిగా అగ్రస్థానానికి దూసుకెళ్లాడు. తొలి మ్యాచ్‌లోనే అద్భుతమైన హ్యాట్రిక్ గోల్స్‌తో అర్జెంటీనాకు విజయాన్ని అందించిన మెస్సీ.. ఆస్ట్రియాతో జరిగిన రెండో మ్యాచ్‌లోనూ రెండు గోల్స్‌తో రెచ్చిపోయాడు.

### ఆస్ట్రియాపై ఘన విజయం.. నాకౌట్‌కు అర్జెంటీనా

గ్రూప్-జెలో వరుసగా రెండు విజయాలను నమోదు చేయడం ద్వారా అర్జెంటీనా జట్టు ప్రీ క్వార్టర్స్ (నాకౌట్) బెర్త్‌ను అధికారికంగా ఖరారు చేసుకుంది. సోమవారం ఆస్ట్రియాతో జరిగిన మ్యాచ్‌లో అర్జెంటీనా 2-0 తేడాతో ఘన విజయం సాధించింది. మ్యాచ్ 38వ నిమిషంలో, అలాగే ఇంజూరీ టైమ్‌లో (90+5వ నిమిషంలో) మెస్సీ మెరుపు గోల్స్ చేసి జట్టును గెలిపించాడు. నిజానికి అర్జెంటీనా ఖాతాలో మరో గోల్ చేరాల్సింది. కానీ మ్యాచ్ ప్రారంభంలోనే (9వ నిమిషంలో) కెప్టెన్ మెస్సీ వచ్చిన ఒక పెనాల్టీ లభిస్తే దాన్ని గోల్‌గా మల్చడంలో విఫలమయ్యాడు. అయినప్పటికీ జట్టును ఒంటిచేత్తో విజయ తీరానికి చేర్చి అభిమానులను ఉర్రూతలూగించాడు.

చైతన్య రథం
సినిమా
బుధవారం 24 జూన్ 2026 X



# ‘ఓజీ 2’ నుంచి దానయ్య తప్పుకున్నాడా?

పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ మైల్‌స్టోన్ హిట్‌గా నిలిచిన చిత్రం ‘ఓజీ’. దర్శకుడు సుజీత్ స్టైలిష్ టేకింగ్, పవన్ కళ్యాణ్ గ్యాంగ్‌స్టర్ లుక్ ఆయన చూపించిన విధానం.. బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులను క్రియేట్ చేశాయి. ఈ చిత్రం సాధించిన భారీ విజయంతో దీనికి సీక్వెల్ ‘ఓజీ 2’కి కూడా ఎప్పుడో లైన్ క్లియర్ అయిపోయింది. నిర్మాత డి.వి.వి.దానయ్య ఈ ఓజీ2 ప్రాజెక్ట్ నుంచి తప్పుకోవడం ఇప్పుడు టాలీవుడ్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. దీని వెనుక బలమైన కారణాలే ఉన్నాయనేది ఫిలిం నగర్ టాక్. ఆ కారణాలు ఏంట నేది మాత్రం తెలియాల్సి ఉంది. ఇక ఈ సీక్వెల్ నుంచి దానయ్య తప్పుకోవడంతో.. ఆ బాధ్యతలను టాలీవుడ్ లీడింగ్ ప్రొడక్షన్ హౌస్ ‘పీపుల్ మీడియా ఫ్యాక్టరీ’, ‘పవన్‌కళ్యాణ్ క్రియేటివ్ వర్క్స్’ సంస్థతో కలిసి సంయుక్తంగా టేకోవర్ చేసిం దనేలా ప్రచారం నడుస్తోంది. ఈ పక్కా స్టైలిష్ సీక్వెల్‌కు సంబం ధించిన స్క్రిప్ట్ వర్క్ ఇప్పటికే పూర్తయిందని టాక్. తాజాగా దర్శకుడు సుజీత్, పవన్‌కళ్యాణ్‌ను కలిసి ఓజీ2కి సంబంధించిన కీలక విషయాలపై సుదీర్ఘంగా చర్చించారనే విషయాన్ని పవన్ కళ్యాణ్ క్రియేటివ్ వర్క్స్ ట్విట్టర్ పేజ్ అధికారికంగా ప్రకటించిన విషయం తెలిసిందే. త్వరలోనే ఈ సినిమా షూటింగ్ కూడా ప్రారంభం కానుందని తెలుస్తోంది. ఏదిఏమైనా దానయ్య ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకోవడం మాత్రం ఒకింత ఫ్యాన్స్‌కు నిరుత్సా హ పరిచే విషయమే. ఎందుకంటే ‘ఓజీ’ సెట్స్‌పై ఉండగా.. ఫ్యాన్స్‌ని డిజ ప్పాయింట్ చేయకుండా ఎప్పటికప్పుడు అప్డేట్స్ ఇస్తూ ఈ సంస్థ వారిలో హుషారు నింపిన విషయం తెలియంది కాదు.

## నోరుజారి ట్రోలింగ్ అయిన రామ్‌చరణ్



ఈ మధ్య కాలంలో మెగా పవర్ స్టార్ రామ్‌చరణ్‌కి ఏమైందో అర్థం కావడం లేదు. మైక్ పట్టుకోగానే తడబడుతున్నాడు. అలా తడబడి ట్రోలింగ్‌కి గురవు తున్నాడు. మొన్నటికి మొన్న క్రికెటర్‌ని ఫుడ్ బాల్ ప్లేయర్ అన్నాడు.. ఆ తరువాత నిర్మాత వెన్నుపోటు అంటూ నోరు జారాడు. ఇక ఇప్పుడు మరోసారి నేషనల్ మీడి యాలో నోరుజారీ దొరికిపోయాడు. దీంతో సోషల్ మీడియాలో నెటిజన్ల నుండి ఊహించని రేంజ్‌లో ట్రోలింగ్‌ను ఎదుర్కొంటు న్నాడు. అసలేమైంది అంటే ప్రతి ఏడాది రిపబ్లిక్ టీవీ నెట్‌వర్క్ నిర్వహించే వార్షిక జాతీయ సమ్మిట్ ఢిల్లీలో జరిగింది. ఇందులో దేశ విదేశాలకు చెందిన ప్రముఖ రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, సినీ సెలబ్రిటీలు పాల్గొని వివిధ అంశాలపై చర్చిస్తారు. ఈ ఏడాది జరిగిన ఈ సమ్మిట్‌కి ది న్యూ ఏజ్ మెగాస్టార్‌గా రామ్‌చరణ్ హాజరయ్యాడు. ఎన్నో అంశాల గురించి చర్చించిన చరణ్.. బాలీవుడ్‌తో పాటు ఇండస్ట్రీని షేక్ చేసిన ధురంధర్ సినిమా గురించి మాట్లాడాడు. తాను గత వారమే ఈ చిత్రాన్ని ఓటీటీలో చూశాను అని, చాలా టెర్రిఫిక్ మూవీ అని చెప్పుకొచ్చాడు. ఇక్కడే చరణ్ దొరికిపోయాడు. ధురంధర్‌ది రివెంజ్ మార్చి 19న రిలీజ్ అయింది. ఆ నెక్స్ట్ డేనే చరణ్ ఈ సినిమా గురించి ఎక్స్‌లో రివ్యూ ఇచ్చాడు. సినిమా చాలా గ్రిప్పింగ్‌గా ఉందని, నటించిన వారందరూ చాలా బాగా చేశారని చెప్పుకొచ్చాడు. ఆయన పెట్టిన ట్వీట్ అప్పట్లో ఫ్యాన్స్‌కు బాగానే జోష్ ఇచ్చింది. ఇక ఇప్పుడు చరణ్.. ధురంధర్ సినిమా ను ఓటీటీలో చూశాను అని చెప్పడం సంచలనంగా మారింది. థియేటర్లలో చూశానని అప్పుడు ట్వీట్ వేసింది నిజమైతే, ఇప్పుడు మళ్లీ ఓటీటీలో చూశానని ఎందుకు చెప్తాడు..? అంటే సినిమా చూడకుండానే కేవలం పిఆర్ టీమ్ రాసిచ్చిన స్క్రిప్ట్ ప్రకారమే బ్లైండ్‌గా ప్రమోట్ చేస్తున్నాడా? అంటూ యాంటీ ఫ్యాన్స్, నెటిజ న్లు రామ్‌చరణ్ పాత ట్వీట్‌ను, నిన్నటి వీడియోను జత చేస్తూ విపరీతమైన మీమ్స్, సెటైర్లతో విరుచుకుపడుతున్నారు.

## బంగారం సక్సెస్ క్రెడిట్ భర్తదే



టాలీవుడ్ స్టార్ బ్యూటీ సమంత నటించిన మా ఇంటి బంగారం చిత్రం బాక్సాఫీస్‌ని షేక్ చేస్తోంది. మొదట మిక్స్‌డ్ టాక్‌ను అందుకున్నా కూడా కలక్షన్స్‌లో కుమ్మేస్తోంది. నాలుగు రోజుల్లో రూ.50 కోట్ల వసూళ్లతో ప్రభంజనం సృష్టిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఈ సినిమా సాధించిన అద్భుతమైన విజయానికి గాను చిత్ర యూనిట్‌కు ఊహించని మెగా గౌరవం లభించింది. మెగాస్టార్ చిరంజీవి మా ఇంటి బంగారం చిత్ర బృందాన్ని ప్రత్యేకంగా పిలిపించి, మనస్ఫూర్తిగా అభినందించారు. సామ్‌పై ప్రశంసలు కురిపించారు. అయితే ఈసారి మాత్రం సమంత మా ఇంటి బంగారం సక్సెస్ క్రెడిట్ అంతా భర్త రాజ్ నిడిమోరుకే ఇచ్చేసింది. చిరంజీవి.. సామ్‌ని ఉద్దేశించి.. ఆమె చాలా టాలెంటెడ్ అని అన్నారు. దానికి సమంత.. ‘ఇది కేవలం రాజ్ వలనే సాధ్యమైంది. దీనిని ఇంకా ఆయన స్పెషల్ గా మార్చాడు’ అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. సమంత.. భర్త గురించి ఇంతలా మాట్లాడం చాలా బాగుందని, ప్రతి భార్య ఇలానే ఉండాలని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. బాలీవుడ్‌లలో స్టార్ మేకర్‌గా గుర్తింపు తెచ్చుకున్న రాజ్ నిడిమోరు, భార్య సమంతతో కలిసి నిర్మించిన మా ఇంటి బంగారంతో ఈ రేంజ్ బాక్సాఫీస్ హిట్ అందుకోవడం విశేషం. ఒకవైపు లేడీ సూపర్ స్టార్‌గా థియేటర్లను షేక్ చేస్తూనే, మెగాస్టార్ ప్రశంసలు కురిపిస్తున్న వేళ తన విజయం వెనుక ఉన్న భర్త శ్రమను, సపోర్ట్‌ను గుర్తించి స్టేజ్ పై క్రెడిట్ ఇవ్వడం సమంత సంస్కారానికి నిదర్శనమని నెటిజన్లు కొనియాడుతున్నారు. ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవి అప్రిసియేష న్, దానికి సమంత ఇచ్చిన ఈ ఎలిగెంట్ రిప్లై సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్స్‌లో విపరీతంగా ట్రెండ్ అవుతోంది.

# పవన్‌తో జత కట్టేది ఎవరో?



పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్, యంగ్ అండ్ టాలెంటెడ్ డైరెక్టర్ సుజీత్ కాంబినేషన్‌లో వచ్చిన గ్యాంగ్‌స్టర్ డ్రామా ఓజీ బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి సంచలనాలు సృష్టించిందో ప్రత్యేకంగా చెప్పక్క ర్లేదు. గత ఏడాది విడుదలైన ఈ చిత్రం థియేటర్లలో కలెక్షన్ల సునామీ సృష్టించి, పవన్‌కళ్యాణ్ కెరీర్‌లోనే వన్ ఆఫ్ ది బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచింది. అంతేకాకుండా 300 కోట్ల క్లబ్‌లో పవన్‌ని చేర్చింది. ఇక ఓజీ మొదటి భాగం సాధించిన గ్రాండ్ సక్సెస్ ఇచ్చిన జోష్‌తో, ఇప్పుడు మేకర్స్ దీని సీక్వెల్ ఓజీ2 ను పట్టాలెక్కించేందుకు వేగంగా అడుగులు వేస్తున్నారు. ఈ మధ్యనే పవన్ కళ్యాణ్, సుజీత్ కలిసి ఓజీ కథా చర్చలు ముగించారు. ఇక ఇప్పుడు ఈ సీక్వెల్‌లో పవన్ సరసన నటించే బ్యూటీ ఎవరు అనేదానిమీద చర్చ నడుస్తోంది. మొదటి భాగంలో పవన్‌కళ్యాణ్ సరసన ప్రియాంకా మోహన్ హీరోయిన్‌గా నటించి మెప్పించింది. అయితే కథ ప్రకారం మొదటి భాగంలోనే ఆమె పాత్ర మరణించడంతో, ఇప్పుడు రాబోయే సీక్వెల్ ఓజీ2 కథ కోసం ఒక సరికొత్త హీరోయిన్ అవసరం పడింది. దీంతో ఈ సీక్వెల్‌లో పవర్ స్టార్ సరసన నటించబోయే ఆ లక్కీ బ్యూటీ ఎవరనే దానిపై టాలీ వుడ్‌లో రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ చిత్రాన్ని పాన్ ఇండియా లెవెల్లో మరింత భారీగా ప్లాన్ చేస్తుండటంతో, బాలీవుడ్‌కు చెందిన ఒక టాప్ స్టార్ హీరోయిన్‌ను ఈ పాత్ర కోసం ఎంపిక చేయాలని డైరెక్టర్ సుజీత్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం.

## నెలాఖరుకు రాశీ సింగ్ గాసిప్

నేటి తరానికి కనెక్ట్ అయ్యే ఎమోషన్స్‌ను, అందమైన ప్రేమకథతో మేళవిస్తూ సోషల్ సెటైర్‌గా వైభవ్ కౌండిన్య ‘గాసిప్’ చిత్రాన్ని రూపొందించారు. దీనిని యతి నిర్మించారు. శక్తికాంత్ కార్తీక్ సంగీతాన్ని అందిస్తున్న ఈ చిత్రంలో రాశీసింగ్ కథానా యికగా నటించగా, రవివర్మ, మహేష్ యడ్లపల్లి, 30 ఇయర్స్ పృథ్వీరాజ్, ఆర్టిస్ట్ విజయ్ అదిరాజు, గురు చరణ్, ఫాల్గుణి, శృతి తదితరులు ఇతర కీలక పాత్రలు పోషించారు. ‘గాసిప్’ మూవీ ఈ నెల 26న విడుదల కాబోతున్న సందర్భంగా ప్రముఖ దర్శకుడు సాయి కిరణ్ అడివి మూవీ ట్రైలర్‌ను విడుదల చేసి చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నటుడు మహేష్ యడ్లపల్లి మాట్లాడుతూ ‘ప్రస్తుత సమాజంలో చూస్తున్న కొన్ని సంఘటనలకు దగ్గరగా ఉన్న ఒక విషయాన్ని సినిమాగా చేశాం. ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అవుతుంది. నాకు అవకాశం ఇచ్చిన వైభవ్ గారికి, యతి గారికి థాంక్స్. రాశి సింగ్ గారితో పని చేయడం సంతోషకరం. శక్తికాంత్ కార్తీక్ సినిమాకు మంచి సంగీతాన్ని అందించారు. అందరూ మా సినిమాకు సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను’ అని అన్నారు. దర్శకుడు వైభవ్ కౌండిన్య మాట్లాడుతూ ‘ఇది నా మొదటి సినిమా. దీనికి నేను రచయితగా, దర్శకుడిగా పని చేశాను. ఇందులో నా జీవితంలో, నా స్నేహితుల జీవితాల్లో జరిగిన కొన్ని నిజ సంఘటనలు కూడా ఉన్నాయి అని తెలిపారు.





## సాయిపల్లవికి దక్కాల్సిన బంగారం!

సమంత ‘మా ఇంటి బంగారం’ చిత్రం విజయపథంతో సాగిపోతోంది. మరోపక్క ఈ సినిమా కథను నందినీ రెడ్డి తొలుత సాయిపల్లవికి చెప్పారని, అప్పుడు ఆమె ‘కోడలు’ పేరుతో ఈ కథను తయారు చేసుకున్నారనే ప్రచారం ఒకటి జరుగుతోంది. మరికొందరైతే ‘శుభం’ తరహాలోనే సమంత ఈ సినిమాలో తాను నటించకుండా సాయిపల్లవితో తీయాలనుకున్నారని కూడా చెబుతున్నారు. నిజానికి సమంత మొదటి నుంచి ‘మా ఇంటి బంగారం’లో తానే నటించాలని అనుకుంది. ఈ సినిమాలోకి నందినీరెడ్డి తర్వాత వచ్చి చేరింది. అలానే ఈ కథను నందినీరెడ్డి కాకుండా సమంత భర్త రాజ్ నిడిమోరు రాశారు. కాబట్టి నందినీ రెడ్డి ‘మా ఇంటి బంగారం’ కథను తొలుత సాయిపల్లవికి చెప్పిందనే వాదనలో బలం లేదు. ఏదేమైనా ఈ విషయంలో స్పష్టమైన వివరణ ఇవ్వగలిగేది నందినీరెడ్డి, సమంత నే! కానీ వారు పెదవి విప్పనంత వరకూ ఈ రకమైన పుకార్లు సోషల్ మీడియాలో షికారు చేస్తూనే ఉంటాయి.